


www.voodayam.com

Estd :1999

# వుదయం




బుధవారం, నవంబర్ 19 , 2025 | హైదరాబాద్ | సంపుటి : 26 | సంచిక :254| వెల : రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM TELUGU DAILY

/VOODAYAM Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

# మూడు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం

## '2047 తెలంగాణ రైజింగ్' ఉత్సవాల్లో కొత్త పాలసీలు




- ఆధునిక, సమగ్ర, భవిష్యత్తుకు సిద్ధమయ్యే తెలంగాణను నిర్మిద్దాం
- ఎస్‌హెచ్‌జీలు, ఎంఎస్ఎంఈలను పెద్ద ఎత్తున ప్రోత్సహించండి
- సంపద, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి
- హ్యాం ద్వారా 13 వేల కిలోమీటర్ల అంతర్గత రహదారుల నిర్మాణం
- 47వ ఎస్ఎల్‌బిసి త్రైమాసిక సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**వుదయం ప్రతినిధి, హైదరాబాద్**

2047 తెలంగాణ రైజింగ్ ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఈనెల 8, 9 తేదీల్లో నిర్వహించబోతోం దని.. అన్ని రకాల పాలసీలను ప్రకటిస్తామని ఈ భారీ కార్యక్ర మంలో బ్యాంకర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని భాగస్వాములు కావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగ ళవారం ఆయన హైదరాబాద్ బేగంపేటలోని ఓ ప్రైవేటు హోటల్లో నిర్వహించిన బ్యాంకర్స్ 47వ త్రైమాషిక సమావేశంలో ముఖ్యఅ తిథిగా హాజరై ప్రసంగించారు. మూడు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంగా 13 శాతం జీడీపీ పెరుగుదల టార్గెట్ గా 2047 రోడ్ మ్యాప్ ను విడుదల చేయబోతున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం 10 శాతం చొప్పున పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన విద్యుత్తు సరఫరా లక్ష్యాన్ని సాధిస్తామని తెలిపారు. మొదటి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం ఏ కార్యక్రమాలు చేసిందో వివరించాం రెండవ సంవత్సరం చేసిన కార్యక్రమాలు వివరించడం తోపాటు తెలంగాణ రాష్ట్రం పట్ల మా కల ఏంటి, ఆ కలను సాధించేందుకు ఎలాంటి ప్రణాళికలతో ముందుకు పోతున్నాం అనేది తెలంగాణ రైసింగ్ ఉత్సవంలో వివరించబోతున్నామని తెలిపారు. రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం, రీజినల్ రింగ్ రోడ్డు ఔటర్ రింగ్ రోడ్డును కలుపుతూ అనేక ఇండస్ట్రియల్ కారిడార్ల నిర్మాణం, మూసి పునర్జీవనం వంటి అంశాలను వివరించి ప్రపంచవ్యాప్తంగా వస్తున్న పెట్టుబడిదారులను పెద్ద ఎత్తున ఆకర్షించబోతున్నామని తెలిపారు. హైదరాబాద్ మహాన గరం తో పాటు తెలంగాణ రాష్ట్రం వ్యూహాత్మకంగా, వాతావరణం, భాష, భూమి, తక్కువ ధరలకే నైపుణ్యంతో కూడిన మానవ వనరులు, బలమైన విద్యుత్ సరఫరా వ్యవస్థ వంటి అంశాలను వివరించి పెట్టుబడిదారులను ఆకర్షించినట్టు తెలిపారు.

**కీలకమైన అభివృద్ధి దశలో తెలంగాణ..**

బ్యాంకర్లు కార్పొరేట్ సంస్థలతోపాటు స్వయం సహాయక సంఘాలు, సూక్ష్మ మధ్యతరహా, చిన్న పరిశ్రమలకు ప్రోత్సాహం అందించాలని డిప్యూటీ సీఎం కోరారు. ఈ రెండు రంగాలను ప్రోత్సహించడం ద్వారా రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉపాధి లభించ డంతోపాటు సంపద సృష్టించబడుతుంది అన్నారు. తద్వారా జిడిపి పెరుగుతుంది అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, ఆరోగ్యం అంశాలపై ప్రధానంగా దృష్టి సారించిందని బ్యాంకర్లు సి ఎస్ ఆర్ నిధులను చీఫ్ సెక్రటరీ మొదలు కలెక్టర్ వరకు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నీ సంప్రదించి ఈ రంగాల్లో సిఎస్ఆర్ నిధులను ఖర్చు చేయాలని సూచించారు. విద్యను ప్రోత్సహించేం దుకు మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు, డిజిటలైజ్ ఎడ్యుకేషన్ అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణ ఇప్పుడు కీలకమైన అభివృద్ధి దశలో ప్రవేశిస్తోంది. ఈ పరివర్తనలో బ్యాంకింగ్ రంగం ముందు వరుసలో ఉండాలని డిప్యూటీ సీఎం కోరారు. బ్యాంకులు ఈ ఏడాది తొలి అర్ధభాగంలో 49.45% ప్రాధాన్య రంగ రుణాలను సాధించాయి. క్రెడిట్–డిపాజిట్ నిష్పత్తి 130.18%గా ఉండటం తెలంగాణ ఆర్థిక ప్రయాణంపై ఉన్న విశ్వాసాన్ని స్పష్టంగా చూపిస్తుందనీ తెలిపారు. ఈ వేగం ప్రోత్సాహకరం, కానీ ఇదే సమయంలో మనం మరింత ఎత్తుకు చేరే బాధ్యత కూడా మనపై ఉందని గుర్తు చేశారు. వ్యవసాయ మౌలిక వసతుల నిధి కింద మంచి పురోగతి సాధించాం, కానీ ఇది ప్రారంభం మాత్రమే. తెలంగాణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను నిజంగా మార్పు చేయాలంటే పంట కోత..

మిగతా 12వ పేజీలో..



## మత్తు రహిత తెలంగాణ కోసం

# సీఎం రేవంత్‌రెడ్డి కృషి

- డ్రగ్ మాఫియాపై ప్రజా ప్రభుత్వం ఉక్కుపాదం
- ఈగల్ స్పెషల్ యూనిట్ కీలక పాత్ర
- డ్రగ్స్‌కు దూరంగా.. మంచి లక్ష్యాలకు దగ్గరగా ఉండాలి
- సరదాతో అలవాట్లే.. జీవితాన్ని నాశనం చేస్తాయి
- తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలు వమ్ము చేయొద్దు
- బంగారు భవిష్యత్తుకు బాటలు వేయండి
- వైద్య విద్యార్థులకు, యువతకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ పిలుపు
- మెడికల్ కళాశాలలో నషాముక్త్ భారత్ అభియాన్ 5వ వార్షికోత్సవం

**వుదయం ప్రతినిధి, హైదరాబాద్**

తెలంగాణ రాష్టాన్ని మత్తు పదార్థాల బారి నుంచి పూర్తిగా బయటపడే రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రజా ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టిందని రాష్ట్ర దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ సాధికా రత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. "డ్రగ్స్‌కు దూరంగా.. జీవిత లక్ష్యాలకు దగ్గరగా" అనే సందేశాన్ని ప్రతి విద్యార్థి, యువకుడి వద్దకు చేరేలా సమగ్రమైన అవగాహన కార్యక్రమాలు కొనసాగుతు న్నాయని తెలిపారు. మంగళవారం హైదరాబాద్ గాంధీ మెడికల్ కళాశాల స్వామి వివేకానంద ఆడి టోరియంలో తెలంగాణ రాష్ట దివ్యాంగులు వయో వృద్ధులు మరియు ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సాధకారిత శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నషాముక్త్ భారత్ అభియాన్ 5వ వార్షికోత్సవంలో భాగంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. యువత చదువు, ఉద్యోగ అవకాశాలు, వ్యక్తిత్వ వికాసం లో నిలబెట్టడం ప్రభుత్వ ప్రధాన బాధ్యతగా ఉందని మంత్రి అన్నారు. మత్తు పదార్థాల పెరుగుతున్న దుష్ప్రభావాల నేపథ్యంలో ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు ప్రారంభించిందని అన్నారు. రాష్ట్రంలో డ్రగ్ సరఫరా మార్గాలను పూర్తిగా నిర్మిలించడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఈగల్ స్పెషల్ యూనిట్ కీలక పాత్ర పోషిస్తోందని..

మిగతా 12వ పేజీలో..



# తెలంగాణకు జాతీయ జల అవార్డుల పంట

- జల్ సంచయ్ జన్ భాగీదారీలో దేశంలోనే రాష్ట్రం టాప్
- పురస్కారాలు ప్రదానం చేసిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ
- ఆదిలాబాద్, నల్గొండ, మంచిర్యాల జిల్లాలకు వరుసగా 3 ర్యాంకులు

**న్యూఢిల్లీ :** జల్ సంచయ్ జన్ భాగీదారీ విభాగంలో దేశం లోనే తెలంగాణ రాష్ట్రం టాప్‌లో నిలిచింది. కేంద్ర జలశక్తి శాఖ ప్రకటించిన 6వ జాతీయ జల అవార్డులు–2024లో.. తెలంగాణ జాతీయ స్థాయిలో తొలి ర్యాంకును సాధిం చింది. కేంద్ర ప్రభుత్వం 2024లో ప్రారంభించిన ఈ కార్యక్రమం కింద.. తెలంగాణ మొత్తం 5,20,362 పనులు పూర్తి చేసింది. జల్ సంచయ్ జన్ భాగీదారీ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన రాష్ట్రాలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మంగళవారం పురస్కారాలు ప్రదానం చేశారు. జల్ సంచయ్ జన్ భాగీదారీని ఉత్తమంగా అమలు చేసిన రాష్ట్రాలు, జిల్లాలు, స్థానిక సంస్థలకు కేంద్ర ప్రభుత్వం 100 అవార్డులను ప్రకటించింది. ఇందులో మూడు రాష్ట్రాలు, 67 జిల్లాలు, 6 మున్సిపల్ కార్పొరేషన్లు, ఒక పట్టణ స్థానిక సంస్థ, రెండు భాగస్వామ్య మంత్రిత్వ శాఖలు / విభాగాలు, రెండు పరిశ్రమలు, మూడు ఎన్‌జీఓలు, ఇద్దరు దాతలు, 14 మంది నోడల్ అధికారులు ఉన్నారు. క్షేత్రస్థాయిలో జ ల సంరక్షణలో ప్రజలు, సంఘాలు, కార్పొరేట్ సంస్థలను భాగస్వాములను చేసే లక్ష్యంతో ప్రారంభించిన ఈ కార్యక్ర మం కింద.. రాష్ట్రాలను ఐదు జోన్లుగా విభజించారు. ప్రతి ఒక్కరూ కనీసం 10 వేల కృత్రిమ రీఛార్జి, స్టోరేజ్ నిర్మాణా లు చేపట్టాలని లక్ష్యంగా నిర్దేశించారు. ఇందులో రూఫ్‌టా ప్ వాన నీటి సంరక్షణ, చెరువులు, కుంటలు, బావుల పున రుద్ధరణ కార్యక్రమాలను చేర్చారు. మంచి పనితీరు కనబరి చిన రాష్ట్రాలు, జిల్లాలు, మున్సిపల్ కార్పొరేషన్లను మూడు కేటగిరీలుగా విభజించి అవార్డులు ప్రకటించారు. మొదటి కేటగిరీలో ఎంపికైన వాటికి రూ.2 కోట్లు, రెండో దాని కింద కోటి రూపాయలు, మూడో కేటగిరీ కింద రూ.25 లక్షల నగదు బహుమతి ప్రకటించారు. జిల్లాల విభాగంలో కేటగిరీ–1 కింద దక్షిణ జోన్ నుంచి మూడు జిల్లాలను ఎంపిక చేయగా.. ఆ మూడింటినీ తెలంగాణ రాష్ట్రం కైవసం చేసుకుంది. ఒక్కో జిల్లాకు రూ.2 కోట్ల చొప్పున మొత్తం రూ.6 కోట్ల నగదు బహుమతి అందింది. ఆదిలాబాద్, నల్గొండ, మంచిర్యాల జిల్లాలు ఈ నగదు బహుమతిని..

**అవార్డులు అందుకున్న వారి వివరాలు:**
**డా.శ్రీజన, ఐఏఎస్, పీఆర్, ఆర్డీ కమిషనర్**
**కే.అశోక్ కుమార్‌రెడ్డి, ఎండీ, హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై, సీవరేజ్ బోర్డ్**
**రాజర్షి షా, ఐఏఎస్, కలెక్టర్, ఆదిలాబాద్**
**జే.శ్రీనివాస్, అడిషనల్ కలెక్టర్, నల్గొండ**
**కుమార్ దీపక్, ఐఏఎస్, కలెక్టర్, మంచిర్యాల**
**డాక్టర్ సత్యశారద, ఐఏఎస్, కలెక్టర్, వరంగల్**
**అభిలాష అభినవ్, ఐఏఎస్, కలెక్టర్, నిర్మల్**
**రిజ్వాన్ భాషా షేక్, ఐఏఎస్, కలెక్టర్, జనగామ**
**జితేష్ వీ పాటిల్, ఐఏఎస్, భద్రాద్రి కొత్తగూడెం**
**బి.విజయేందిర, ఐఏఎస్, కలెక్టర్, మహబూబ్ నగర్**

# సాంఘిక దురాచారాలపై సంఘటితంగా పోరాడాలి




- సీఎం ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ.చిన్నారెడ్డి పిలుపు
- ప్రజా భవన్‌లో సీఎం ప్రజావాణి లీగల్ క్లినిక్ ప్రత్యేక కార్యక్రమం
- రాష్ట్ర వ్యాప్తంగా 55 బాధిత కుటుంబాల హాజరు

**వుదయం ప్రతినిధి, హైదరాబాద్**

శాస్త్ర సాంకేతిక రంగంలో దూసుకుని వెళ్తున్న ప్రస్తుత ఆధునిక కాలంలోనూ దళితులు, గిరిజనులు, మహిళల పట్ల వివక్షత కొన సాగడం బాధాకరమని, సాంఘిక దురాచారాలపై సంఘటితంగా పోరాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సీఎం ప్రజావాణి ఇన్చార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి. చిన్నారెడ్డి అన్నారు. మంగళవారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్‌లో సీఎం ప్రజావాణి, దళిత స్త్రీ శక్తి సంస్థ సంయుక్తంగా నిర్వహించిన లీగల్ క్లినిక్ ప్రత్యేక కార్యక్రమంలో చిన్నారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ వర్గాలు, మహిళల పట్ల జరుగుతున్న వివక్షత, అత్యాచారాలకు గురైన మహిళల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని, పరిహారం అందేలా చర్య లు తీసుకుంటానని హామీ ఇచ్చారు. సీఎం ప్రజావాణి స్టేట్ నోడ ల్ అధికారి, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వర్గాలు, మహిళల పట్ల జరిగిన దాడులు, అన్యాయాలను మానవతా దృక్పథంతో పరిష్కరించి బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు చేపడుతామని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 55 మంది బాధితులు వచ్చి తమ సమస్యలు చెప్పి పునరావాసం కల్పించా లని, పరిహారం ఇప్పించాలని, నిందితులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సమావేశంలో కోరారు.దళిత స్త్రీ శక్తి జాతీయ కన్వీనర్ గడ్డం ఝాన్సీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, ఎన్ఆర్ఐ అడ్వైజర్ కమిటీ చైర్మన్ అంబాసిడర్ వినోద్ కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ కమిషనర్ క్షితిజ, గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ కమిషనర్ సర్వేశ్వర్ రెడ్డి, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల అదనపు కలెక్టర్లు చంద్రారెడ్డి, విజయేందర్ రెడ్డి, డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ సత్యనారాయణ, మూడు పోలీస్ కమీషనరేట్స్ నుంచి సీనియర్ పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# పాత అసెంబ్లీలోకి శాసన మండలి

### పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డితో కలిసి మంగళవారం అసెంబ్లీ ఆవరణలోని శాసనమండలి మరమ్మతు పనులు పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

# వరంగల్ జిల్లాకు జల సంచాయ్-జన్ భాగీదారి అవార్డు

**న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి సి.ఆర్ పాటిల్ చేతుల మీదుగా అవార్డు స్వీకరించిన జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అవార్డు లభించడం పై సంతోషం వ్యక్తం చేసిన కలెక్టర్ డా.సత్య శారద**



కేంద్ర జలశక్తి మంత్రివర్యులు సి.ఆర్. పాటిల్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అవార్డు అందుకున్నారు

వరంగల్ 18 నవంబర్ 18 (వుదయం జిల్లా ప్రతినిధి) : మరోసారి జాతీయ వేదికపై వరంగల్ జిల్లా ఖ్యాతి విరాజిల్లింది. వరంగల్ జిల్లాకు జల అవార్డుల్లో భాగంగా, జల సంచాయి-జన్ భాగీదారి అవార్డు లభించింది. కేంద్ర ప్రభుత్వం జల్ శక్తి అభియాన్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యం లో 2024-2025 సం.కు సంబంధించి "జల సంచాయ్ -జన్ భాగీదారి 1.%బా%" అవార్డు కు దక్షిణ భారత దేశం లో జల సంరక్షణ కేటగిరి - 2 లో వరంగల్ జిల్లా కు తొలి స్థానం దక్కిన తరుణం లో మంగళ వారం డిల్లీ లోని విజ్ఞాన్ భవన్ లో జరిగిన కార్యక్రమం లో కేంద్ర జలశక్తి మంత్రివర్యులు సి.ఆర్. పాటిల్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అవార్డు స్వీకరించారు.

అవార్డు లభించడంపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద స్పందిస్తూ, జిల్లాకు జలసంచాయ్-జన్ బాగీదారిలో తొలి స్థానం దక్కడంతో పాటు అవార్డు లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అధికారుల సమష్టి కృషి, ప్రజల విలువైన భాగస్వామ్యంతో ఈ ఘన సాధ్యమైందని స్పష్టం చేశారు. ప్రజల భాగస్వామ్యం తో నీటి సంరక్షణ పనులను జిల్లాలోని ప్రజల భాగస్వామ్యంతో 42,342 ఇంకుడు గుంతలు, 8,013 సేద్యపు కుంటలు, 260 చేప పిల్లల పెంపకం కుంటలు, మట్టి కట్టలు, రాక్ పిల్ డ్యామ్ లు, కాంటూరు కందకాలు రూఫ్ టాప్ రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పనులు, బోరు బావుల పునరుద్దరణ పనులు, ఫీడర్ కాలువలు, చెక్ డ్యామ్ లు, గ్రామాలలో బోరు బావుల వద్ద వృధా గా పోయే నీటిని భూమిలోకి ఇంకే విధంగా రీఛార్జ్ పిట్ లతో పాటు రైతుల భూములలో డ్రిప్ ఇరిగేషన్, అటవి భూములలో కందకాలు, చిన్న ఊట కుంటలు మొదలైన నీటి సంరక్షణ పనులను చేయడం జరిగిందని ఈ నీటి సంరక్షణ పనుల వలన జిల్లాలో భూగర్భ జలాలు పెరిగాయని ఇట్టి అవార్డు తో పాటు జిల్లా కు రూ.కోటి రూపాయల నగదు కూడా దక్కిందని అన్నారు.అవార్డు రావడానికి కృషిచేసిన అధికారులకు, సహకారాన్ని అందించిన ప్రజలందరికీ ఈ సందర్భంగా కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు. అవార్డు స్వీకరించిన వారిలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో పాటు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి రామిరెడ్డి ఉన్నారు. వరంగల్ జిల్లాకు జల సంచాయ్-జన భాగీదారి అవార్డు లభించడంపై అదనపు కలెక్టర్ సంధ్యారాణి కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు అధికారులు,

ప్రజా ప్రతినిధులు, ప్రజలు జిల్లాకు ప్రతిష్టాత్మకమైన అవార్డు రావడంపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# డ్రగ్స్ నిరోదానికి యువత సంకల్పం తీసుకోవాలి.





మధిర,నవంబర్18,(వుదయం ప్రతినిధి) : నష ముక్త్ భారత్ అభియాన్ ను ఏర్పడి ఐదు సంవత్సరాలు అయినా సందర్భంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మధిర నందు మహిళ శిశు సంక్షమశాఖ మధిర వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిధిగా కళాశాల ప్రిన్సిపాల్ సాంబయ్య మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి అటువంటి వ్యక్తులు తారసపడితే వారిని మంచి మార్గంలో నడిపించటానికి ప్రయత్నం చేయాలనీ కోరారు.మరొక అతిధి కళాశాల అభివృద్ధి కమిటీ మెంబర్ మాధవరపు నాగేశ్వరరావు రిటైర్డ్ ఎంపీడీఓ మాట్లాడుతూ మత్తు పదార్థాల వలన సామజికంగా ఆర్థికంగా ఆరోగ్య పరంగా నష్టం జరుగుతున్నదని తెలిపారు ఐసీడీస్ నుండి గుడపాటి కృష్ణ మాట్లాడుతూ యువత దేశానికి చాలా అవసరం అని కావున చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత చదువులు కొనసాగాలని కోరారు షేర్ సేవా సంస్థ కౌన్సిలర్ హనుమంతరావు మాట్లాడుతూ డ్రగ్స్ అలవాటు పడిన వారిని గుర్తించే లక్ష్యణాలను గురించి తెలిపారు అనంతరం విద్యారులచే ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు షేర్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు అలవాటు పడరాదు ప్రధానోపాధ్యాయురాలు భారతి



నారాయణపేట టౌన్ నవంబర్ 18 (వుదయం ప్రతినిధి):విద్యార్థులు మదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఉన్నత చదువులు చదివి బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని జాజపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి అన్నారు. తెలంగాణ ప్రభుత్వము మహిళలు పిల్లలు వికలాంగులు సీనియర్ పౌరుల విభాగము ఆదేశానుసారంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నషా ముక్త్ భారత్ అభియాన్ 2025 నవంబర్ 18 మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో మంగళవారం నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి మాదకద్రవ్యాలకు అలవాటు పడరాదని అలవాటు పడినచో శరీరంలో ఊపిరితిత్తులు గుండె మరి ఇతర భాగాలు ఆరోగ్యం పాడవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట పేట్ రూరల్ ఎస్సై రాముడు మాట్లాడుతూ మాదకద్రవ్యమైనటువంటి పొగాకు, సిగరెటు, ఆల్కహాలు, గంజాయి,జర్దా వాడినచో విద్యార్థుల యొక్క ఆరోగ్యము బాగా దెబ్బతింటుందని అందరూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని అన్నారు.ప్రజలు మత్తు పదార్థాలకు అలవాటు పడినచో ఆ నమాజం తిరోగమనంలో ప్రయాణిస్తుందని అర్థం అలాంటి చోట సామాజిక మానసిక శారీరిక అనారోగ్యాలు తలెత్తుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం హెచ్ భాను ప్రకాష్, నర్సింలు,నరసింహ, నిర్మల, శిరీష, శశిరేఖ, ప్రతాప్, మాణిక్యప్ప, మధుసూదన్ రావు, విద్యార్థులందరూ ఈ ప్రతిజ్ఞలో పాల్గొన్నారు.

# ఘనంగా భద్రావతి సమేత భావన రుషి స్వామివార్ల వార్షిక మహొత్సవం

**అధిక సంఖ్యలో పాల్గొన్న పద్మశాలీయ భక్తులు**




మేళ్లచెరువు /హుజూర్నగర్ నవంబర్ 18 (వుదయం ప్రతినిధి):సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో వేంచేసినటువంటి శ్రీ ఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవస్థానము సన్నిధిన ఉన్నటువంటి శివ భక్త మార్కండేయ భద్రావతి భావనారుషి మొదటి వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్వామివారికి అభిషేకములు నిర్వహించడం జరిగింది. అనంతరం తీర్థప్రసాదములు అందించడం జరిగింది. ఇట్టి పూజా కార్యక్రమంలను పూజారులు కొంకపాక శివ విష్ణువర్ధన శర్మ, కొంకపాక ధనుంజయ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు సామిలేటి రంగారావు, ప్రధాన కార్యదర్శి మామిడి కొండలు, కోశాధికారి మిట్టపోలు సాయికుమార్ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# డ్రైనేజీలో మృతదేహం లభ్యం



అలంపూర్ నవంబర్ 18 ( వుదయం ప్రతినిధి ): అయిజ పట్టణ కేంద్రంలో రాగూర్ స్కూల్ సమీపంలో రోడ్డు పక్కనే ఉన్న డ్రైనేజీలో మనిషి మృతదేహం లభ్యం అయ్యింది. అయిజ చెందిన మాభాష(45) అనే వ్యక్తి గుర్తించారు. మద్యం తాగి వస్తూ డ్రైనేజీలో పడి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. సంఘటన స్థలంకు పోలీసులు చేరుకుని దర్యాప్తు చేపట్టారు.. మాభాష మద్యం అధికంగా తాగేవాడని, సమీపంలోని ఓ బెల్ట్ షాపు నందు మద్యం సేవించి తిరిగి వచ్చే క్రమంలో డ్రైనేజ్ దాటుతుండగా పడి ఉండవచ్చునని భావించారు. మృతుడికి ముగ్గురు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవానికి చిన గోడ పత్రికలను ఆవిష్కరించిన కలెక్టర్



గద్వాల నవంబర్ 18 ( వుదయం ప్రతినిధి ) :జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని వయోవృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తెలిపారు. దివ్యాంగులు, వయోవృద్ధులు ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవానికి సంబంధిం చిన గోడ పత్రికలను మంగళవారం కలెక్టర్ చాంబర్లో సీనియర్ సిటిజన్ ఫోరం నేతలు, సంబంధిత శాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 19న గద్వాల ఐడిఓసి సమావేశ మందిరంలో వయోవృద్ధుల దినోత్సవంను ఘనంగా నిర్వ హిస్తున్నట్లు చెప్పారు ఈ కార్యక్ర మంలో జిల్లా సంక్షేమ అధికారిని సునంద సీనియర్ సిటిజన్ ఫోరం జిల్లా అధ్యక్షులు మోహన్ రావు, ఎన్జీవో ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ మహమ్మారీ, ర్యాగింగ్ జోలికి పోవద్దు పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



ర్యాగింగ్, డ్రగ్స్ నిర్మూలన పై పోస్టర్ ఆవిష్కరించిన పోలీస్ కమిషనర్

హనుమకొండ, నవంబర్ 18 (వుదయం జిల్లా ప్రతినిధి) : యువత మత్తు పదార్థాల జోలికి పోవద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ మెడికల్ విద్యార్థులకు సూచించారు. ఈ ఏడాది వరంగల్ మెడికల్ కళాశాలలో నూతంగా ప్రవేశం పొందిన యంబిబిఎస్ మొదటి సంవత్సరం విద్యార్థులకు వరంగల్ కమిషనరేట్ పోలీసుల ఆధ్వర్యంలో యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్, సైబర్ నేరాలపై నిర్వహించిన అవగాహన సదస్సుకు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ముఖ్య అతిధిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్టంతో దేశం నలుమూలల నుండి వరంగల్ నగరంలో వైద్య విద్యను అభ్యసించేందుకు వచ్చిన విద్యార్థులకు వరంగల్ నగరం సాధంగా ఆహ్వానం పలుకుతోంది. సీపీ ముందుగా ర్యాగింగ్ అంశం పై మాట్లాడుతూ కళాశాలలో జూనియర్, సీనియర్ల మధ్య స్నేహ పూర్వకమైన వుండాలని, జూనియర్లకు సీనియర్ విద్యార్థులు మార్గదర్శకులు నిలిచి, జూనియర్ విద్యార్థుల విద్యాభివృద్ధిలో సహకారం అందించుకోవాలని. అలాకాకుండా ర్యాగింగ్ లాంటి చర్యలకు పాల్పడితే చట్టం తనపని తాను చేసుకుంటు పోతుందని ముఖ్యంగా ర్యాగింగ్ కు పాల్పడితే ఆరు నెల నుండి జీవిత కాలం జైలుశిక్ష పడవచ్చుని. విద్యార్థులు ఇలాంటి చర్యలకు పాల్పడితే విద్యార్థులపై నమోదయ్యే కేసుల కారణంగా విద్యార్థులు తమ జీవితాలను అంధకారం చేసుకోవడంతో పాటు, ఆరోగ్య, ఆర్థికపరంగా చాలా నష్టపోతారని, ముఖ్యంగా మీ కోసం జీవించే తల్లిదండ్రుల సంతోషాన్ని దూరం చేస్తారని. ఎవరైనా మత్తు పదార్థాలు వినియోగిస్తున్న, విక్రయిస్తున్న తక్షణమే కాలేజీ యాజమాన్యంకు గాని లేదా స్థానిక పోలీసులకు, నార్కోటిక్ విభాగం 1908 నంబర్ కు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గొప్యం వుంచబడుతుందని సీపీ తెలిపారు. సైబర్ నేరాలపై సీపీ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో నేర గాళ్ళు టెక్నాలజీ వినియోగించుకొని నేరాలకు పాల్పడుతున్నారని, గుర్తు తెలియని వ్యక్తుల నుండి మీ సెల్ ఫోన్లకు, ఈమెయిల్ కు వచ్చే సందేశాల పట్ల అప్రమత్తం వుండాలని. తెలియని వెబ్ సైట్లలో మీ వ్యక్తిగత సమాచారం, ఫోటోలను పోస్ట్ చేయవద్దని, ప్రధానం గుర్తు తెలియని వ్యక్తులతో ఆన్ లైన్ ద్వారా ఎలాంటి లావాదేవీలు జరపవద్దని, అలాగే పెట్టుబడులు పెట్టవద్దని పోలీస్ కమిషనర్ విద్యార్థులకు సూచించారు. అనంతరం ర్యాగింగ్, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా సీపీ విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించడంతో పాటు వాల్ పోస్టర్ల ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్,వరంగల్ ఏ. ఎస్పీ శుభం నాగ్, నార్కోటిక్, సైబర్ విభాగాలకు చెందిన డి.ఎస్పీలు, రమేష్, గిరికుమార్, కె. యం. సి ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్యారాణి, యం. జి. యం సూపరింటెండెంట్ డాక్టర్ హరిచంద్ర రెడ్డి మట్టెవాడ ఇన్స్ స్పెక్టర్ కరుణాకర్ తో పాటు కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విజయ్ విజ్ఞాన్ పబ్లికేషన్ రచయిత అజయ్,మానిష, స్వప్న వారి 5 వ తరగతి ప్రవేశ పరీక్ష పుస్తక ఆవిష్కరణ



అలంపూర్ నవంబర్ 18 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విజయ్ విజ్ఞాన్ పబ్లికేషన్ రచయిత అజయ్,మానిష, స్వప్న వారి తెలంగాణ గురుకుల ఉమ్మడి పాఠశాల 5 వ తరగతి ప్రవేశ పరీక్ష పుస్తకాలను అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు ఆవిష్కరించి రచయితలకు వారి తల్లిదండ్రులకు శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కోచింగ్ సెంటర్ల అధ్యాపకులు,అఖిల పక్షం నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అలంపూర్ ఎమ్మెల్యే



అల్లంపూర్ ,నవంబర్ 18 (వుదయం ప్రతినిధి): అలంపూర్ నియోజకవర్గంలోని అలంపూర్ కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అలంపూర్ నందు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ప్రారంభించారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మార్క్ ఫెడ్ వారి సౌజన్యంతో మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో ప్రభుత్వ కనీసం మద్దతు ధర క్వింటాలకు రూ. 2400 నిర్ణయించడం జరిగింది. మొక్కజొన్న పంట కోసిన తర్వాత రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఎమ్మెల్యే రైతులకు వివరించడం జరిగినది. మొక్కజొన్నను వలిచిన తర్వాత బాగా ఎండలో ఆరబెట్టాలి తెగులు సోకిన రంగు మారిన ముడుచుకు పోయిన గింజలను సాధ్యమైనంత వరకు ఏరివేయాలి అని రైతులకు తెలియజేయడం జరిగింది. బయట దళారులకు తక్కువ వరకు ఇచ్చి నష్టపోకుండా పి ఎ సి ఎస్ సెంటర్ నందు అమ్మి అధిక ఆదాయం పొందగలరు అని అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు,బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారుబి

# మిరప తోటలను పరిశీలించిన కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు



మధిర,నవంబర్18(వుదయం ప్రతినిధి) : మధిర, బోనకల్ మండలంలోని మిరప తోటలను కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు,వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు మంగళవారం పరిశీలించారు. పంటను పరిశీలిస్తూ రైతులతో శాస్త్రవేత్తలు మాట్లాడుతూప్రస్తుత పరిస్థితుల్లో మిరపలో కొమ్మ ఎండు తెగులు,వేరుకుళ్ళు తెగులు,నల్ల తామర పురుగులు ఆశించడం జరుగుతుందని అన్నారు. కొమ్మ ఎండు తెగుల నివారణకు అజాక్సిస్ట్రోబిన్, ట్రిఫ్లాక్సిస్ట్రోబిన్ వంటి మందులతో పాటుగా ప్లాంటోమైసిన్ కలిపి పిచికారి చేసుకోవాలని చెప్పారు.వేరు కుళ్ళు తెగులు నివారణకు ట్రైకోడెర్మా విరిడి కల్చర్ను వాడాలని సూచించారు.

ట్రైకోడెర్మా విరిడిని ఎటువంటి ఎటువంటి రసాయనక ఎరువులతో కలపకూడదు. లేదా కాపర్ ఆక్సి క్లోరైడ్ లేదా కాపర్ హైడ్రాక్సైడ్ మందులను ప్లాంటోమైసిన్ కలిపి మొక్క యొక్క వేర్లు తడిచే విధంగా భూమిలో పోయాలని సూచించారు.నల్ల తామర పురుగులు గత మూడు నాలుగు సంవత్సరాలుగా నల్ల తామర పురుగులు మిరపలో ఆశించడం జరుగుతుందని అన్నారు.ఈ పురుగు యొక్క ఉధృతి ఇప్పుడిప్పుడే గమనించడం జరుగుతుంది.కావున నల్ల తామర పురుగుల నివారణకు వేప నూనెతో పాటుగా థాయోమితాక్సం లేదా ఇమిడక్లోప్రిడ్,ఫిప్రోనిల్ 40 శాతం లేదా ఫిప్రోనిల్ 80 శాతం వంటి మందులను వేప నూనెతో పాటు కలిపి పిచికారి చేసుకోవాల్సిందిగాసూచించారు.మొక్కకు సూక్ష్మ పోషకాలు ముఖ్యంగా బోరాన్ మరియు మెగ్నీషియం 15 రోజులకు ఒకసారి పిచికారి చేసుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు సుచరిత దేవి,పావని,చైతన్య ఉద్యాన శాఖ అధికారి ఏ విష్ణు,బోనకల్ వ్యవసాయ అధికారి వినయ్, వ్యవసాయ విస్తరణ అధికారి హుస్సేన్ మధిర మండల వ్యవసాయ అధికారి సాయి దీక్షిత్ మరియు వ్యవసాయ విస్తరణ అధికాకారులు జిష్ణు,గురుమూర్తి, మిరప రైతులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మమ్దానీతో భేటీ అవుతా: ట్రంప్

న్యూయార్క్ నగర మేయర్‌గా ఎన్నికైన మమ్దానీతో సమా వేశమవుతానని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తెలిపారు. పరస్పరం అభిప్రాయాలు పంచు కుంటామని, పలు అంశాలపై చర్చించుకుంటామని చెప్పారు. న్యూయార్క్ కోసం అంతా మంచే జరిగేలా తాము ప్రయతిస్తామని అన్నారు. వెనిజులా అధ్యక్షుడు నికొలస్ మదురోతో కూడా చర్చలకు సిద్ధమేనని ట్రంప్ ఇప్పటికే చెప్పారు. 'నేను ఎవరితో అయినా మాట్లాడతా' అని వ్యాఖ్యానించారు. కాగా ట్రంప్-మమ్దానీ సమావేశం ఎప్పుడు జరిగేదీ ఇంకా ఖరారు కాలేదని శ్వేతసౌధం పత్రికా కార్యదర్శి కరోలిన్ లీవిట్ అన్నారు. మమ్దానీ విజయం తర్వాత న్యూయార్క్ నగరానికి ప్రభుత్వం కేటాయించే నిధులపై ట్రంప్ సహాయకులు సమీక్ష జరుపుతున్నారు. ఏయే కార్యక్రమాలను పక్కన పెట్టాలి లేదా రద్దు చేయాలి అనే విషయంపై కసరత్తు జరుగుతోంది. మమ్దానీని మేయర్‌గా ఎన్నుకున్న న్యూయార్క్ నగరంపై ట్రంప్ ఇంకా కోపంతోనే ఉన్నారనడానికి ఇది సంకేతంగా కన్పిస్తోంది. నిధుల నిలిపివేతకు సంబంధించి ట్రంప్ ఇచ్చే ఆదేశాల కోసం అధికారులు ఎదురు చూస్తున్నారు. శ్వేతసౌధం, మమ్దానీ తాత్కాలిక బృందం మధ్య ఇప్పటి వరకూ ఎలాంటి సంప్రదింపులు జరగలేదు. న్యూయార్క్ నగరం 2025 ఆర్థిక సంవత్సరంలో సుమారు 10 బిలియన్ డాలర్ల ప్రభుత్వ నిధులను అందుకుంది. ఇది దాని బడ్జెట్‌లో 8.3 శాతానికి సమానం. విద్య, గృహనిర్మాణం, సామాజిక సేవలు, అల్పాదాయ వర్గాల ప్రజలకు ఇతర రకాల సాయం వంటి వాటి కోసం ఈ నిధులను వెచ్చిస్తున్నారు.

# రష్యాతో వాణిజ్యం చేసే దేశాలపై మరిన్ని కఠిన ఆంక్షలు



రష్యాతో వాణిజ్యం చేసే ఏ దేశంపైనైనా చాలా కఠిన మైన ఆంక్షలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడా రు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై ఒత్తిడి పెంచే చర్యలను కాంగ్రెస్ ఆమోదించాల్సిన సమయం ఆసన్నమైందా అని మీడియా ప్రశ్నకు సమాధాన మిచ్చారు. కాంగ్రెస్ చట్టాన్ని ఆమోదిస్తోందని, రిపబ్లికన్లు చట్టాన్ని తీసుకువస్తున్నారని అన్నారు. రష్యాతో వ్యాపారం చేసే ఏ దేశంపైనైనా చాలా కఠినమైన ఆంక్షలు విధిస్తామని, ఇరాన్‌పై కూడా విధించవచ్చని అన్నారు.రష్యన్ చమురు ద్వితీయ కొనుగోళ్లు పున: విక్రయంపైప 500శాతం సుంకాన్ని ప్రతిపాదించే బిల్లును సెనెటర్ లిండ్సే గ్రాహం ప్రవేశపెట్టారు. ఈ ప్రతిపాదనకు సెనెట్ విదేశీ సంబంధాల కమిటీ ఏకగ్రీవంగా మద్దతు తెలిపింది. గ్రాహం మరియు సెనెటర్ రిచర్డ్ బ్లూమెంటల్ సంయుక్తంగా 2025 నాటి రష్యా నిషేధ చట్టాన్ని ప్రవేశపెట్టారు. ఇది "ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధానికి నిధులు సమకూర్చడం కొనసాగించే దేశాలపై" ద్వితీయ సుంకాలు, ఆంక్షలు విధిస్తుంది. ప్రతిపాదిత చట్టానికి సెనెట్‌లో 85మంది సభ్యులు ఆమోదం తెలిపారు. అధ్యక్షుడు ట్రంప్, ఆయన బృందం రష్యా మరియు ఉక్రెయిన్ మధ్య రక్తపాతాన్ని ముగించేందుకు ఒక కొత్త విధానాన్ని అమలు చేస్తూ.. శక్తివంతమైన చర్య తీసుకున్నారని గ్రాహం, బ్లూమెంటల్ జులైలో విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఈ యుద్ధాన్ని ముగించడానికి అంతిమ చర్య చైనా, భారత్, బ్రెజిల్ వంటి దేశాలపై సుంకాలు విధించడం. ఇవి చౌకైన రష్యన్ చమురు, సహజవాయువులను కొనుగోలు చేయడం ద్వారా పుతిన్ యుద్ధానికి ఆసరగా నిలబతున్నాయని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## హసీనాకు మరణశిక్షతో భగ్గుమన్న బంగ్లాదేశ్

బంగ్లాదేశ్ లో మరోసారి అల్లర్లు చెలరేగాయి. ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనాకు బంగ్లా ప్రత్యేక ట్రిబ్యునల్ మరణశిక్ష విధిస్తూ సంచలన తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. ఈ తీర్పుతో బంగ్లాలో అల్లర్లు చెలరేగాయి. కోర్టు తీర్పుకు వ్యతిరేకంగా హసీనా మద్దతుదారులు, అవామీ లీగ్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. వారి ఆందోళనలతో బంగ్లాలో మరోసారి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ అవామీలీగ్ పార్టీ రెండు రోజులపాటూ దేశవ్యాప్తంగా బంద్ ప్రకటించింది. దీంతో యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం అప్రమత్తమైంది. ఢాకా సహా ఇతర ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేసింది. భారీగా పోలీసులు మోహరించారు. మరోవైపు నిరసనకారులు ఢాకాలోని అనేక రహదారులను దిగ్బంధించారు. అప్రమత్తమైన పోలీసులు నిరసన కారులను చెదరగొట్టేందుకు లాఠీఛార్జ్ చేశారు. సౌండ్ గ్రెనేడ్‌లను, టియర్ గ్యాస్‌ను ప్రయోగించారు. తాజా అల్లర్లలో ఇద్దరు వ్యక్తులు మరణించారు.

## దోబూచులాడిన విజయం

పాట్నా : బీహార్ శాసనసభ ఎన్నికలలో స్వల్ప మెజారిటీతో గట్టెక్కిన విజేతల సంఖ్య తక్కువేమీ లేదు. జయాపజయాల మధ్య వందల ఓట్ల తేడా మాత్రమే ఉండడం గమనార్హం. మూడు స్థానాలలో విజేతలకు వచ్చిన మెజారిటీ వందఓట్ల లోపే ఉంది. మరో మూడు స్థానాలలో విజేతలకు వచ్చిన మెజారిటీ 250 ఓట్ల కంటే తక్కువగా ఉంది. భోజ్‌పూర్ జిల్లాలోని సందేశ్ స్థానంలో జేడీయూ, ఆర్జేడీ అభ్యర్థుల మధ్య నువ్వా నేనా అనే రీతిలో పోటీ జరిగింది. చివరికి జేడీయూ అభ్యర్థి రాధా చరణ్ షా 27 ఓట్ల మెజారిటీతో గట్టెక్కారు. అర్రాలోని అజియాన్ స్థానంలో సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ అభ్యర్థి శివ ప్రకాష్ రంజన్‌కు 95 ఓట్లతో విజయం చేజారింది. రామ్‌ఘర్ శాసనసభ స్థానంలో బీఎస్పీ అభ్యర్థి సతీశ్ కుమార్ సింగ్ యాదవ్‌కు వచ్చిన మెజారిటీ 30 ఓట్లు మాత్రమే.నబీనగర్‌లో జేడీయూ అభ్యర్థి చేతన్ ఆనంద్ 112 ఓట్ల మెజారిటీతో ఆర్జేడీ అభ్యర్థిపై గెలుపొందారు. ఢాకా స్థానంలో ఆర్జేడీ అభ్యర్థి ఫైజల్ రెహమాన్‌కు వచ్చిన ఆధిక్యత 178 ఓట్లు. ఫర్బేస్‌గంజ్ శాసనసభ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి మనోజ్ బిశ్వాస్‌కు వచ్చిన మెజారిటీ 221 ఓట్లు. జెహనాబాద్, బోధ్ గయ స్థానాలలో ఆర్జేడీ అభ్యర్థులకు వెయ్యి ఓట్ల లోపు మెజారిటీ వచ్చింది. ఎల్జేపీ (రాం విలాస్)కి చెందిన ఇద్దరు అభ్యర్థులకు కూడా వెయ్యి ఓట్ల లోపే మెజారిటీ వచ్చింది.

# ట్రంప్ గాజా శాంతి ప్రణాళికకు భద్రతా మండలి ఆమోదం




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన గాజా శాంతి ప్రణాళికకు ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి ఆమోదం తెలిపింది. రెండేండ్లుగా సాగుతున్న ఇజ్రాయెల్-హమాస్ యుద్ధానికి ముగింపుపలికేందుకు 20 సూత్రాల ప్రణాళికను డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన విషయం తెలిసిందే. అంతర్జాతీయ బలగాల నియోగం, యుద్ధ విరామం, పునర్నిర్మాణం, పాలనకు మార్గదర్శకాలు ఇందులో ఉన్నాయి. ఈ ఒప్పందంపై ఇజ్రాయెల్-పాలస్తీనా తీవ్రవాద గ్రూపు హమాస్ గత నెల 10న సంతకాలు చేశాయి. ఐక్యరాజ్యసమితో సోమవారం జరిగిన ఓటింగ్‌లో అమెరికా, యూకే, ఫ్రాన్స్, సోమాలియా సహా మొత్తం 13 దేశాలు గాజా శాంతి ప్రణాళికకు మద్దతు తెలిపాయి. వీటో అధికారం ఉన్న రష్యా, చైనా ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి. గత నెలలో యుద్ధ విరామం, బందీల విడుదల ఒప్పందంతో ప్రణాళిక మొదటి దశను అమలు చేసిన సంగతి తెలిసిందే. బోర్డ్ ఆఫ్ పీస్ అనే తాత్కాలిక సంస్థను ఏర్పాటు చేసి.. గాజా పునర్నిర్మాణాన్ని పర్యవేక్షించాలన్నది గాజా ప్లాన్ ఉద్దేశం.కాగా, ఈ తీర్మానాన్ని హమాస్ ఖండించింది. ఇది గాజా ప్రజల స్వతంత్రతను హరించడమేనని మండిపడింది. పాలస్తీనా ప్రజల స్వాతంత్ర్యం, స్వయంపాలన హక్కులను ఈ తీర్మానం గౌరవించడం లేదని, ఇక్కడి ప్రజల రాజకీయ ఆకాంక్షలను పక్కన పెట్టి తాత్కాలిక పాలనా సంస్థ పేరుతో ఇతర దేశాల నిర్ణయాలను రుద్దే ప్రయత్నంగా కనిపిస్తున్నదని విమర్శించింది. గాజా భవిష్యత్తును గాజా ప్రజలే నిర్ణయించాలని, విదేశీ బలగాలు, పాలనా సంస్థలు తమ అభిప్రాయాలను రుద్దకూడదని పేర్కొంది. రెండేళ్ల క్రితం ఇజ్రాయెల్‌పై హమాస్ అనూహ్య దాడితో యుద్ధం మొదలైన సంగతి తెలిసిందే. 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ మెరుపు దాడికి దిగింది. దాదాపు 1,200 మందిని హతమార్చి, 250 మందికిపైగా బందీలుగా చేసుకుంది. హమాస్ దాడికి ప్రతీకారంగా గాజాపై ఇజ్రాయెల్ చేపట్టిన దాడుల్లో 67,000 మందికిపైగా పాలస్తీనా పౌరులు మరణించారు. ఇజ్రాయెల్ దాడుల్లో వేలాది ఇళ్లు నేలమట్టం కాగా లక్షలాది మంది ప్రజలు నిరాశ్రయులై టెంట్లలో తలదాచుకుని జీవిస్తున్నారు. వేలాదిమంది ఆకలిదప్పులతో అలమటిస్తున్నారు.

# ఎప్‌స్టీన్ ఫైల్స్ విషయంలో వెనక్కి తగ్గిన ట్రంప్.. ఇక్కడ దాయడానికి ఏమీ లేదంటూ పోస్ట్

అమెరికాలో ఫైనాన్షియర్ జెఫ్రీ ఎప్‌స్టీన్ కేసుకు సంబంధించిన ఫైల్స్ విషయంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెనక్కి తగ్గారు. కేసుకు సంబంధించిన ఫైల్స్‌ను బహిర్గతం చేసే బిల్లుకు మద్దతు ఇవ్వాలని హౌస్ రిపబ్లికన్లను ట్రంప్ కోరారు. 'హౌస్ రిపబ్లికన్లు ఎప్‌స్టీన్ ఫైళ్లను బహిర్గతం చేసేందుకు మద్దతు ఇవ్వాలి. ఎందుకంటే.. ఇక్కడ మనం దాచడానికి ఏమీ లేదు' అని ట్రంప్ తన ట్రూత్ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. కాగా, కొంతకాలంగా ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ట్రంప్.. ఇప్పుడు యూటర్న్ తీసుకోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఎప్‌స్టీన్ ఫైల్స్ బహిర్గతం చేయాలనే అంశంపై రిపబ్లికన్ పార్టీలోనే తీవ్ర విభేదాలు తలెత్తాయి. ఈ విషయంలో ట్రంప్‌కు సొంత పార్టీనేతల నుంచే వ్యతిరేకత వ్యక్తమైంది. 'దాదాపు 100 మందికి పైగా రిపబ్లికన్లు ఈ బిల్లుకు అనుకూలంగా ఓటు వేసే అవకాశం ఉంది. వీటో చేయలేని మెజారిటీ సాధిస్తాం' అని రిపబ్లికన్ సభ్యుడు థామస్ మాస్సీ ధీమా వ్యక్తం చేశారు. దీంతో ఈ బిల్లు విషయంలో ట్రంప్ మాట మార్చినట్లు తెలుస్తోంది. ఇక ఈ వారంలోనే ఎప్‌స్టీన్ ఫైల్స్ బహిర్గతానికి సంబంధించిన బిల్లు ఓటింగ్‌కు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఫైనాన్షియర్ జెఫ్రీ ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణం కేసు అమెరికాను కుదిపేసింది. తన పరపతి పెంచుకోవడం కోసం జెఫ్రీ ఏళ్ల తరబడి టీనేజ్ అమ్మాయిలను ఎరగా వేశాడు. 2002-2005 మధ్య కాలంలో మైనర్ బాలికలను, యువతులకు డబ్బు ఆశ చూపించి తన మాన్‌హట్టన్ భవనం, పామ్ బీచ్ ఎస్టేట్, ఫ్లోరిడా, న్యూయార్క్, వర్జిన్ ఐలాండ్స్, మెక్సికోల్లోని నివాసాలకు పిలిపించి అఘాయిత్యాలకు పాల్పడేవాడని ఆరోపణలు వచ్చాయి. ఈ ఆరోపణలతో 2019 జులైలో ఎప్‌స్టీన్‌ను అరెస్ట్ చేశారు.

# సీజేఐపై దాడి దారుణం



న్యూఢిల్లీ: సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) బి.ఆర్ గవాయ్‌పై జరిగిన దాడిపై ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆగ్రహం వ్యక్తం చేశారు. అది దేశంలోని 30 కోట్ల మంది దళిత ప్రజలపై జరిగిన దాడేనని అన్నారు. దళితులపై దాడులకు పాల్పడే వారికి చట్టాలు వర్తించకపోవడం అత్యంత దారుణమని విమర్శించారు. సీజేఐ బి.ఆర్ గవాయ్‌పై జరిగిన దాడిని నిరసిస్తూ ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం జంతర్ మంతర్ వద్ద దళితుల ఆత్మగౌరవ సభ జరిగింది. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ చట్టం ముందు అందరూ సమానులే అని రాజ్యాంగం చెబుతుందనీ, అయితే అందుకు విరుద్ధంగా దళితుల మీద దాడులకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన వ్యవస్థలు చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ధర్మం, విశ్వాసాల ముసుగులో దాడులకు పాల్పడే వారికి చట్టాలు వర్తించవా? వారిపై చర్యలు తీసుకోరా? అని ప్రశ్నించారు. న్యాయ, ఢిల్లీ పోలీసు వ్యవస్థ, జాతీయ మానవ హక్కుల కమిషన్ తమ కర్తవ్యాలను అమలు చేయడంలో పూర్తి వివక్షతను చూపెట్టాయని అన్నారు. ఎన్నో సంఘటనలపై పత్రికల్లో వచ్చిన వార్తలను ఆధారంగా చేసుకొని సుమోటోగా కేసులు తీసుకున్న వ్యవస్థలు.. దేశంలోనే అత్యున్నత న్యాయస్థానం అధిపతి అయిన జస్టిస్ బి.ఆర్ గవాయ్‌పై దాడి జరిగితే ఎందుకు మౌనం వహించాయని ప్రశ్నించారు. ఘటన జరిగి నెల గడిచినా కనీసం చట్టపరంగా ఒక్క చర్య కూడా ఎందుకు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది వివక్షతను చూపుతున్న చర్య, ఇది రాజ్యాంగ స్ఫూర్తికి పూర్తి విరుద్ధమైన చర్య అని అన్నారు. దళితుల మీద దాడులకు పాల్పడితే సహించే రోజులు పోయాయని తెలిపారు. ధర్మం, విశ్వాసాల ముసుగులో దాడులకు పాల్పడే వారికి తగిన గుణపాఠం నేర్పుతామని హెచ్చరించారు. తమ పోరాటం దళితుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకో వడానికి, న్యాయ వ్యవస్థ స్వతంత్రను కాపాడుకో వడానికి, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికే జరుగుతుందని అన్నారు. రాజ్యాంగంతోనే దళితు లకు మానవ హక్కులు లభించి, మనుషులుగా గుర్తింపు పొందారని వివరించారు. దళితులు ఉన్నత స్థాయికి ఎదగడానికి రాజ్యాంగమే కారణమని, దళితులు ఇలా ఉన్నత స్థాయికి ఎదగడాన్ని కొంత మంది జీర్ణించు కోలేకపో తున్నారని అన్నారు.

## 'సర్'కు వ్యతిరేకంగా కేరళలో బీఎల్ఓల ఆందోళన



తిరువనంతపురం : ఓటర్ల జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్)కు వ్యతిరేకంగా కేరళ వ్యాప్తంగా బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్ఓలు) సోమవారం ఆందోళనకు దిగారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు ముగిసే వరకూ సర్‌ను వాయిదా వేయాలని ప్రధానంగా డిమాండ్ చేశారు. తిరువనంతపురంలో అసెంబ్లీకి సమీపంలో ఉన్న రాష్ట్ర ఎన్నికల ప్రధానధికారి రతన్ కేల్కర్ కార్యాలయం దిశగా బీఎల్ఓలు చేపట్టిన ర్యాలీని పోలీసులు అడ్డుకున్నారు. అలాగే, వివిధ జిల్లాల్లోని రిటర్నింగ్ అధికారుల కార్యాయాల ఎదురుగానూ నిరసనలను నిర్వహించారు. తిరువనంతపురంలో ఆందోళనల సందర్భంగా బీఎల్ఓల సంఘాల నాయకులు మాట్లాడుతూ సర్ వాయిదా వేయాలనే తమ డిమాండ్‌ను ఎన్నికల సంఘం పట్టించుకోకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు. అలాగే గణన ఫారమ్‌ల పంపిణీకి సంబంధించి అధికారులు తప్పుదారి పట్టించే సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని నాయకులు ఆరోపించారు. 94.5 శాతం ఫారాలు పంపిణీ అయ్యాయని ఈసీ, కలెక్టర్లు చేసున్న వాదనను నాయకులు విమర్శించారు. తమ డిమాండ్‌ను పట్టించుకోకపోతే సర్ కార్యక్రమాన్ని బహిష్కరిస్తామని నాయకులు హెచ్చరించారు. ఎస్ఐఆర్‌తో పాటు స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన పనితో రెండింతల పనిభారంతో బీఎల్ఓలు బాధపడుతున్నట్టు నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.

## నిర్మాణాలను నిషేధించలేం



న్యూఢిల్లీ: దేశ రాజధానిలో వాయు నాణ్యత చాలా దారుణంగా ఉన్న దృష్ట్యా ఢిల్లీలోనూ, నేషనల్ క్యాపిటల్ రీజియన్ (ఎన్‌సీఆర్)లోనూ నిర్మాణాలపై నిషేధంవిధించాలన్న అభ్యర్థనను సుప్రీంకోర్టు సోమవారం తోసిపుచ్చింది. పర్యావరణ సంబం ధమైన ఆందోళనలను అభివృద్ధితో సమతూకం చేసుకోవాలని సూచించింది. రాజధానిలో వేగంగా పెరిగిపోతున్న కాలుష్యస్థాయిలను అడ్డుకోవడానికి 'సాహసోపేత నిర్ణయాలు' జారీ చేయలేమని ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవారు నేతృత్వంలోని సుప్రీం కోర్టు బెంచ్ స్పష్టంచేసింది. బెంచ్‌లో నిపుణు లెవరూ లేరని గుర్తుచేసింది. వాయు కాలుష్య సంక్షోభాన్ని పరిష్కరించడానికి ఈ నెల 19వ తేదీ నాటికి ప్రణాళికను రూపొందించాలని కేంద్రానికి సూచించింది. తాత్కాలిక పరిష్కారాలతో ఎలాంటి ఫలితం ఉండదని అంటూ కేంద్ర ప్రభుత్వం దీర్ఘ కాలిక పరిష్కారాలను రూపొందించాల్సిన అవసరం ఉన్నదని నొక్కి చెప్పింది. రాజధానిలో ఏటా కాలు ష్య నిర్వహణ చేపట్టడం తన పని కాదని, ఆ ప్రాథ మిక బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని సుప్రీంకోర్టు బెంచ్ తేల్చి చెప్పింది. లక్షలాది కుటుంబాలు తమ జీవనోపాధి కోసం నిర్మాణ, దాని అనుబంధ కార్యకలాపాలలో భాగస్వాములవుతున్నా రని, నిర్మాణాలపై నిషేధం విధిస్తే తీవ్రమైన సామాజిక-ఆర్థిక పరిణామాలు సంభవిస్తాయని తెలిపింది.

# వక్ఫ్ బోర్డు అధికారుల తలలు నరుకుతామంటూ బెదిరింపులు!



భోపాల్: మధ్యప్రదేశ్ వక్ఫ్ బోర్డుకు చెందిన ఇద్దరు సీనియర్ అధికారులను చంపేస్తామని ఆన్‌లైన్‌లో బెదిరింపులు వస్తున్నాయి. దసరా సందర్భంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) నిర్వహించిన మార్చ్‌ను స్వాగతించినందుకు వారి తలలు నరుకుతామని కొందరు వార్నింగ్స్ ఇచ్చారు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. అక్టోబరులో ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా భోపాల్‌లో భారీ ఎత్తున మార్చ్‌లు చేశారు. ఈ క్రమంలో టోప్‌ఖానా ప్రాంతంలో మధ్యప్రదేశ్ వక్ఫ్ బోర్డు ఒక రిసెప్షన్ పాయింట్ నిర్వహించింది. ఇక్కడ ఆర్ఎస్ఎస్‌ను స్వాగతించిన వీడియోను వక్ఫ్ బోర్డు చైర్మన్ డాక్టర్ సాన్వర్ పటేల్ సోషల్ మీడియాలో పంచుకున్నారు. దీనిపై ఆగ్రహం వ్యక్తంచేసిన కొందరు మతఛాందసవాదులు.. వక్ఫ్ బోర్డుతోపాటు తమపై కూడా వ్యక్తిగతంగా ఆన్‌లైన్‌లో దాడులు చేశారని డాక్టర్ పటేల్ తెలిపారు. తనతోపాటు వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ ఫైజన్ ఖాన్ తలలు నరుకుతామని బెదిరించారని వెల్లడించారు. ఈ క్రమంలోనే పోలీసులకు ఫిర్యాదు చేయగా.. దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు తెలిపారు.

## డ్రోన్లతో హమాస్ తరహా దాడులకు కుట్ర

న్యూఢిల్లీ: వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్ కుట్రలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. ఎర్ర కోట వద్ద ఈ నెల 10న ఆత్మాహుతి దాడికి ముందు ఈ ఉగ్ర ముఠా భారీ ఆయుధాలతో కూడిన డ్రోన్లతో రద్దీ ప్రదేశాల్లో దాడులు చేయాలని ప్రణాళిక రచించింది.ఇజ్రాయెల్‌పై 2023 అక్టోబర్ 7న హమాస్ ఉగ్రవాదులు జరిపిన దాడి తరహాలో దాడులకు పాల్పడాలని వీరు ప్రయత్నించారు. సూసైడ్ బాంబర్, డాక్టర్ ఉమర్ ఉన్ నబీతో కలిసి పని చేసిన జసిర్ బిలాల్ వానీ పురపు డానిష్ ఈ భయానక వివరాలను వెల్లడించాడు. ఇతనిని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) బృందం శ్రీనగర్‌లో అరెస్ట్ చేసింది. కారు బాంబు పేలుడుకు ముందే, డ్రోన్లకు భారీ ఆయుధాలను అమర్చి, రాకెట్లను తయారు చేసి, రద్దీ ప్రదేశాల్లో దాడులకు పాల్పడేందుకు సాంకేతిక సహకారాన్ని డానిష్ అందించాడని ఎన్ఐఏ ఓ ప్రకటనలో తెలిపింది. సూసైడ్ బాంబర్ ఉమర్‌తో సహ కుట్రదారుగా డానిష్ పని చేసినట్లు తెలిపింది. మీడియా కథనాల ప్రకారం, పెద్ద బ్యాటరీలతో అత్యంత శక్తిమంతమైన బాంబులను తీసుకెళ్లగలిగే డ్రోన్లను తయారు చేయడానికి డానిష్ ప్రయత్నించాడు.

## సుక్మా జిల్లాలో భీకర ఎదురుకాల్పులు..

### ఎర్రబోర్ ప్రాంతంలో ఉద్రిక్తత



చత్తీస్‌గఢ్: ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య మంగళవారం ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. ఎర్రబోర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అటవి ప్రాంతాల్లో మావోయిస్టుల కదలికలపై నిఘా వర్గాలకు సమాచారం అందింది. ఈ నేపథ్యంలో భద్రతా బలగాలు మంగళవారం తెల్లవారుజాము నుంచి సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించాయి. సెర్చ్‌లో భాగంగా ఎర్రబోర్ అటవీ ప్రాంతంలో ఉదయం భద్రతా బలగాలు, మావోయిస్టులను ముట్టడించినట్లు తెలిసింది. ఈ క్రమంలోనే వారి మధ్య భీకరంగా ఎదురుకాల్పులు కొనసాగుతున్నట్లు సంబంధిత అధికార వర్గాలు తెలిపాయి. అయితే, ఆపరేషన్ కొనసాగుతున్న కారణంగా కాల్పులు జరిగిన ఖచ్చితమైన ప్రదేశం, పాల్గొన్న బలగాల సంఖ్య వంటి కీలక వివరాలను ప్రస్తుతం వెల్లడించలేమని అధికారులు స్పష్టం చేశారు. ఆపరేషన్‌లో పాల్గొంటున్న జవాన్ల భద్రత దృష్ట్యా ఈ వివరాలను గోప్యంగా ఉంచినట్లు తెలిపారు. ఆపరేషన్ పూర్తి అయిన తర్వాత ముట్టడికి సంబంధించిన

# ఆత్మాహుతి దాడిని సమర్థించిన డాక్టర్ ఉమర్ నబీ..



న్యూఢిల్లీ: ఢిల్లీ పేలుడు కేసులో రోజుకో కొత్త విషయం వెలుగులోకి వస్తోంది. తాజాగా ఎర్రకోట వద్ద ఆత్మాహుతి దాడికి పాల్పడిన డాక్టర్ ఉమర్ నబీకి చెందిన సంచలన వీడియో బయటకు వచ్చింది. పేలుడుకు ముందు అతడు సూసైడ్ బాంబింగ్ గురించి మాట్లాడాడు. అందులో అతడు ఆత్మాహుతి దాడిని సమర్థిస్తూ మాట్లాడాడు. సూసైడ్ బాంబింగ్ గురించి అందరూ తప్పుగా అర్థం చేసుకుంటారని.. వాస్తవానికి అదొక బలిదాన ఆపరేషన్‌గా అతడు అభివర్ణించారు. 'ఆత్మాహుతి బాంబు దాడికి వ్యతిరేకంగా అనేక వాదనలు ఉన్నాయి. మరణంపై ఉన్న సహజ అంచనాలకు వ్యతిరేకంగా ఓ వ్యక్తి నిర్దిష్ట సమయంలో, నిర్దిష్ట ప్రదేశంలో కచ్చితంగా చనిపోతాడని భావించడాన్ని బలిదాన ఆపరేషన్ అంటారు' అంటూ ఉమర్ ఆ వీడియోలో వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఈ వీడియో సంచలనం రేపుతోంది. కాగా, దేశంలో భారీ పేలుళ్లకు కుట్ర పన్నినట్లు అధికారులు గుర్తించారు. ఈ మేరకు సోదాలు చేపట్టగా.. ఫరీదాబాద్‌లో వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్ బయటపడింది. వైద్యుల మాటున పలువురు ఉగ్రకార్యకలాపాలు సాగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. దీనిపై దర్యాప్తు చేస్తున్న సమయంలోనే ఈ నెల 10వ తేదీన దేశ రాజధాని ఢిల్లీలో భారీ పేలుడు సంభవించింది. ఎర్రకోట సమీపంలోని మెట్రో స్టేషన్ వద్ద కారులో పేలుడు చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఇప్పటి వరకూ 15 మంది మరణించారు. ఇక ఈ పేలుడుకు పాల్పడింది ఓ వైద్యుడిగా అధికారులు గుర్తించారు. ఫరీదాబాద్‌లోని అల్ ఫలాహ్ వైద్యుడు ఉమర్ నబీగా గుర్తించారు. ఈ మేరకు అతడితో సంబంధం ఉన్న వ్యక్తులను దర్యాప్తు అధికారులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఈ విచారణలో ఉమర్ ఓ కరుడుగట్టిన ఉగ్రవాది అని తేలింది. ఉగ్ర దాడుల గురించి అతడు ఉద్వేగభరితంగా మాట్లాడేవాడని సన్నిహితులు తెలిపారు.

## అసోంలో 'సర్' లేదు

న్యూఢిల్లీ: అసోంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణను చేపట్టాలని భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) ఆదేశించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి ఈసీ సోమవారం ఉత్తర్వులు జారీచేసింది. వచ్చేఏడాది అసోం అసెంబ్లీకి ఎన్నికలు జరగాల్సి వున్నాయి. జాతీయ పౌరుల పట్టిక (ఎన్నార్సీ) రాష్ట్రంలో పెండింగ్‌లో వున్నందున అసోం రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)ను ఈసీ చేపట్టడం లేదు. కేవలం ప్రత్యేక సవరణ మాత్రమే వుంటుంది. అసోంలో 3.3 కోట్ల మంది దరఖాస్తుదారుల జాబితా నుంచి 2019 ఎన్నార్సీ జాబితాలో దాదాపు 19.6లక్షల మంది వ్యక్తులను మినహాయించారు. కానీ ఇప్పటి వరకు తుది నోటిఫికేషన్ వెలువడలేదు. కానీ అసోం ప్రభుత్వం మాత్రం ప్రస్తుత రూపంలోని ఎన్నార్సీని సుప్రీంకోర్టులో సవాలు చేసింది. ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, రాజస్తాన్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, పుదుచ్చేరి, అండమాన్, నికోబార్ దీవులు, లక్షద్వీప్‌లలో సర్ చేపట్టనున్నట్టు గత నెల ఈసీ ప్రకటించిన సంగతి తెలిసిందే.

# సంపాదకీయం

## కనుమరుగవుతున్న కట్టడాలు రక్షణపై శ్రద్ధ లేని ప్రభుత్వాలు

ప్రపంచ సాంస్కృతిక వారసత్వ దినోత్సవం ప్రతి ఏట నవంబర్ 19న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తారు. వారసత్వ పరిరక్షణ అంశాల ఆధారంగా 1984, జనవరి 27న నాటి భారతదేశ ప్రధాని ఇందిరా గాంధీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చైర్మన్‌గా భారత జాతీయ సంస్కృతి వారసత్వ సంస్థ (ఇండియన్ నేషనల్ ట్రస్టు ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటేజ్ –ఇంటాక్) అనే సంస్థ ఏర్పాటు చేయబడింది. దీనికి తోడుగా, భారతదేశ వారసత్వ సంపద విలువ, వాటి పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కలిపించేందుకు 'భారత ప్రభుత్వ సాంస్కృతిక శాఖ', 'రాష్ట్ర పురావస్తు శాఖ'లకు బాధ్యతలు అప్పగించ బడ్డాయి. అవి భక్త కరీంనగర్ జిల్లా గత కీర్తికి ప్రాచీన చరిత్రకు నిలువుటద్దంగా నిలిచి ఉంది. రాష్ట్ర పురావస్తు శాఖ విశ్రాంత డైరెక్టర్ డాక్టర్ వి. వి. కృష్ణ శాస్త్రి అపురూప పరిశోధనల ఫలితంగా, జిల్లా పాక్చరిత్ర 50వేల సంవత్సరాలకు పూర్వం ఉన్నదని రుజువైతే, అది సామాన్యమైన విషయమేమీ కాదు. గౌతమి నదీ దక్షిణ తీరమున పరి వ్యాప్తమై ఉన్న, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో, ఉత్తర దక్షిణ భారతీయులకు, సేతువై నిలిచిన ఈ ప్రాంత నాగరికత, కాల ప్రవాహంలో కొట్టుకుని పోయినా, ఉత్సాహవంతులైన చారిత్రక పరిశోధకుల అవిరళ కృషి ఫలితంగా కథలుగా, గాథలుగా, నోళ్లలో, రాళ్లలో, ఆకులలో, రేకుల లో అక్కడక్కడ నిక్షిప్తమైయున్న చరిత్ర కొంతవరకు వెలుగులోనికి రాగలిగింది. చరిత్రలో ఆంధ్రులకు లభించినంత వరకు, శాతవాహనులు మొట్టమొదటి రాజ వంశం అనీ, అదీ మహారాష్ట్రలోని పైఠానో లేక నాసిక ప్రాంతము అనుకుంటే కాదని, అంతకుముందే పురాణాలలో పేర్కొనబడిన ఆంధ్ర భృత్యులని, తొలి ఆంధ్ర ప్రభువుల సేవకులనే విషయం, కోటిలింగాల తవ్వకాలలో బయల్పడడం విశేషం. కరీంనగర్ జిల్లాలోనే శాతవాహనుల మూలపురుషులకు ఆవాస స్థానమని చారిత్రక పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. శ్రీముఖుని కి చెందిన నాణాలను, ధర్మపురి వాస్తవ్యుడైన చారిత్రక పరిశోధకుడు కీర్తిశేషులు సంగనభట్ల నరహరిశర్మ కనుగొన్నాక, శాతవాహన వంశానికి మూల పురుషుడు అనదగిన శ్రీముఖుడు, కోటిలింగాల రాజధానిగా చేసుకొని పరిపాలించాడని రుజువైనాక, చరిత్రలో నూతన అధ్యాయానికి నాంది పలికింది. క్రీస్తుపూర్వం శతాబ్దాల క్రితమే ఆంధ్ర రాజ్యం, శాతవాహనుల ఏలుబడిలో వర్ధిల్లిన, వారి అభిమాన పాత్రమైన బౌద్ధమతం, ఈ ప్రాంత ప్రజల ఆరాధ్య మత మై విరాజిల్లింది. ప్రాచీనమైన ప్రతి గ్రామం పేరులో ప్రతి నిర్మాణ కౌశలంలో, ప్రతి కట్టడం లో వస్తువులు, మట్టి పాత్రలు, మతంతో పెనవేసుకున్న చరిత్ర పలుకుతుంది. శాతవాహన చక్రవర్తుల చత్రచ్ఛాయలలో, బౌద్ధమతం విస్తరించి, శాంతి అహింసలు, విశ్రమించిన ఈ ప్రాంతాల్లో, నాటి ప్రజల ఆరాధ్యాలైన స్థూపాలు, శిల్పాలు, కట్టడాలు, తవ్విన చోటల్లా దర్శనమిస్తూ, వెలకట్టలేని వేల సంవత్సరాల చరిత్రకు, మౌన సాక్షీ భూతాలుగా నిరాదరణ నీడలో మగ్గుతూ, తమ దుస్థితికి చింతిస్తూ, అనాసక్తులైన, అధికారుల, ప్రజాప్రతినిధుల అశ్రద్ధ, నిర్లక్ష్యానికి క్రుంగి కృశిస్తు, ఆయువు తీరకముందే అస్తమిస్తున్నాయి. నిన్నటి వరకు ఆలనా పాలనా కరువై "బుద్ధం శరణం గచ్ఛామి" అంటూ దీనంగా విలపించిన ధర్మపురి నియోజకవర్గంలోని పాషా యిగాం బౌద్ధ స్తూపం, ఒక కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా మూలమట్టం అయింది. క్రీస్తుపూర్వం ఆరవ శతాబ్దంలో గంగా మైదానం ప్రాంతాలలో బౌద్ధమత వ్యాప్తి జరిగినా, అశోకుని కాలం కన్నా ముందే ప్రవేశించిన బౌద్ధమతం, శాతవాహనుల హయాంలో విశేష ఆదరణ పొందింది. కరీంనగర్ జిల్లాలో మూడు ప్రాచీన బౌద్ధ కేంద్రాలు ఉండేవి. వాటిలోని ధర్మపురి సమీప క్రీస్తుపూర్వం 200 సంవత్సరాల సంబంధిత పాశాయిగాం బౌద్ధ స్థూపాన్ని కి విశేష ప్రాధాన్యత ఉండేది. దీనికి 6 వృత్తాకారపు పలకలు ఉండేవి. వీటిపై ఒక పద్మం, ఏనుగు బొమ్మలు, స్థూపానికి ఇరువైపులా, స్తం భాకృతులు కలిగియున్న ఆ స్తూపం రెండవ శతాబ్దానికి చెందినదిగా "దూళికట్ట స్థూపం కన్నా ప్రాచీనమైనదిగా", "జిల్లాలోని మొట్టమొదటి రాతి కట్టడం"గా చరిత్రకారులు రుజువు పరిచారు. క్రీస్తు పూర్వం రెండవ శతాబ్దం నాగ సింపీ యకాయ, జమజోరాగ బ్రహ్మ లేఖలు, స్తూపం వద్ద లభ్యమైనాయి. శాతవాహనుల తొలి రాజధాని అయిన కోటిలింగాలకు మూడు కిలోమీటర్ల దూరంలో, ప్రస్తుత రాయపట్నం – కరీంనగర్ రాష్ట్ర రహదారిని ఆనుకుని, పాశాయిగాం గుట్టపై చెన్నపూస అనే ఆచార్యుడు, బౌద్ధ స్థూపాన్ని నిర్మించినట్లు, సుప్రసిద్ధ బౌద్ధ ఆచార్యుడు దిజ్ఞాగుడు, ఈ ప్రాంతం వాడేనని, చైనా యాత్రికుడు హ్యూన్ త్సాంగ్ ఏడవ శతాబ్దంలో తన గ్రంథంలో పేర్కొన్నాడు. రాష్ట్ర పురావస్తు శాఖ మాజీ డైరెక్టర్ వి.వి. కృష్ణ శాస్త్రి శాతవాహన కళా ఉత్సవాల సందర్భంగా, 2002 జనవరి 21న కరీంనగర్లో ప్రధాన ప్రాసంగికునిగా ప్రకటించడాన్ని బట్టి, పాషాయిగాం బౌద్ధ స్తూప ప్రాధాన్యత స్పష్టమౌతుంది. ఇంతటి ప్రాచీన చారిత్రక ఆధారమైన బౌద్ధ స్తూపం, రాష్ట్ర రహదారి రోడ్డు నిర్మాణంలో, కాంట్రాక్టర్ అయిన ఇర్కాన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ నిర్లక్ష్యానికి అనవసరంగా, అకారణంగా బలియై, 1999 డిసెంబర్ 25వ తేదీన నేల కూల్చ బడింది. ఆ తర్వాత ముక్కలైన ఆ స్తూప పలకలను చేర్చి, జిల్లా కేంద్ర పురావస్తుశాఖ మ్యూజియంలో భద్రపరిచి, తిరిగి స్థాపించడం జరిగింది. తత్ఫలితంగా పాశాయిగాంకు చెందిన బౌద్ధ స్తూపం, కనుమరుగై ఈ ప్రాంతం, చరిత్ర పుటల్లో నుంచి తొలగించబడి, ప్రాచీనత్వాన్ని కోల్పోయింది. అలాగే జూలపల్లి మండలంలోని క్రీస్తు పూర్వపు రెండవ శతాబ్ధికి చెందిన హుస్సే నియా వాగు – చిన్న వాగుల సంగమ స్థానంలో 47 శిల్పాలంకృత పలకలచే శోభితమై, ఐదు పడగల "ముచిలింద నాగం" బోధివృక్షం మహాభినిష్క్రమణం చెక్కబడిన దూళికట్ట స్థూపం విశేష ప్రాధాన్యతను కలిగి ఉంది. "కాలచక్ర నిర్వహణ"కై దూళికట్ట నుండి అపురూప ఫలకాలను, అమరావతికి కొద్దికాలం క్రితం తరలించారు. కోటిలింగాల ధూళికట్ట మరియు మీర్జంపేట మానేరు తీరాన చారిత్రక శిల్పాలను, స్తూపాలను, కోటలను, పరి రక్షించేందుకు నాటి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 38 లక్షలకు పైగా నిధులు అర్ధాంతరంగా మళ్లించ బడినాయి. ప్రాచీన కట్టడాలు, బౌద్ధ స్థూపాలు, ఆరామాలు, శిల్పీకరించిన అపురూప కళాకృతులు, ఈనాటి వారికి ప్రధానంగా చరిత్ర అంటే గౌరవం లేని సరైన అవగాహన లేని, పాలక అధికార వర్గాలకు తెలియక పోవచ్చు కాని, వాటి ప్రాశస్త్యానికి, వేల సంవత్సరాల వెలకట్టలేని, చారిత్రక నేపథ్యం ఉందన్న యతార్థాన్ని విస్మరించ రాదు. ఒకవైపు ప్రాచీనమైన బౌద్ధ వ్యాప్తికి సంబంధించిన, ఈ ప్రాంత చరిత్ర మరుగున పడుతుండగా... మరోవైపు ప్రాచీనత్వానికి ఆనవాళ్లు అయిన, అపురూప చారిత్రక సాక్ష్యాలను కనుమరుగు చేస్తుంటే, వారి ఆత్మ ఘోష వినిపిస్తుంటే, భారతీయ పురాతత్వ విభాగం ప్రపంచ పౌరుల ముందు తలదించుకోవాల్సిన దుస్థితి. గొప్పలు చెప్పుకోవడం కాదు గొప్పలు నిలబెట్టుకోవడమే గొప్ప తనం.

# ప్రపంచ యాత్రికుడా? విద్వేష ప్రచారకుడా??

ఇటీవల సోషల్ మీడియాలో ఒక ఆందోళనకర ధోరణి స్పష్టంగా కనిపిస్తోంది. మత విద్వేషాన్ని రెచ్చగొట్టే అసత్య ప్రచారం, వాస్తవాలను వక్రీకరించే వ్యాఖ్యానాలు, వివిధ వర్గాల మధ్య అనుమానాలను పెంచే కథనాలు వేగంగా వ్యాప్తి చెందుతున్నాయి. ఈ కోవలోనే తాజాగా ఈవరుసలో చేరిన వ్యక్తి 'నా అన్వేషణ' పేరుతో ప్రపంచ యాత్రికుడిగా చెప్పుకునే అన్వేష్. వివిధ దేశాల పర్యటనల్లో, ముఖ్యంగా అరబ్ దేశాలకు వెళ్లినప్పుడు, అక్కడ తనకు లభించిన ఆదరణ, ఆతిథ్యం గురించి, ముస్లింల నుంచి పొందిన గౌరవం గురించి అతనే పాత వీడియోల్లో ప్రశంసించిన సందర్భాలు ఉన్నాయి. అయితే ఇప్పుడు పూర్తిగా భిన్నమైన స్వరంతో మాట్లాడుతున్నాడు.



ఈ మార్పుకు కారణాలు ఏమిటి అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అతని వ్యవహారశైలి, ముస్లిం సమాజంపై అతడు చేస్తున్న ఆరోపణలు, కనీస అవగాహన లేకుండా, వాస్తవాలను వక్రీకరించి, మత విద్వేషం పెంచేవిధంగా ఉన్నాయి. ఆధారంలేని ఆరోపణలతో మతాల మధ్య విభేదాలను రెచ్చగొట్టే వీడియోలను వరుసగా విడుదల చేస్తున్నాడు. అన్వేష్ ఇటీవల ఇస్లాం, ముస్లింల గురించి చేసిన వ్యాఖ్యలను పరిశీలిస్తే అవి ఎంత అసత్యం, ఎంత దుర్మార్గంతో చేసినవో ఇట్టే తెలిసిపోతుంది. ఖురాన్ చదివినవారు ఉగ్రవాది అవుతారని చేసిన వ్యాఖ్య పూర్తి అవాస్తవమే కాకుండా మనసాక్షికి, నైతిక విలువలకు విరుద్ధం. ప్రపంచంలో ఒక బిలియన్ పైగా ముస్లింలు ప్రతిరోజూ ఖురాన్ చదువుతారుబీ వారిలో శాస్త్రవేత్తలు, వైద్యులు, కవులు, ఉపాధ్యాయులు, సామాజిక సేవకులు అందరూ ఉన్నారు. ఖురాన్ బోధనలు సంపూర్ణంగా మానవీయ విలువల దర్పణం. ఈ పుస్తకం చదివిన అనేక మంది అన్వేషకులు, విద్యావేత్తలు ప్రపంచానికి సేవలు చేస్తున్నారు. వారందరూ ఉగ్రవాదులన్నట్టుగా మాట్లాడటం పచ్చి అబద్ధం. అంతేకాదు మొత్తం మానవ సమాజాన్నీ అవమానించడమే. విచిత్రమేమిటంటే, యూట్యూబర్ గా అనేక ముస్లిం దేశాలుకూడా తిరిగిన అన్వేష్ ఆయా దేశాల్లో అతను పొందిన గౌరవ మర్యాదలు, అక్కడి ప్రజలు తనపై చూపిన ఆదరణను స్వయంగా అనుభవించిన అన్వేష్ , ఇస్లాం గురించి ఎలాంటి అపార్థాలు వద్దని, ముస్లింలు చాలా మంచివారని బలంగా చెప్పాడు. కాని ఇప్పుడు ఏమైందో ఏమోగాని, ఒక్కసారిగా యూటర్న్ తీసుకొని పచ్చి అబద్ధాలకు తెగబడుతున్నాడు. నిజంగా ఖురాన్ హిందువులను చంపమని చెప్పి ఉంటేగనక కోట్లాదిమంది హిందూయేతరులు ఇంత హాయిగా ముస్లిందేశాల్లో మనగలిగేవారా? అసలీ అన్వేష్ అనేవాడు ప్రాణాలతో మిగిలేవాడా? భారతదేశంలో కూర్చొని నిక్షేపంగా ముస్లిం వ్యతిరేక వీడియోలు చేయగలిగేవాడా? అతను ఇంకా బ్రతికి ఉన్నాడంటే ఇస్లాం, ముస్లింలతో ఎలాంటి ఇబ్బందీ లేదనేకదా అర్థం. ఈ యూట్యూబర్ ఇంతటితో ఆగలేదు. ముస్లింలు అధిక సంఖ్యలో పిల్లలు కంటారని చాలా నీచంగా మాట్లాడాడు. అదీ అతడి సంస్కారం. అధిక సంతానం కలిగినవారు ముస్లిమేతరుల్లో లేరా? ఏదైనా ఒక్కఊరు శాంపిల్ గా తీసుకొని సర్వే చేస్తే నిజం బట్టబయలు అవుతుందికదా? ఆపని ఎందుకు చేయడు? అంతెందుకూ ఇటీవల రాజస్థాన్‌లోని ఉదయ్‌పుర్‌కు చెందిన రేఖ గల్బెలియా(55) అనే హిందూ మహిళ.. ఒకరుకాదు, ఇద్దరు కాదు ఏకంగా 17 మంది పిల్లలకు జన్మనిచ్చిన విషయం ఈ మూర? శిఖామణికి తెలియదా? అంతేకాదు, జనాభా లెక్కలు తీసినాకూడా ఆతని వాదన పూర్తిగా తప్పని తేలిపోతుంది. భారత జనగణన, %చీఖీనూ% – 5 వంటి జాతీయ సర్వేల ప్రకారం, జనాభా పెరుగుదలకు మతంతో సంబంధం లేదుబీ ఆర్థిక స్థితి, విద్య, ఆరోగ్య అవగాహనతో సంబంధం ఉంటుంది. ముస్లింల జననాల రేటు గత మూడు దశాబ్దాల్లో 45% తగ్గింది. హిందువులది కూడా తగ్గింది. ఇరు వర్గాల మధ్య తేడా ఇప్పుడు చాలా తక్కువ. నగరాల్లో అయితే పరిస్థితి దాదాపు సమానం. కనుక ముస్లింలే ఎక్కువమంది పిల్లలు కంటారు అనడం నూటికి వెయ్యిశాతం వక్రీకరణ తప్ప వాస్తవం కాదు. ఇంకో పెద్ద అబద్ధం ఏమిటంటే, ముస్లింలు పన్నులు కట్టరన్న వ్యాఖ్య. భారతదేశంలో పన్నులు మతం ఆధారంగా వసూలు చేయరుబీ ఆదాయం ఉన్నవారందరూ పన్నులు కడతారు. జీఎస్టీ ద్వారా రోజువారీగా ప్రతి వ్యక్తి పరోక్షంగా పన్నులు చెల్లిస్తాడు. ముస్లిం వ్యాపారులు, ఉద్యోగులు, ప్రొఫెషనల్స్ ఎంతో మంది ఐటీ రిటర్న్‌లు వేస్తున్నారు. ఈ వాస్తవాలను పక్కన పెట్టి, ఒక సమాజంపై అసత్య ఆరోపణ చేయడం ప్రమాదకరమైన విద్వేష రాజకీయం తప్ప మరేమీకాదు. మరోవిచిత్రం ఏమిటంటే, ఆఫ్ఘనిస్తాన్‌లో తాలిబాన్ యోధులతో కూర్చుని, వారి వేషధారణను అనుకరిస్తూ, తుపాకులు పట్టుకొని, తలపాగా చుట్టుకొని ఫోటోలు దిగిన ఇదే అన్వేష్, అప్పట్లో తాలిబన్లను ప్రశంసల్లో ముంచెత్తాడు. వారెంతో మర్యాదస్తులని, తనకు ఎంతో గొప్ప ఆతిథ్యం ఇచ్చారని పొగిడాడు. అదే వ్యక్తి ఇప్పుడు ఇస్లాంను ఉగ్రవాద మతమని చిత్రీకరిస్తున్నాడు. దీన్నిబట్టి అతగాడి రెండు నాల్కల ధోరణి, అతడి కర మనస్తత్వం ఇట్టే తెలిసిపోతుంది. అతని మాటల్లోని విశ్వసనీయత పూర్తిగా కుప్పకూలిపోతుంది. అకస్మాత్తుగా అతడిలో ఈ మార్పుకు కారణం ఏమైఉంటుంది? ఏ ప్రలోభాలకు లొంగి అతను ఈ విధంగా ఒక కమ్యూనిటీకి వ్యతిరేకంగా, ఇంత నీచానికి దిగజారి ఉంటాడు అనేది అర్థం కావడంలేదు. అన్వేష్ మాట్లాడే ప్రతి మాట ముస్లింలపై మాత్రమే కాదు, భారతీయ సమాజం మూల విలువలపై దాడి. ఒక సమాజం మొత్తం మీద అభాండాలు వేయడం, తరతరాలుగా అన్నదమ్ముల్లా కలసీ మెలిసీ జీవిస్తున్న ప్రజలమధ్య అనుమానాలను రేకెత్తించడం, కేవలం తప్పుదారి పట్టించడమే కాదు, అది దేశ భవిష్యత్తును విషపూరితం చేసే దుర్మార్గమైన చర్య. అతడు వ్యాప్తి చేస్తున్న అబద్ధాలను వాస్తవాలతో ప్రజల ముందుకు తేవడం ప్రతి పౌరుడి బాధ్యత. మన దేశానికి, మన సమాజానికి, మన భవిష్యత్తుకు ఉపయోగపడేది మూర?త్వంతో, అజ్ఞానంతో కూడిన మత విద్వేష వీడియోలు కాదు. మానవత్వం, శాంతి, పరస్పర గౌరవానికి ఉపయోగపడే నిజమైన సమాచారమే. అందుకే అన్వేష్ వంటి వారి అభాండాలను, విద్వేష ప్రచారాన్ని ప్రతి ఒక్కరూ ఖండించడం అవసరం. ఎందుకంటే సత్యం ఏమిటో చెప్పకపోతే అబద్ధం అధికారిక కథనమైపోతుంది. అసత్యం చాపకింద నీరులా పాకుతుంటే మౌనంగా ఉండడం సమాజానికి హాని. సత్యం మాట్లాడడం, సత్యంవైపు నిలబడడం ప్రతి పౌరుడి కనీసధర్మం.



యండి. ఉస్మాన్ ఖాన్

## పారిశుద్ధ్యంపై అవగాహన అనివార్యం




ప్రతి సంవత్సరం నవంబర్ 19న జరుపుకునే ప్రపంచ టాయిలెట్ దినోత్సవం, మానవ జీవితంలో పారిశుద్ధ్యం, ఆరోగ్యం, సురక్షితమైన మరుగుదొడ్ల ప్రాముఖ్యతను గుర్తు చేస్తుంది. ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం ప్రజలలో శుభ్రమైన పరిసరాల ప్రాముఖ్యతను జాగృతం చేయడం, ప్రపంచ వ్యాప్తంగా అన్ని వర్గాల వారికి టాయిలెట్ సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ప్రోత్సహించడం. 2001లో, సింగపూర్‌కు చెందిన సామాజిక కార్యకర్త విరాథాన్ బెంకటేశన్ వరల్డ్ టాయిలెట్ ఆర్గనైజేషన్ను స్థాపించారు. టాయిలెట్ సమస్యలు సమాజంలో ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాళ్లుగా గుర్తించి, ఈ అంశంపై గ్లోబల్ అవగాహన పెంచే దిశగా కృషి ప్రారంభించారు. 2013లో, ఐక్యరాజ్య సమితి ఈ ప్రయత్నాన్ని గుర్తించి, ప్రపంచ టాయిలెట్ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించింది. మురికి నీరు, శుభ్రత లేమి కారణంగా డయేరియా, మలేరియా వంటి అనేక అంటువ్యాధులు ప్రబలుతాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ (%ఔనూ%) ప్రకారం, ప్రతి సంవత్సరం లక్షలాది మంది చిన్న పిల్లలు మరుగుదొడ్ల అసౌకర్యం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారు. సురక్షిత మరుగుదొడ్ల ఏర్పాటు, పరిశుభ్రత అనుసరణతో అనేక వ్యాధుల నుండి మనల్ని మనం రక్షించుకోవచ్చు. ముఖ్యంగా మహిళలు, బాలికలు మరుగుదొడ్ల కొరత కారణంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రత్యేకంగా పాఠశాలలలో మరుగుదొడ్లు లేకపోవడం వల్ల వారు చదువు మధ్యలోనే మానేస్తున్నారు. సురక్షిత మరుగుదొడ్లు సమాజంలో మహిళల ఆత్మ గౌరవాన్ని పెంపొందించడమే కాక, సమాన అవకాశాలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. సరైన మురుగు నీటి నిర్వహణ లేకపోవడం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతుంది. భూమి మరియు నీటి కాలుష్యానికి ఇది ప్రధాన కారణం. సురక్షిత మరుగుదొడ్లతో కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణాన్ని రక్షించవచ్చు. ప్రపంచ వ్యాప్తంగా 3.6 బిలియన్ మంది సరైన పారిశుద్ధ్య సదుపాయాలు లేకుండా జీవిస్తున్నారు. గ్రామీణ మరియు అభివృద్ధి చెందుతున్న దేశాల్లో శుభ్రమైన మరుగుదొడ్ల కొరత అత్యంత తీవ్రమైన స్థాయిలో ఉంది. పిల్లల మానసిక ఆరోగ్యం, మహిళల భద్రత మీద కూడా టాయిలెట్ సౌకర్యాల లేమి ప్రతికూల ప్రభావం చూపుతోంది. ప్రపంచ వ్యాప్తంగా టాయిలెట్ అవసరాలపై ప్రజలలో అవగాహన కల్పించడానికి పలు ప్రచార కార్యక్రమాలు నిర్వహించ బడుతున్నాయి. ఐక్యరాజ్య సమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు ప్రకారం, 2030 నాటికి ప్రపంచం లోని ప్రతి ఒక్కరికి శుభ్రమైన మరియు సురక్షితమైన మరుగుదొడ్లు అందించాలన్నది లక్ష్యం. ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు మరుగుదొడ్ల నిర్మాణంలో ముందుండి భాగస్వాములు కావాలి. ప్రతి ఒక్కరూ ఈ సమస్యపై చైతన్యవంతులై కృషి చేయవచ్చు. టాయిలెట్ ప్రాముఖ్యతను కుటుంబ సభ్యులు, స్నేహితులతో చర్చించాలి. పాఠశాలలు, గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి సహాయ పడాలి. పారిశుద్ధ్యానికి సంబంధించిన ప్రభుత్వ కార్యక్రమాలను ప్రోత్సహించాలి.

# సమర యోధురాలు ఝాన్సీ

ఆధునిక భారతదేశ చరిత్రలో బ్రిటిష్ వలస పాలన, విధానాలకు వ్యతిరేకంగా జరిగిన గొప్ప చారిత్రక సంఘటనే '1857 సిపాయిల తిరుగుబాటు'. బ్రిటిషు ఈస్ట్ ఇండియా కంపెనీ... బెంగాలు నవాబు, ఆయన ఫ్రెంచి మిత్రుల కూటమికి 1757 జూన్ 23న ప్లాసీ నిర్ణయాత్మక యుద్ధం జరగగా, తర్వాత వందేళ్లకు ఈ తిరుగు బాటు చోటు చేసుకుంది. దీనినే 'ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం', 'సిపాయిల పితూరి', 'విప్లవోద్యమం'గా చరిత్రకారులు అభివర్ణించారు. వీరసావర్కర్ తాను రచించిన గ్రంథం ఇండియన్ వార్ ఆఫ్ ఇండిపెండెన్స్ లో సిపాయిల తిరుగుబాటు ప్రథమ స్వాతంత్ర్య సమరమని పేర్కొనడం జరిగింది. ఉత్తర, మధ్య భారత దేశంలో బ్రిటిషు ఈస్ట్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా జరిగిన మొదటి భారత స్వాతంత్ర్య యుద్ధం వైఫల్యంతో ముగిసింది. 1857 మే 10న మీరట్లోని బెంగాల్ అశ్విక దళంలో కొందరు సైనికులు ఢిల్లీ వైపు రావడంతో ప్రారంభమైన తిరుగుబాటు, వేగంగా ఉత్తర భారతం మొత్తానికి నిస్తరించింది. మీరట్, ఝాన్సీ, కాన్పూర్, లక్నోలు తిరుగుబాటు తలెత్తిన ముఖ్య ప్రాంతాలు. ఉత్తర భారత దేశ రాజ్యమైన ఝాన్సీ అనే రాజ్యానికి రాణి. 1857లో ఆంగ్లేయుల పరిపాలనకు వ్యతిరేకంగా జరిగిన మొదటి భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రముఖ పాత్ర పోషించింది. భారత దేశంలోని బ్రిటిష్ పరిపాలనలో ఝాన్సీ కీ రాణి గ ప్రసిద్ధికెక్కినది. 1857 లో భారత దేశ తిరుగుబాటు దార్లలో ముఖ్యమైన వాళ్ళలో ఆమె ముఖ్యమైనది. ఝాన్సీ లక్ష్మీబాయి అసలు పేరు మణికర్ణిక. ఆమె 1828వ సంవత్సరం నవంబరు19 న మహారాష్ట్ర కు చెందిన సతారలో ఒక కర్హాడీ బ్రాహ్మణుల వంశంలో వారణాసిలో విక్రమ నామ సంవత్సరం బహుళ పంచమీ నాడు జన్మించింది. లక్ష్మీబాయికి 13 ఏళ్ళ వయసు లోనే 1842లో ఝాన్సీ పట్టణానికి రాజైన గంగాధరరావు నెవల్కార్ తో వివాహమైంది. దీంతో ఆమె ఝాన్సీ పట్టణానికి మహారాణి అయింది. అప్పటి ఆచారాల ప్రకారం మహారాణి అయిన తర్వాత ఆమె పేరు లక్ష్మీబాయి అయింది. 1851లో లక్ష్మీబాయికి ఒక కుమారుడు జన్మించాడు. అయితే ఆ పిల్లవాడు నాలుగు నెలల వయసులోనే కన్ను మూశాడు. 1853 లో గంగాధర రావుకు అనారోగ్యం సోకింది. వేరే బిడ్డను ఎవరినైనా దత్తత తీసుకోమని అందరూ సలహ ఇచ్చారు. దాంతో ఆయనకు దూరపు బంధువైన వాసుదేవ నేవల్కర్ కుమారుడైన దామోదర్ రావు అనే పిల్లవాడిని చని పోవడానికి కేవలం ఒక్క రోజు ముందుగానే దత్తత తీసుకున్నారు. 1853, నవంబర్ 21 వ తేదీన గంగాధరరావు మరణించాడు. హిందూ సాంప్రదాయం ప్రకారం దామోదర్ రావు రాజ్యానికి వారసుడు కావల్సి ఉన్నా బ్రిటీష్ ప్రభుత్వం అందుకు అంగీకరించ లేదు. దామోదర్ రావు రాజా కు రక్త సంబంధం కానందు వలన అంటే దత్త సంబంధం కావున, ఈస్ట్ ఇండియా కంపనీ గవర్నర్ జనరల్ లార్డ్ డల్ హౌసి, సిద్ధాంతం ప్రకారం రావు సింహాసనాన్ని అధిష్టించే అధికారం లేదని అతనిని నిరాకరించాడు. రాణి ఝాన్సీని ఇవ్వకూడదని నిశ్చయించు కొన్నది. ఆమె తన సైన్యాన్ని బలపర్చి, తమకు తాముగా వచ్చిన వాళ్ళను పోగుచేసి ఒక సేనను తయారు చేసింది. మహిళలకు కూడా యుద్ధ శిక్షణ ఇవ్వబడింది. యుద్ధ వీరులైన గులాం గాస్ ఖాన్, దోస్త్ ఖాన్, ఖుదా బక్ష్, లాల భు బక్షి, మోతీ బాయి, సుందర్ – ముందర్, ఖాసి బాయి, దీవాన్ రఘునాథ్ సింగ్, దీవాన్ జవహర్ సింగ్ రాణి బలగంలో ఉన్నారు. అలా జరిగిన యుద్ధంలో లక్ష్మిబాయి 1858 జూన్ 17 న గ్వాలియర్ లో యుద్ధ సమయములో మరణించింది. గ్వాలియర్ యుద్ధం గురించి జనరల్ రోస్ ప్రస్తావిస్తూ విప్లవ కారుల్లోకెల్లా ఆమే అత్యంత ధైర్య సాహసాలతో పోరు సల్పిందని కితాబిచ్చాడు. ఆమెకున్న ధైర్యము, పరాక్రమము, వివేకము, భారత దేశంలో 19 వ శతాబ్దములో మహిళలకున్న అధికారం పై ఆమెకున్న ముందుచూపు, ఆమె చేసిన త్యాగాలు ఆమెను స్వాతంత్ర్య పోరాటంలో ఒక ప్రసిద్ధ వ్యక్తిగా నిలిపింది. "జోన్ ఆఫ్ ఆర్క్" లాగా ఆమె భారత దేశ చరిత్రలో ఒక గొప్ప వ్యక్తిగా నిలిచిపోయింది.





రామ కిష్టయ్య సంగన భట్ల...

# చలి.. జనజీవనం అస్తవ్యస్తం!

తెలంగాణ రాష్ట్రంలో, ముఖ్యంగా ఉత్తర ప్రాంతంలోని ఆదిలా బాద్, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలపై చలి పంజా విసురుతోంది. గత పది రోజులుగా ఉష్ణోగ్రతలు కనిష్ట స్థాయికి పడిపోయి, గ్రామీణ, గిరిజన వర్గాలను గజగజ వణికిస్తున్నాయి. డిసెంబర్ ప్రవేశించక ముందే ఈ తీవ్రత ప్రజలను బెంబేలెత్తిస్తోంది. పగటిపూట కూడా ఉష్ణోగ్రతలు తగ్గడంతో జన జీవనం పూర్తిగా స్తంభించింది. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల నుంచి వీస్తున్న చల్లని గాలుల దాడికి ఈ ప్రాంతం అతలాకుతలమవుతోంది. వాతావరణంలో ఈ అసాధారణ మార్పు దీర్ఘకాలిక ప్రజారోగ్య, ఆర్థిక సమస్యలకు సంకేతంగా నిలుస్తోంది. ఆకస్మిక చలితీవ్రతకు సిద్ధంగా లేని ప్రభుత్వ వసతి గృహాల్లోని విద్యార్థులు, నిరాశ్రయుల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. ఈ చలిగాలులు సాధారణ జీవితాన్ని ప్రభావితం చేయడమే కాకుండా, రైతులు, విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తున్నాయి. చలి తీవ్రత పెరుగుతున్న కొద్దీ, ప్రజారోగ్యంపై ప్రతికూల ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులలో పాటు శ్వాసకోశ వ్యాధుల బాధితులు అధికంగా ప్రభావితమవుతున్నారు. జలుబు, దగ్గు, ఆయాసం, న్యుమోనియా వంటి శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో ఆసు పత్రులు కిటకిటలాడుతున్నాయి. అధిక చలి కారణంగా రక్త నాళాలు సంకోచించి రక్తపోటు పెరిగి, గుండెపై భారం పడుతుంది. ఫలితంగా, ఇటీవల గుండెపోటు కేసులు పెరగడం, హృద్రోగులలో సమస్యలు తలెత్తడంతో ప్రజలలో మరింత ఆందోళన కలిగిస్తోంది. చలికాలంలో అత్యంత ఎక్కువ ఇబ్బందులు పడుతున్న వర్గం ప్రభుత్వ వసతి గృహాలు (హాస్టల్స్), గురుకులాల్లోని విద్యార్థులు.. సంగారెడ్డి, సూర్యాపేట వంటి జిల్లాల్లోని సంక్షేమ హాస్టళ్లలో వేడినీటి యంత్రాలు పనిచేయకపోవడం, పూర్తి స్థాయిలో దుప్పట్లు, రగ్గులు పంపిణీ చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. కోదాడ, సూర్యాపేటలోని ఎస్సీ బాలుర హాస్టల్స్‌లో కిటికీలు, తలుపులు లేకపోవడంతో విద్యార్థులు చల్లని గాలులకు వణుకుతూ నేలపైనే నిద్రిస్తున్నారు. జహీరాబాద్ ఎస్సీ బాలికల వసతి గృహం వంటి శిథిలావస్థ భవనాల్లో సరిపడా మంచాలు లేకపోవడంతో నేలపై కునుకు తీయక తప్పడం లేదు. కనీస వసతులు కల్పించడంలో ప్రభుత్వ వ్యవస్థల విధి నిర్వహణలో లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. విపరీతమైన చలి వ్యవసాయ రంగంపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపుతోంది. ప్రస్తుతం యాసంగి పంటకు రైతులు సిద్ధమవుతున్న తరుణంలో, ఉష్ణోగ్రతలు పడిపోవడం వల్ల వరి నారు ఎదుగుదల మందగిస్తోంది. నారుమళ్లు ఆశించినంతగా పెరగకపోవడంతో నారు నాటు ఆలస్యం అవుతోంది. ఉదయం కురుస్తున్న మంచు, పత్తి వంటి పంటల నాణ్యతను దెబ్బతీసి, రైతుల దిగుబడిపై, ఆదాయంపై ప్రభావం చూపుతోంది. ఇక కూరగాయల పంటలకు సైతం కాత, పూత తగ్గి దిగుబడులు తగ్గే అవకాశం ఉంది. ఈ తీవ్రమైన పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలి. ప్రభుత్వ యంత్రాంగం నిద్ర వీడి వేగం పెంచాలి.

# ఘనంగా శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి పదవ ప్రతిష్ట వార్షిక మహోత్సవం

## అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు





మేళ్లచెరువు/ హుజూర్నగర్ నవంబర్ 18 (వుదయం ప్రతినిధి): సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో ఉన్నటువంటి శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి పదవ ప్రతిష్ట వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం మేళ్లచెరువు మండలం లో వేంచేసి ఉన్నటువంటి శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామివారి పదవ ప్రతిష్ట వార్షికోత్సవం పూజా కార్యక్రమాలు కనుల పండుగ జరిగాయి. సువర్చల సమేత ఆంజనేయ స్వామి వారికి శాంతి కళ్యాణం, మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన దాతలకు, మరియు విజయవంత చేసిన భక్తులకు దేవాలయ చైర్మన్ శెట్టి రాజకుమార్ ధన్యవాదాలు తెలిపారు. ఈయొక్క పూజలు కార్యక్రమాలు ఆలయ పూజారి సుదర్శనం మోహన కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బింగి. కృష్ణ ప్రసాద్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది.

# మాదకద్రవ్యాల నిరోధం పై సామూహిక ప్రతిజ్ఞ




మహబూబ్ నగర్ నవంబర్ 18 (వుదయం ప్రతినిధి)

నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ప్రారంభించి 5 సంవత్సరం లు పూర్తి అయిన సందర్భంగా జిల్లాలోని స్వయం సహాయక సంఘాలు,విద్యా సంస్థలు,అంగన్ వాడిలలో ప్రభుత్వ ఆదేశాల ననుసరించి మంగళవారంమాదక ద్రవ్యాల నిరోధం పై సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమం చేపట్టారు. మహబూబ్ నగర్ నగరపాలక సంస్థ ఆద్వర్యంలో నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో మాదక ద్రవ్యాల నిరోధక సాముహిక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు.నగర పాలక సంస్థ అవారణలో మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి,మెప్మా పి.డి.యూసుఫ్,అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ రాజన్న అధికారులు, మెప్మా పట్టణ స్వయం సహాయక సంఘాల సి.ఓ.లు.,ఆర్.పి.లు,ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో నగర పాలక సంస్థ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి,వన్ టౌన్ సి.ఐ.అప్పయ్య,ప్రిన్సిపాల్ భగవంత్ చారి,ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరూ కలసి మాదకద్రవ్యాల నిరోధక సామూహిక ప్రతిజ్ఞ చేయించారు.

# అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నదానం ప్రారంభించిన మల్లాది వాసు.



మధిర,నవంబర్18 (వుదయం ప్రతినిధి) : మధిర అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప మాలధారులకు ఏర్పాటుచేసిన అన్నదానాన్ని కాంగ్రెస్ జిల్లా నాయకులు మాజీ కౌన్సిలర్ మల్లాది వాసు,సవిత దంపతులు, టిడిపి పట్టణ అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ అయ్యప్ప స్వామి దీక్షపరులకు దాతల సహకారంతో 41 రోజులు పాటు అన్నదానాన్ని ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి దేవాలయం నిర్వాహకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. స్వామివారి దీవెనలు మధిర ప్రజలపై ఉండాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

## జగ్జీవన్ రామ్ ఒకేషనల్ కళాశాలలో విద్యార్థుల ప్రతిజ్ఞ



నారాయణపేట టౌన్ నవంబర్ 18 (వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ ఒకేషనల్ కళాశాలలో మాదకద్రవ్యాల నిరోధం పై విద్యార్థులచే ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ప్రారంభించి 5 సంవత్సరం లు పూర్తి అయిన సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల ననుసరించి స్థానిక బాబు జగ్జీవన్ రామ్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులచే కళాశాల ప్రిన్సిపాల్ కే సాయప్ప మాదక ద్రవ్యాల నిరోధం పై సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# నగరంలో 'ఫుట్‌ప్రింట్స్ డేకేర్ & ప్రీస్కూల్' ప్రారంభం

## – దక్షిణ భారతదేశంలో విస్తరణలో ఒక ముందడుగు



హైదరాబాద్, నవంబర్ 18 వ్రుదయం ప్రతినిధి): భారతదేశంలో అత్యంత నమ్మకం గల ప్రాథమిక విద్యా సంస్థలలో ఒకటైన 'ఫుట్‌ప్రింట్స్ డేకేర్ & ప్రీస్కూల్' హైదరాబాద్‌లోని కేపీ హెచ్‌బీలో కొత్త కేంద్రాన్ని ప్రారంభించింది. దక్షిణ భారతదేశంలో వేగంగా విస్తరిస్తున్న ఈ సంస్థ 2026 నాటికి దేశవ్యాప్తంగా 325 కేంద్రాలు ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ప్రారంభోత్సవం సందర్భంగా రెండు నుంచి ఐదేళ్ల పిల్లల కోసం ప్రత్యేకంగా రెండు ఇంటరాక్టివ్ సెషన్లు ఏర్పాటు చేశారు. అవి.. ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు, మధ్యాహ్నం 3:00 నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు జరిగాయి. వీటిలో తల్లిదండ్రులు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో ప్రారంభోత్సవం సందడిగా మారింది. పిల్లల కోసం మేజిక్ షో, డీఐవై ఆర్ట్ & క్రాఫ్ట్ కార్యక్రమాలు, సరదా ఆటలు ఆకట్టుకున్నాయి. తల్లిదండ్రులు ప్రత్యేక ప్రారంభ ఆఫర్లను పరిశీలించారు. ఉచిత క్యాంపస్ గైడెడ్ టూర్లో కూడా పాల్గొన్నారు.




ఈ సందర్భంగా ఫుట్‌ప్రింట్స్ సహ వ్యవస్థాపకులు, సీఈఓ రాజ్ సింగ్‌ల్ మాట్లాడుతూ హైదరాబాద్ యువ ఉద్యోగుల కుటుంబాలతో అత్యంత చురుకైన మార్కెట్లలో ఒకటిగా ఎదిగిందన్నారు. మా కంపెనీ ఆధ్వర్యంలో నడిచే ఈ కొత్త కేంద్రాన్ని ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. పిల్లల భద్రత కోసం ఈ కేంద్రం బయోమెట్రిక్ సర్వైలెన్స్, ఓటీపీ ఆధారిత ప్రవేశం, తల్లిదండ్రులకు రియల్–టైమ్ సీసీటీవీ యాక్సెస్ కలదన్నారు.దక్షిణ భారతదేశంలో ఫుట్‌ప్రింట్స్ వేగంగా విస్తరిస్తోందన్నారు.

ప్రస్తుతం 26 నగరాల్లో 190కు పైగా కేంద్రాలు ఉన్నాయన్నారు. బెంగళూరు, చెన్నైల్లో 55 పైగా కేంద్రాలు కలవన్నారు. ఇప్పటివరకు 10,000 మంది పిల్లలు, 50,000 మంది తల్లిదండ్రులు ఈ సేవలు పొందారన్నారు 7.5 మిలియన్ డాలర్ల ఫండింగ్తో నడుస్తున్న ఫుట్‌ప్రింట్స్, గేమ్స్, రీసెర్చ్ ఆధారిత విద్యా విధానాలతో బాల్య సంరక్షణలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడంపై దృష్టి పెట్టామన్నారు.

# డ్రగ్స్ కు దూరంగా ఉందాం ...

మహబూబ్ నగర్ నవంబర్ 18 (వూదయం ప్రతినిధి) దేశ పౌరులంతా కలిసి కట్టుగా డ్రగ్స్ కు దూరంగా ఉండటం ద్వారా డ్రగ్స్ రహిత దేశంగా రూపొందించడం సాధ్యమవుతుందని జిల్లా లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి %ఙ%. ఇందిరా పిలుపునిచ్చారు.మంగళవారం జయప్రకాశ్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన నషా ముక్త్ భారత్ కుషాల్ భారత్ అనే ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి ఆమె ప్రసంగించారు. డ్రగ్స్ రహిత సమాజానికి అందరం పూనుకోవాలని, డ్రగ్స్ వలన జరిగే అనర్థాలు గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అన్నారు. డ్రగ్స్ వినియోగం ద్వారా వచ్చే దుష్ఫలితాలు విద్యార్థుల జీవితాలు నాశనం చేయడంతో పాటు, వారి కుటుంబాలను సంక్షోభంలో నెట్టి వేస్తుందని తెలిపారు. డ్రగ్స్ తమతో కలిగి ఉండటం, వాటిని సరఫరా చేసిన వారికి అమ్మిన వారికి భారతీయ శిక్షాస్మృతి ప్రకారంగా జరిమానా, జైలు శిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు. ఒక సారి కేసు నమోదు అయితే విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతుందని హెచ్చరించారు. నార్కోటిక్ డ్రగ్స్, సైకోట్రోపిక్ సబ్ టెన్సెస్ చట్టం గురించి అవగాహన కలిగియుండాలని అన్నారు

విద్యార్థులు వారి తల్లితండ్రుల పట్ల గౌరవంతో మెలగాలని కుటుంబ సభ్యుల మధ్య సాన్నిహిత్యం పెంచుకోవడం ద్వారా వారి యొక్క వ్యక్తిగత సమస్యలు తెలుసుకోవచ్చని తద్వారా ఈ రుగ్మతల బారిన పడకుండా ఉండవచ్చని సూచించారు.

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల చైర్మన్ కె.ఎస్. రవి కుమార్ మాట్లాడుతూ యువతకు ప్రధాన శత్రువు మాదక ద్రవ్యాలు అని వాటికి దూరంగా ఉంటూ తమ భవిష్యత్తును కాపాడుకోవాలని కోరారు.యువతను



నిర్వీర్యం చేయడానికి విద్రోహ శక్తులు డ్రగ్స్ ను ఎరగా చేస్తున్నారని వాటి పట్ల విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.

జిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖ అధికారి శ్రీమతి జరీనా మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజానికి దూరంగా ఉంటామని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమములో జిల్లా పంచాయతీ అధికారి నిఖిల, %జణూూ% సైలశ్రీ, ఎక్సయిజ్ సూపరింటెంట్ సుధాకర్ %చీజజ% కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ %ూఖ% సింగ్, లెఫ్టినెంట్ కల్నల్ %ఖఖూ% మార్బుల్, జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీనివాస్, రూరల్ సి.ఐ. గాంధీనాయక్, ఎక్సైజ్ సి.ఐ .

వీరారెడ్డి, మహిళా పోలీసు స్టేషన్ సి.ఐ శ్రీనివాస్, సంకల్ప సంస్థకు చెందిన తిరుపతిరావ్, కళాశాల ప్రిన్సిపాల్ డా. %ూ%. కృష్ణమూర్తి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డా %ఎజు% చంద్రశేఖర్, కలశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

(డ్రగ్స్, మానవ అక్రమ రవాణా నిర్మూలనపై విద్యార్థులు, యువతతో ప్రతిజ్ఞ చేయించారు.)

# ధర్మపురిలో పాఠశాలలను ఆకస్మిక తనిఖీ రాష్ట్ర స్థాయి పరిశీలకులు



ధర్మపురి, నవంబర్18(వుదయం విలేకరి):ధర్మపురి మండలంలోని పాఠశా లలను మంగళవారం రాష్ట్ర స్థాయి పరిశీలకులు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. స్పెషల్ క్యాంపె యిన్ 5.0 లో భాగంగా రాష్ట్ర పరిశీలకులు కే.సులోచన, అసిస్టెంట్ డైరెక్టర్ మోడల్ స్కూల్స్ శైలజ,అసిస్టెంట్ డైరెక్టర్, విద్యాశాఖ ధర్మపురి మండలం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, తిమ్మాపూర్ జిల్లా పరిషత్ పాఠశాల, తిమ్మాపూర్ ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పారిశు ద్ధ్యం,రక్షణ,స్క్రాప్ తొలగింపు, మధ్యాహ్న భోజనం,కిచెన్ గార్డెన్ లతో పాటు వివిధ పాఠశాల రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరుచుకోవాలని, చదువును ఎప్పుడు ఆపకూడదని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సీతలక్ష్మి, జిల్లా సెక్టోరియల్ అధికారి మహే ష్,ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండ్యాల మహేందర్, తిమ్మాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రావు,తిమ్మాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కళావతి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలలో పాల్గొన్న అదనపు కలెక్టర్






గద్వాల నవంబర్ 18 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా మంగళవారం గద్వాల తేరు మైదానం నుంచి పట్టణ ప్రధాన వీధుల మీదుగా నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో ఐక్యత పాదయాత్ర యూనిటీ మార్చ్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ నర్సింగరావు జ్యోతి ప్రజ్వలన చేసి పాదయాత్రకు ప్రారంభం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ పటేల్ దేశ సమైక్యతకు చేసిన సేవలను స్మరించుకున్నారు. దేశంలోని 565 సంస్థానాల విలీనంలో పటేల్ చూపిన చాకచక్యం దేశ ఐక్యతకు పునాది అని పేర్కొన్నారు. విద్యార్థులు ఆయన జీవిత చరిత్ర చదివి స్ఫూర్తి పొందాలని సూచించారు.పలువురు పాఠశాలల ' విద్యార్థులు జాతీయ జెండాలు పట్టుకుని దేశభక్తి నినాదాలతో పాదయాత్రలో పాల్గొన్నారు. సాంస్కృతిక బృందం దేశభక్తి గీతాలతో ఆకట్టుకుంది.

# విద్యార్థులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోండి



నారాయణపేట టౌన్ నవంబర్ 18(వుదయం ప్రతినిధి): చదువుతోపాటు విద్యార్థులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలతోపాటు దేశ విదేశ విషయాలు తెలుసు కోనేందుకు ఆస్కారం ఉంటుందని జిల్లా గ్రంథాలయ కార్యదర్శి ఎం ప్రతాప్ అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలసందర్భంగా మంగళవారం జిల్లా గ్రంథాలశాఖ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలోపట్టణంలోని పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన చిత్ర లేఖనం పోటీలలో 150మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ శిల్ప, రామ్మోహన్ సిబ్బంది రఘు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ సభను విజయవంతం చేయాలి




లక్షెట్టిపేట, నవంబర్ 18 (వుదయం ప్రతినిధి): ఈనెల 23న ఉట్నూరులో నిర్వహించనున్న ధర్మ యుద్ధం బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆదివాసి సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.మంగళవారం లక్షెట్టిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆదివాసీ బచావో లంబాడా హటావో అనే ప్రధాన నినాదంతో గత 30 సంవత్సరాల నుండి పోరాటం చేస్తున్నామన్నారు. వలస వచ్చిన లంబాలను ఎస్టీ జాబితా నుండి తొలిగించాలనే ఏకైక డిమాండ్ తో ఈ నెల నవంబర్ 23న ఉట్నూర్ కేంద్రంగా ఎంపీడీఓ గ్రౌండ్ లో ధర్మయుద్ధం పేరిట ఆదివాసిల భారీ బహిరంగసభ నిర్వహిస్తున్నట్లు అన్ని ఆదివాసీల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ తుడుం దెబ్బ మండల అధ్యక్షులు సూర్ పటేల్, మండల ఆదివాసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు మెస్రం ఛత్రు, తుడుం దెబ్బ మండల ప్రధాన కార్యదర్శి గుర్రాల శంకరయ్య, సాంస్కృతిక కార్యదర్శి బద్ది ధర్మయ్య, నాయకులు తొడప అచ్యుత్ రావు,కుర్సింగే విజయ్ కుమార్, కుర్సింగే రాము, బద్ది శ్రీనివాస్, ఆత్రం లింగా రావు తదితరులు పాల్గొన్నారు.

# 6వ జాతీయ జల అవార్డులలో మహబూబ్ నగర్ జిల్లాకు అవార్డు

## అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ విజయేందిరా బోయ



మహబూబ్ నగర్ నవంబర్ 18 (వుదయం ప్రతినిధి):జల్ సంచయ్ జన్ భాగీదారీ 1.0 విభాగంలో జాతీయ స్థాయిలో 3 వ కేటగిరి నందు మహబూబ్ నగర్ జిల్లా మూడవ స్థానంలో నిలిచింది.మంగళవారం న్యూఢిల్లీ విజ్ఞాన్ భవన్ లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరైన కార్యక్రమంలో కేంద్ర జల శక్తి మంత్రి సి.ఆర్.పాటిల్ చేతుల మీదుగా మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,డి.ఆర్.డి.ఓ నర్సింహులు పురస్కారం లు అవార్డు,25 లక్షల నగదు బహుమతి అందుకున్నారు.దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం జలశక్తి అభి యాన్ కింద చేపట్టిన జల్ సంచయ్– జల్ భాగీదారీ (జేవిస్బీ) పథకం 2024– 25 సంవత్సరం లో డీఆర్డీఓ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం ద్వారా జల సంరక్షణ పనులు చేపట్టారు.జల సంరక్షణ కోసం చేపట్టిన ఈ పనుల్లో అత్యధి కంగా పనులు చేసినందుకు గాను మహబూబ్ నగర్ జిల్లాకు కేంద్ర ప్రభుత్వం అవార్డు ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు ఈ పథకం కింద జిల్లాలోని 16 మండలాల పరిధిలో 19,439 పనులు చేపట్టారు. ఇందులో గృహాల్లో మ్యాజిక్ ఇంకుడు గుం తలు, కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, పత్తి చేలలో కుంటలు, ఎంఐ ట్యాంకులు, చెరు వుల పూడికతీత, ఊట కుంటలు, చెక్ డ్యాంలు, గుట్టల వద్ద కందకాలు, వరద కట్టలు, బోర్వెల్ రీచార్జి, స్ట్రక్చర్లు, రూఫ్ వాటర్ ఇంకుడు గుంతలను నిర్మించి నీటి సంరక్షణ చేయడం ద్వారా భూగర్భ జలాలు పెంపునకు చర్యలు చేపట్టింది. ఆయా వివరాలను జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఎప్పటికప్పుడు జల్ సంచయ్– జల్ భాగీదారి పోర్టల్లో నమోదు చేసి అవార్డు వచ్చేందుకు దోహదపడింది.జిల్లాకు జల సంచాయ్ జన్ భాగీ దారీ పురస్కారం లభించడం పట్ల కలెక్టర్ విజయేందిర బోయి హర్షం వ్యక్తం చేశారు.ప్రజా ప్రతినిధులు,అధికారులు,క్షేత్ర స్థాయి సిబ్బంది సమిష్టి కృషితో,విలువైన ప్రజల భాగస్వామ్యంతో ఈ పురస్కారం లభించిందని అన్నారు. జిల్లాకు పురస్కారం రావడానికి కృషిచేసిన అధికారులు,ప్రజలు సహకారం, అందించిన ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.జిల్లాకు పురస్కారం లభించడం పట్ల స్థానిక సంస్థల,అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,అధికారులు,ప్రజా ప్రతినిధులు శుభాంక్షలు తెలిపారు.

# పేదల ఇంట్లో అంతులేని దుఃఖం

కార్వాన్, సౌదీ బస్సు ప్రమాదంలో టప్పాచబుత్ర ఠాణా పరిధిలోని జిర్రా నటరాజ్‌నగర్‌కు చెందిన కార్పెంటర్ అబ్దుల్ ఖదీర్, భార్య గౌసియాబేగం, మామ మహ్మద్ మౌలానా మృత్యువాత పడ్డారు. ఖదీర్ కుమారుడు అబ్దుల్ షోయబ్ గాయాలతో ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. వీరి ఇంటిపక్కనే ఉండే మహ్మద్ అలీ, అతని భార్య షాహెనాజ్‌బేగం సైతం ప్రమాదంలో చనిపోయారు. రెండు కుటుంబాలను మంత్రి అజారుద్దీన్‌తోపాటు మాజీ మంత్రి షబ్బీర్ అలీ పరామర్శించారు. అబ్దుల్ ఖదీర్ పెద్ద కుమారుడు సమీర్, అతడి భార్య ఆయేషా తబుస్సుంలు కూడా ఈ నెల 9న సౌదీ అరేబియాకు వెళ్లాల్సి ఉంది. టికెట్లు అందకపోవటంతో 13న వెళ్లారు. ప్రస్తుతం వీరు అక్కడే ఉన్నట్లు సమాచారం. టికెట్లు అందకపోవటంతో వీరు ప్రమాదం నుంచి బయటపడ్డారని బంధుమిత్రులు పేర్కొన్నారు. గుడిమల్కాపూర్ పరిధిలో... గుడిమల్కాపూర్ ఠాణా పరిధిలోని మొఘల్‌నగర్ నుంచి వెళ్లిన ఇర్ఫాన్ అహ్మద్, అతని భార్య హుమేరా నజ్‌నీన్, తల్లి సబిహా సుల్తానా, ఇర్ఫాన్ అహ్మద్ పిల్లలు ఇజాన్, హమ్దాన్‌లను ప్రమాదంలో మృత్యువు కబళించింది. కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్, కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.

# 42శాతం వాటా తేల్చేవరకు బీసీ జేఏసీ ఉద్యమం ఆగదు

## -బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష




పెద్దపల్లి,నవంబర్18:(వుదయం ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్రంలో బీసీలందరికీ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు సాధించుకోవాలనే బలమైన సంకల్పంతో బీసీ జేఏసీని ఏర్పాటు చేసుకున్నామని,ఇందులో భాగంగానే పెద్దపల్లి జిల్లా చైర్మన్‌గా తనకు బాధ్యతలు అప్పగించారని బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష తెలిపారు.పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ కమిటీ నిర్మాణ సమావేశాన్ని మంగళవారం జిల్లా కేంద్రంలోని మూన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు పార్టీల వారీగా ఇస్తామని మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేసిన ప్రకటనను ఆమె తీవ్రంగా విమర్శించారు.గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పార్టీ గుర్తులు ఉండవని, అలాంటప్పుడు రిజర్వేషన్లు ఎలా అమలు చేస్తారని ఆమె ప్రశ్నించారు.ఇప్పటికే ఉన్న 27 శాతం రిజర్వేషన్ కూడా సరిగా అమలు కాకపోవడానికి కోర్టు తీర్పులే కారణమని, సుప్రీంకోర్టు,హైకోర్టులు,ఐఐటీలలో ఓసీ వర్గానికే ఆధిపత్యం ఉందని,వారు తమకు నచ్చినట్టుగా తీర్పులిస్తున్నారని మండిపడ్డారు.బీసీ రిజర్వేషన్ల కోసం దశాబ్దాలుగా పోరాటం చేస్తున్నా న్యాయం జరగడం లేదని,కానీ ఎవరూ అడగకుండానే ఓసీ వర్గానికి10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఎలా ఇచ్చారని నిలదీశారు. ఆర్.కృష్ణయ్య,జాజుల శ్రీనివాస్ వంటి నాయకులు చేసిన సుదీర్ఘ పోరాటాన్ని గుర్తుచేస్తూ,గతంలో తమకు మద్దతు ఇస్తామని చెప్పి ఇప్పుడు మౌనంగా ఉన్న అన్ని రాజకీయ పార్టీలను ప్రశ్నించారు.ఈ అంశాన్ని షెడ్యూల్ 9లో పెట్టడానికి ఎందుకు ప్రయత్నించడం లేదని నిలదీసిన ఆమె, రానున్న రోజుల్లో ఈ ఉద్యమం మరింత బలపడుతుందని,తమ 42 శాతం వాటా వచ్చేంత వరకు పోరాటం ఆపేది లేదని అన్ని పార్టీలను హెచ్చరించారు.ఈ సమావేశంలో బీసీ జేఏసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి శంకర్,జిల్లా వైస్ చైర్మన్ కొండి సతీష్,జిల్లా కన్వీనర్ సలేంద్ర కొమరయ్య యాదవ్,మంద భాస్కర్ యాదవ్,మీడియా ఇన్చార్జిగా అబ్దుల్ మాలిక్,బీసీ నాయకులు నోమూరి శ్రీధర్, బొడ్డుపల్లి లక్ష్మణ్,యుగేందర్,నార్ల అంజయ్య,గొల్లపల్లి రాజమల్లు,బొంకూరి ఐలయ్య,ఏ.అరుణ,శారద,రవీందర్, తమ్ముడబోయిన రాజ్ కుమార్ యాదవ్,కందుల సదాశివ్,అలువాల రాజేందర్,బోడగుంట సుభాష్,బొంగోని సదయ్య గౌడ్,కన్నం రమేష్,మహేష్,సురేష్ తోపాటు తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఐక్యతకు ప్రాధాన్యం

కరీంనగర్ నవంబర్18(వుదయం ప్రతినిధి)తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల ఐక్యతకు ప్రాధాన్యం ఇస్తామని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం కరీంనగర్ సప్తగిరి కాలనీ ఎస్సారార్ ఫంక్షన్ హాల్ లో డబ్ల్యూజేఐ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జర్నలిస్టుల సమస్యల సాధనే లక్ష్యంగా డబ్ల్యూజేఐ పని చేస్తుందన్నారు. జాతీయ స్థాయిలో 17 రాష్ట్రాలలో కార్యకలపాలు కొనసాగిస్తున్న డబ్ల్యూజేఐ తెలంగాణలో బలమైన శక్తిగా రూపుదిద్దుకుంటోందన్నారు. క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న జర్నలిస్టుల సంక్షేమం కోసం సంఘం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నదని రావికంటి శ్రీనివాస్ వెల్లడించారు. కొన్ని యాజమాన్యాలు జర్నలిస్టులకు వేతనాలు ఇవ్వడం లేదన్న విషయంపై లేబర్ కమిషన్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఓ వైపున యూనియన్ నిర్మాణం కోసం కృషి చేస్తూనే మరో వైపున జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఉద్యమాలు చేస్తున్న ఘనత డబ్ల్యూజేఐకే దక్కిందని రావికంటి శ్రీనివాస్ వివరించారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరు కరుణాకర్, అనిల్ దేశాయ్, కార్యదర్శి శివనాధుని ప్రమోద్ కుమార్, కార్యవర్గ సభ్యుడు టి.సత్యనారాయణ పాల్గొన్నారు. బి ఎం ఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణ కరీంనగర్ జిల్లా శాఖ నూతన కార్యవర్గం ఆదివారం ఏర్పాటయింది. స్థానిక సప్తగిరి కాలనీలోని ఎస్ ఆర్ ఆర్ బాంకెట్ హాలులో జరిగిన సమావేశంలో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దారం జగన్నాథరెడ్డి(భారత శక్తి), ఉపాధ్యక్షులుగా మొగురం రమేష్, (తెలంగాణ తేజ ఎడిటర్) నర్సరీ కేదారి,(ప్రజాస్థానం దినపత్రిక) ప్రధాన కార్యదర్శిగా గుడాల శ్రీనివాస్ (దిశ), మహిళ కార్యదర్శులుగా వేముల సుమ (బతుకమ్మ టీవీ) లావణ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా రవీందర్ ( ప్రజాసాక్షి), జి రమేష్ (బీఆర్ కె న్యూస్), సంయుక్త కార్యదర్శులుగా కీసర సదానంద్ (మన తెలంగాణ), డి ఎస్ ప్రసాద్ (ఎడిటర్ తెలంగాణ న్యూస్) బూర్ల వెంకటేష్ (ప్రజాసాక్షి) కోశాధికారిగా చిటుమల్ల మహేందర్
కార్యవర్గ సభ్యులుగా కృష్ణ హరి (తెలుగు ప్రభ) ఏనుగు శ్రీనివాసరెడ్డి, జి రామకృష్ణ (విజయక్రాంతి), కంది శ్రీనివాసరెడ్డి (వార్త), పి సంతోష్ గౌడ్ (ఆంధ్రప్రభ), జాలి నరేష్, కస్తూరి ప్రభాకర్ (డెస్క్), ఆకుల సంజీవరావు, గంగం రాజు (వుదయం), కే రవీంద్ర చారి (జనత), ఎండి రహీముద్దీన్ (స్కై లైన్), సిహెచ్ వెంకటేష్ (నవ జ్యోతి), కే కుమార్ (జనం న్యూస్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.




# శాంతి భద్రతల పరిరక్షణే ప్రథమ ప్రాధాన్యం

**నృసింహుని సేవలో నూతన ఎస్సై**

**ధర్మపురి నూతన ఎస్సైగా భాద్యతలు స్వీకరించిన జి.మహేష్**



ధర్మపురి, నవంబర్ 18:(వుదయం విలేకరి): శాంతి భద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాల నిరోధించడం తమ మొదటి ప్రాధాన్యత అని నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో భీమ్ గల్ లో మొదటి ఎస్సై గా విధులు నిర్వహించి ధర్మపురి నూతన ఎస్సై 1 గా బదిలీ పై వచ్చిన జి.మహేష్ అన్నారు.మంగళవారం బాధ్యతల స్వీకరణ కు ముందుగా ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రధాన,అనుబంధ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.తదుపరి అర్చకు లు ఎస్సై కి దేవస్థానం పక్షాన స్వామి వారి శేష వస్త్ర తీర్థ ప్రసాదాలు అందజేశారు.

**పోలీస్ స్టేషన్ లో భాద్యతల స్వీకరణ**

ధర్మపురి నూతన ఎస్సై 1 గా జి. మహేష్ మంగళవారం పోలీస్ స్టేషన్ లో భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాచీన పుణ్య క్షేత్రం ధర్మపురి లో విధులు నిర్వహించ డం ఆనందంగా ఉ ందని,శాంతి భద్రతల పరిరక్షణ,అసాంఘీక కార్యకలాపాలు,జూదం వంటి కార్యకలాపాల నిరోధానికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు.

# బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత

**కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి**



కరీంనగర్,నవంబర్18(వుదయం ప్రతినిధి) బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.బాల్య వివాహం గురించిన సమాచారం అందించి వివాహం జరగకుండా చూసిన జమ్మికుంట మండలం పాపక్కపల్లి పంచాయతీ కార్యదర్శి నరేందర్ రెడ్డిని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సన్మానించారు. అదేవిధంగా కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడు గ్రామంలో బాల్య వివాహం గురించి తెలిసి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించినప్పటికీ మరల వివాహం చేసేందుకు ప్రయత్నించడంతో ఐసిడిఎస్ సూపర్వైజర్ నిర్మల అధికారులకు ఫిర్యాదు చేశారు. బాల్య వివాహం నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని కోర్టు నుండి ఉత్తర్వులు జారీ అయ్యేలా చూశారు.వీరిద్దరిని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వ సిబ్బంది, అధికారులపై ఉందని అన్నారు. కౌన్సిలింగ్ ఇచ్చినప్పటికీ బాల్య వివాహాలు చేసేందుకు ప్రయత్నిస్తే సిడిపిఓ, సూపర్వైజర్, తహసిల్దార్, పంచాయతీ కార్యదర్శులు సంయుక్తంగా కేసు నమోదుకు ఫిర్యాదు చేయాలని అన్నారు. బాల్య వివాహాలకు సంబంధించిన సమాచారం ఎవరైనా 1098 హెల్ప్ లైన్ కు తెలియజేయాలని ఈ సందర్భంగా సూచించారు.

# అయ్యప్ప స్వామి ఆలయంలో ఘనంగా ఐదవ రోజు మహా అన్నదాన కార్యక్రమం.

***అయ్యప్ప స్వామి దేవాలయానికి 108 కుర్చీలు బహుకరించిన యం బాబురావు.***



నర్సంపేట ,నవంబర్ 18 (వుదయం ప్రతినిధి): వరంగల్ నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మశాస్తా అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా అన్నదాన కార్యక్రమం 25 వ మండల పూజల వేడుకల్లో భాగంగా మంగళవారం నాటికి ఐదో రోజుకు చేరుకున్నది. అన్న ప్రసాద దాతలుగా ట్రస్ట్ సభ్యుడు ప్రముఖ వ్యాపారి రూప ఇండస్ట్రీస్ యజమాని చకిలం శారద కృష్ణమూర్తి గుప్త, బిర్రు రాజేశ్వరి సునీల్ కుమార్, దాసరి పద్మ జయేందర్ రెడ్డి దంపతులు పాల్గొన్నారని దేవాలయ ట్రస్ట చైర్మన్ సింగిరికొండ మాధవశంకర్ గుప్తా, అధ్యక్షుడు సైపా సురేష్ గుప్తా తెలియజేశారు. చకిలం శారద కృష్ణమూర్తి దంపతులు ఆలయానికి 11 లక్షల రూపాయలు బహుకరించిన స్థల దాతలు, నర్సంపేట మండలంలో రెవెన్యూ శాఖలో ఉ ద్యోగిగా పనులు నిర్వహిస్తున్న బిర్రు రాజేశ్వరి సునీల్ కుమార్ గత పది సంవత్సరాలుగా దేవాలయంలో జరుగుతున్న మహా అన్నదాన కార్యక్రమంలో అన్నదాతలుగా ఉంటున్నారని అయ్యప్ప దేవాలయ ట్రస్ట్ కమిటీ పేర్కొంటూ వారిరువురిని సన్మానించారు.

దేవాలయానికి 108 కుర్చీలను నర్సంపేట పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి, అయ్యప్ప దేవాలయ గురుస్వామి మిడుదొడ్డి బాబురావు 25 వేల రూపాయల విలువ చేసే 108 కుర్చీల బహుకరణ చేసినట్లు ఆలయ కమిటీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా, కమిటీ సభ్యులు, ఆలయ పూజారులు దేవేశ్ మిశ్రా వారి బృందం, గురు స్వాములు, అయ్యప్ప మాలదారులు భక్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డ్రగ్స్ నిరోధకంపై సామూహిక ప్రతిజ్ఞ.

**ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్.**



నర్సంపేట ,నవంబర్ 18 (వుదయం ప్రతినిధి): ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేటలో తెలంగాణ ప్రభుత్వం ఉన్నత విద్యాశాఖ ఆదేశాల ప్రకారం నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా డ్రగ్స్ నిర్మూలన పై సామూహిక ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ భారతదేశాన్ని మాదకద్రవ్యాల వినియోగం నుండి విముక్తి చేసే లక్ష్యంతో భారత ప్రభుత్వం చేపట్టిన ఒక జాతీయ కార్యక్రమం గత 5సంవత్సరాలుగా కొనసాగుతుందని మాదకద్రవ్యాల దుర్వినియోగం వల్ల కలిగే తీవ్రమైన సామాజిక, మానసిక మరియు శారీరక సమస్యలపై ప్రజలకు, ముఖ్యంగా యువతకు మరియు మహిళలకు అవగాహన కల్పించడం జరుగుతుందని విద్యార్థులందరూ మాదక ద్రవ్యాల పై అవగాహన కలిగి ఉండి వాటికి దూరంగా ఉండాలని, తెలియక ఎవరైనా బానిస అయితే మాదకద్రవ్యాల నివారణ, చికిత్స మరియు పునరావాసం గురించి వారికి తెలియజేస్తూ మాదకద్రవ్యాలకు బానిసలైన వ్యక్తుల పట్ల సమాజంలో ఉన్న వివక్ష మరియు కళంకాన్ని తగ్గించి, వారిని తిరిగి సమాజంలోకి సజావుగా కలిసేలా ప్రోత్సహించడం ప్రాథమిక కౌన్సెలింగ్ మరియు తక్షణ సేవలకుహౌ14446హౌనంబర్‌కు సంప్రదించవచ్చు అని పేర్కొన్నారు.మాదకద్రవ్యాల దుర్వినియోగ సమస్యను సమర్థవంతంగా పరిష్కరించడానికి మరియు ఆరోగ్యకరమైన, మాదకద్రవ్యాలు లేని భారతదేశాన్ని నిర్మించడానికి మీ వంతు కృషి చేయాలని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.రాంబాబు విద్యార్థుల చేత డ్రగ్స్ నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ డి. సంధ్య ఎన్ సి సి కేర్ టేకర్ రాజీరు తో పాటు అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటరీలు, ఎన్సిసి క్యాండిడేట్స్ పాల్గొన్నారు.

# మక్తల్ లో సివిల్ కోర్టు భవనాన్ని త్వరితగతిన పూర్తి చేయండి

**హైకోర్టు జడ్జికి పేట బార్ అసోసియేషన్ వినతి**



మక్తల్ ,నవంబర్ 18 (వుదయం ప్రతినిధి):మక్తల్ లో పునరుద్ధరించబడిన సివిల్ జడ్జి కోర్ట్ భవన ప్రారంభో త్సవానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని నారాయణపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హై కోర్టు పోర్ట్ పోలియో జడ్జి జే.అనీల్ కుమార్ ను కలిసి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది నాగురావు నామాజీ ,బార్ అససియేషన్ అద్యక్షుడు దామోదర్ గౌడ్ ,ఉపాధ్యక్షుడు నందు నామాజీ,ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి,మక్తల్ పట్టణానికి చెందిన న్యాయవాదులు మల్లికార్జున్, నారాయణ,కుర్మన్న గౌడ్ ,దత్తాత్రేయ, ఆనంద్, సురేందర్, రామమోహన్, మోహన్ యాదవ్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తావి



మరికల్ నవంబర్ 18 ( వుదయం ప్రతినిధి) మరికల్ మండల పరిధిలోని పల్లె గడ్డ గ్రామంలో మంగళవారం ప్రీమియర్ క్రికెట్ టోర్నమెంట్ ని ప్రారంభించిన మరికల్ ఎస్సై రాము మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు సూర్య మోహన్ రెడ్డి ఆటల వల్ల పిల్లలకు మానసిక ఉ ల్లాసం కలిగిస్తుందని ప్రతి ఒక్కరు ఆటలు ఆడాలని మరియు ఆటల నుంచి ఆరోగ్యంగా ఉ ంటారని ఆయన అన్నారు విద్యార్థులు వాళ్ళ ప్రతిభను కనబడుచుకోవాలని ఆట పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తామని ఆయన అన్నారు ప్రతి ఒక్కరు ప్రతిరోజు ఆటో ఆడాలని ఆటలు ఆడడంవల్ల ఆరోగ్యంగా ఉంటారని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఎద్దులు లేక పొలాన్ని దున్నుతున్న అన్నదమ్ములు




మరికల్ నవంబర్ 18 ( వుదయం ప్రతినిధి ) మరికల్ మండల కేంద్ర పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామంలో మంగళవారం పేద రైతు తన వ్యవసాయ భూమిని ఎద్దులు లేక అంజనేయులు అనే రైతు మరియు వాళ్ళ తమ్ముడు ఇద్దరు కలిసి భూమిని దున్నుతూ ఉన్నారు మరియు పేదరికానికి ఎద్దులుగొనే పరిస్థితులు లేక తమ పొలాన్ని మనుషుల ద్వారానే సాగు చేస్తున్న తున్నారు వెంటనే స్పందించి దాతలు ముందుకు వచ్చి సాగు చేయడానికి ఎద్దులు ఇప్పించగలరని వారు కోరుతున్నారు

# పత్రికలు, చానళ్లు జర్నలిజం విలువలు కాపాడాలి

***"ది ప్రెస్ క్లబ్ సూర్యాపేట" నూతన కమిటీకి అభినందనలు***

***మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి***


ది ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రావు ను సన్మానించిన మార్కెట్ చైర్మన్

సూర్యాపేట, నవంబర్ 18 (వుదయం జిల్లా ప్రతినిధి) : మీడియా రంగంలో నానాటికి సంభవిస్తున్న ఆధునిక నూతన టెక్నాలజీని అందిపుచ్చుకొని పత్రికలు, చానళ్లు జర్నలిజం విలువలు పెంపొందించాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ఆకాంక్షించారు. ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన ది ప్రెస్ క్లబ్ సూర్యాపేట నూతన కమిటీ సభ్యులు మంగళవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ది ప్రెస్ క్లబ్ సూర్యాపేట నూతన కమిటీకి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వచనాలు అందించిన సందర్భంగా వేణారెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఏర్పడ్డ ప్రెస్ క్లబ్ కు సహాయసహకారాలు అందిస్తానన్నారు. తమ రేటింగ్ ల కొరకు వాస్తవ సమాచారాన్ని అవాస్తవాలుగా వక్రీకరించవద్దని, నిజాలను నిష్పక్షపాతంగా మీడియాలో ప్రతిబింబించేలా వార్తలు రాయాలని, ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తేవాలని చెప్పారు. మీడియా రంగంలో వస్తున్న నూతన వరవడి ప్రకారం జర్నలిస్టులు కూడా ఎప్పటికప్పుడు అప్డేట్ కావాలని సూచించారు. ది ప్రెస్ క్లబ్ సూర్యాపేట అధ్యక్షులు నాయిని శ్రీనివాసరావు ను సన్మానించారు. నూతన కమిటీ లో పదవులు పొందినవారు ఎల్లప్పుడూ తమకు అందించిన బాధ్యతలను చక్కగా నిర్వర్తించాలని, జర్నలిస్టుల సంక్షేమ అభివృద్ధి కోసం కృషి చేయాలని అభిలాషించారు.

# మదకద్రవ్యాల నిరోధానికి కృషి
# జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



నారాయణపేట నవంబర్ 18 (వుదయం ప్రతినిధి) : మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం జిల్లా సంక్షేమ శాఖ ఆద్వర్యంలో మంగళవారం నారాయణపేట లోని ఎస్.ఆర్ గార్డెన్ లో జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్,ట్రైన్ ఏ కలెక్టర్ ప్రణయ్ కుమార్ సమక్షంలో అధికారులు, ఉద్యోగులు , విద్యార్థులు అందరూ కలసి మాదకద్రవ్యాల నిరోధక సామూహిక ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ ఏ ఒక్కరు కూడా డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వారు సూచించారు. గంజాయి తోపాటు ఇతర మత్తు పదార్థాలు అమ్మిన కొనుగోలు చేసిన అక్రమ రవాణా చేసిన ఆ వ్యక్తులకు సంబంధించిన సమాచారాన్ని అధికారులకు తెలియజేయాలని డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు తెలిపారు. ప్రతి ఒక్కరూ డ్రగ్స్ రహిత జీవనశైలిని అలవర్చుకోవాలన్నారు. క్రమశిక్షణతో కూడిన జీవనశైలి ఉన్నప్పుడే దూర అల్వాట్లకు దూరంగా ఉంటామని తెలిపారు. ఎవరైనా మాదకద్రవ్యాలు కానీ సిగరెట్ మద్యం లాంటివి ఆఫర్ చేసిన వాటిని నిరోధించాలని అది క్రమశిక్షణ ఉంటేనే వస్తుందని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రతిరోజు ఉదయం 5 గంటలకు నిద్రలేచి కాల కృత్యాలు తీర్చుకునే అలవాటు చేసుకోవాలన్నారు. నషా ముక్తభారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు ప్రతిజ్ఞ చేయాలని తెలిపారు. అనంతరం అధికారులు యువకులు విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, డిఎంహెచ్వో జయ చంద్ర మోహన్ డి.పి.ఆర్.ఓ.రషీద్ పలు విభాగాల ఉద్యోగులు టీచర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పోగమంచుతో జాగ్రత్త... వాహనాలు నెమ్మదిగా
# నడపండి సురక్షితంగా గమ్యస్థానం చేరండి

**జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**





నారాయణపేట నవంబర్ 18 (వుదయం ప్రతినిధి) : వాతావరణంలో పొగమంచు తీవ్రత పెరగటంతో వీలైనంత వరకు వాహనదారులు రాత్రి, తెల్లవారుజామున ప్రయాణాలు చేయద్దని, అత్యవసరమైనచో వాహనాలను నెమ్మదిగా, సురక్షితంగా నడిపి తమ గమ్యస్థానాలకు చేరాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ప్రజలకు ఒక ప్రకటనలో తెలిపారు.వాతావరణంలో పొగమంచు తీవ్రత పెరగడం కారణంగా జరిగిన రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో జిల్లా ప్రజలు రాత్రి, తెల్లవారుజామున దట్టమైన పొగమంచు కారణంగా రహదారులపై ఎదురుగా వచ్చే వాహనాలు, పాదాచారులను గుర్తించడం, వీక్షించే సామర్థ్యం తక్కువగా ఉంటుందన్నారు. ఈ సమయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశాలు ఉన్నందున, ప్రజలు అత్యవసరమైతే తప్ప ఈ సమయాల్లో ప్రయాణాలను మానుకోవాలని ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.పొగమంచు ఎక్కువగా ఉండే సమయంలో వాహనాలు నడుపుతున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఎస్పీ సూచించారు. వాహనాలను వేగంగా నడపొద్దని, వాహనదారులు శ్రద్ధతో, నిదానంగా ప్రయాణించాలి. తక్కువ వీక్షించే సామర్థ్యం కారణంగా ఇతర వాహనాలు, పాదచారులు, మలుపులు, రోడ్డు విభాగాలు సరిగా కనిపించక ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున, హెడ్‌లైట్లను లో బీమ్‌లో ఉంచి, ఫాగ్ లైట్లను వాడాలని సూచించారు. అత్యవసర సమయాల్లో ప్రయాణం తప్పనిసరి అయితే వాహనాల స్థితిని ముందుగానే తనిఖీ చేసుకోవంతో పాటు ముఖ్యంగా బ్రేకులు, లైట్లు, టైర్లు సరిగా ఉన్నాయో లేదో సరి చూసుకోవాలని. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం, ఆకస్మికంగా ఓవర్‌టేక్ చేయడం, ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించడం, మద్యం సేవించి వాహనాలు నడపరాదు వంటి ప్రమాదకరమైన చర్యలకు పాల్పడవద్దని. పోలీసుల సూచనలతో పాటు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ వాహనదారులు వారి గమ్యస్థానాలకు క్షేమంగా చేరుకోవడమే ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ వెల్లడించారు.

# మక్తల్ లో సివిల్ కోర్టు భవనాన్ని
# త్వరితగతిన పూర్తి చేయండి

**హైకోర్టు జడ్జికి పేట బార్ అసోసియేషన్ వినతి**



మక్తల్ నవంబర్ 18 (వుదయం ప్రతినిధి) : మక్తల్ లో పునరుద్దరించబడిన సివిల్ జడ్జి కోర్ట్ భవన ప్రారంభో త్సవానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని నారాయణపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హై కోర్టు పోర్ట్ పోలియో జడ్జి జే.అనీల్ కుమార్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది నాగురావు నామాజీ ,బార్ అససియేషన్ అద్యక్షుడు దామోదర్ గౌడ్ ,ఉపాధ్యక్షుడు నందు నామాజీ,ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి,మక్తల్ పట్టణానికి చెందిన న్యాయవాదులు మల్లికార్జున్, నారాయణ,కుర్మన్న గౌడ్ ,దత్తాత్రేయ, ఆనంద్, సురేందర్, రామమోహన్, మోహన్ యాదవ్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనపై
# అవగాహన సదస్సు




దమ్మపేట, నవంబర్ 18 (వుదయం ప్రతినిధి) : నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా దమ్మపేట ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని టీ జి ఎస్ డబ్ల్యు ఆర్ ఎస్,ప్రభుత్వ జూనియర్ కళాశాల దమ్మపేట మరియు టి జి టి డబ్ల్యు ఆర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల మందలపల్లి మరియు మందలపల్లి ప్రభుత్వ పాఠశాలలో మాదక ద్రవ్యాల నిర్మూలన పై అవగాహన మరియు డ్రగ్స్ రహిత సమాజం నిర్మాణం కొరకు ప్రతిజ్ఞ కార్యక్రమాలను ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి కే. హేమసత్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమానికి సూపర్వైజర్లు, శ్రీదేవి, సాలమ్మ, మేరీ నిర్మల, కళాశాల మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు,అధ్యాపకులు, పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ వీరేంద్ర, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు విద్యను దూరం చేస్తున్నారు.
# పాఠశాలలో గదులు,ఉపాధ్యాయుల కొరతతో తీవ్ర ఇబ్బందులు.

**సరైన వసతులు లేక విద్యార్థులకు ఆటంకాలు.**
**నందిన్నె పీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిస్థితి ఘోరం.**
**పాఠశాల సమస్యలను వెంటనే పరిష్కరించాలి.**
**నందిన్నె జెడ్పి ఉన్నత పాఠశాలను సందర్శించిన నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్**






గద్వాల నవంబర్ 18 (వుదయం ప్రతినిధి)గద్వాల నియోజకవర్గంలోని నడిగడ్డ ప్రాంతంలో పేద విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, వెంటనే అధికారులు స్పందించి మెరుగైన విద్యను అందించడం కోసం ఉపాధ్యాయుల నియమించాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. నందిన్నె పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నాయకులతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నెలకొన్న మౌలిక వసతులు, గదుల కొరత ఇతర సమస్యలను పరిశీలించి విద్యార్థులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి వంట ఏజెన్సీ వారి సమస్యలపై ఆరా తీశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్ర తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం విద్యను పేద విద్యార్థులకు అందనీయకుండా ఉపాధ్యాయులను నియమించడంలో నిర్లక్ష్యం చేస్తూ విద్య,వైద్యం,అభివృద్ధి, సంక్షేమ పథకాల్లో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. విద్య వ్యవస్థపై పాలకులు ఎలాంటి దృష్టి పెట్టకుండా, కేవలం వారి స్వలాభాల కోసం అధికారాన్ని శాసించారే తప్పా ఈ నడిగడ్డ ప్రాంతంలో అభివృద్ధిపై దృష్టి పెట్టడం లేదని ధ్వజమెత్తారు.

పాఠశాలలో గదుల కొరతతో తీవ్ర ఆటంకాలు ఎదురవుతున్నాయని, ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని వెంటనే ఉన్నత అధికారులు స్పందించి ఉపాధ్యాయుల కొరతను తీర్చాలని డిమాండ్ చేశారు ఒకటి నుండి పదవ తరగతి వరకు విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఇలాంటి మౌలిక వసతులు లేక తీరా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పాఠశాలలో తాగునీటి సమస్య తలెత్తడంతో విద్యార్థుల పరిస్థితి ఆగమగోచంగా మారిందన్నారు. గదుల కొరత ఏర్పడడంతో టేబుల్,బెంచీలు, బయటనే దర్శనమిస్తున్నాయని, వసతులు ఉన్నా సౌకర్యాలు లేక పాఠశాలలో విద్యార్థుల చదువుకు అనేక రకాలుగా సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. త్వరలో విద్యార్థులకు పరీక్షలు రాసి సమయం దగ్గరలోనే ఉందని, దీంతో సబ్జెక్టుల వారిగా ఉపాధ్యాయులు లేక చదువుల వెనుకబాటుతనానికి గురవుతున్నారని మండిపడ్డారు. విద్యాహక్కు చట్టం ప్రకారం 20 మంది ఉపాధ్యాయులు నియమించాల్సి ఉండగా కేవలం 11 మంది ఉపాధ్యాయులు మాత్రమే విద్య బోధన చేస్తున్నారని మిగతా ఉపాధ్యాలను కూడా త్వరలోనే పాఠశాలకు నియమించేందుకు అధికారులు చర్యలు తీసుకొని పాఠశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా నాయకులు వెంకట్రాములు, జమ్మన్న, మండల నాయకులు సుభాష్,వన్నప్ప,రేనప్ప, మునెప్ప,రమేష్ గ్రామ నాయకులు కళ్ళ%శీ% వీరన్న,ట్రాక్టర్,వీరన్న, తిమ్మప్ప, బోర్ వెల్ వెంకటేష్, కోయ వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలను
# ప్రారంభించిన ఎమ్మెల్యే





జన్నారం, నవంబర్ 18(వుదయం విలేకరి) జన్నారం మండలంలోని పలు గ్రామాలలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాలను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రారంభించారు. మంగళవారం రోజున జన్నారం మండలంలో వర్యటించిన ఆయన పొనకల్, దేవునిగూడా, పొనకల్ దేవునిగవాడ, వెూర్రిగవాడ గ్రామాలలోని ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని నేరుగా ప్రభుత్వ కొనుగోలు సెంటర్లలోనే అమ్మాలని కొనుగోలు సెంటర్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి, ఎంపీడీవో ఉమర్ షరీఫ్, ఏఎంసీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ,వైస్ చైర్మన్ ఫస్సి ఉల్లాహ్,,పాక్స్ చైర్మన్ అల్లం రవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముజఫర్ అలీ, కార్యదర్శి వేకల మాణిక్యం,కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి రైతులు ప్రతిపక్షాల
# ఉచ్చులో పడవద్దు.

**వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల.**



దమ్మపేట, నవంబర్, 18,(వుదయం ప్రదినిధి): తెలంగాణ ప్రభుత్వంతో జిన్నింగ్ మిల్లర్స్ అసోసియేషన్ చర్చలు సఫలం అయ్యాయని, రాష్ట్రంలో తక్షణమే 83 కొనుగోలు కేంద్రాలలో పత్తి కొనుగోలుకు ఏర్పాట్లు చేశామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం, తెలంగాణ ప్రభుత్వంతో జిన్నింగ్ మిల్లర్స్ అసోసియేషన్ తో జరిపిన చర్చలు సఫలం అయ్యాయని వారి డిమాండ్లను పరిష్కరించే టందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి తుమ్మల తెలిపారు.

# జిల్లా యువత దేశ స్థాయిలో రాణించాలి
# విద్యతో పాటు కళల్లోనూ రాణించాలి

**కలలను సాకారం చేసుకునే దిశగా అడుగులు వేయండి,**
**యువతి యువకుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే జిల్లాస్థాయి యువజన ఉత్సవాలు,**
**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**




నాగర్ కర్నూల్ నవంబర్ 18(వుదయం ప్రతినిధి) :విద్యార్థులు, యువతి యువకులు చదువుతో పాటు వివిధ రకాల కళల్లోనూ రాణించాలని ప్రతి విద్యార్థి విద్యతోపాటు, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో తమ కలలతో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, పేర్కొన్నారు.నాగర్‌కర్నూల్ పట్టణంలోని సాయి గార్డెన్స్‌లో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవాలను కలెక్టర్ జ్యోతి ప్రజ్వలనం చేసి ప్రారంభించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, కళల్లోనూ రాణించి జిల్లా, రాష్ట్రం, దేశానికి మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ %ొా% ప్రతి విద్యార్థిలోనూ ఏదో ఒక రంగంలో ప్రతిభ దాగి ఉంటుందని, దాన్ని వెలికితీసి అభివృద్ధి చేస్తే భవిష్యత్తు మరింత బంగారుమయం అవుతుందన్నారు.. చదువుతో పాటు క్రీడలు, కళలు, నైపుణ్యాలు సమానంగా అభివృద్ధి కావాలని సూచించారు. జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర, జాతీయ స్థాయిలో పోటీలు చేసి రాణించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. గత సంవత్సరం జాతీయ స్థాయి పోటీల్లో మెప్పించిన కళాకారులను అభినందించారు. ఈసారి రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని అన్నారు. విద్యార్థులు తమ కలలను నిజం చేసుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు.తరువాత కలెక్టర్ నర్సింగ్ కళాశాల, పలు పాఠశాలలు నిర్వహించిన సైన్స్ ప్రదర్శనలను సందర్శించి విద్యార్థుల ఆవిష్కరణలను పరిశీలించారు. హీమోడయాలసిస్ విధానంపై విద్యార్థిని షాహిన్ ఇచ్చిన ప్రజెంటేషన్ ఆయనను ఆకట్టుకుంది. పల్లెటూరి పల్లకిలో గేయానికి విద్యార్థులు చేసిన నృత్యాలను తిలకించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి సీతారాం నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్, జిల్లా డిఎంహెచ్వోఓ డాక్టర్ రవి నాయక్, జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్ రావు, నాగర్ కర్నూల్ తహసిల్దార్ తబితా రాణి,
వివిధ పాఠశాలలు కళాశాలల చెందిన విద్యార్థిని విద్యార్థులు, యువకి యువకులు తదితరులు పాల్గొన్నారు.

# గోశాలకు పశుగ్రాసం
# అందించి గోసేవలో తరించండి

**●పశుగ్రాసం అందించడానికి దాతలు సహకరించాలి**



ధర్మపురి, నవంబర్18:(వుదయం విలేఖరి): ధర్మపురి పట్టణంలోని శ్రీ కాళీ మాత ఆలయ పూజారి సంజీవ్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోశాలకు పశుగ్రాసం అందించి దాతృత్వం చాటాలని ఆలయ పూజారి గోషాల నిర్వాహకులు సంజీవ్ స్వామి దాతలను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ కాళీ మాత ఆలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న గోశాలలో ఆవులు సంరక్షించ బడుతున్నాయని,అన్నదాతలు భక్తులు,దాతలు విరివిగా పశు గ్రాసం అందించి గో సేవలో తరించాలని గో సేవ కోటిపాపాల పరిహారంఅని అన్నారు.పశు గ్రాసం అందించే దాతలు ధర్మపురి పట్టణ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న శ్రీ కాళి మాత ఆలయంలో గాని, 9491018927 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని సూచించారు.

# బాధిత కుటుంబాలం పరామర్శించి
# ఆర్థిక సహాయం అందజేసిన ఝాన్సీ రెడ్డి..



రాయపర్తి నవంబర్ 18(వుదయం ప్రతినిధి): మండలం జయరాం తండా, సూర్య తండ, పేర్కవేడు రాయపర్తి గ్రామాలలో మృతుల కుటుంబాలు, రోడ్డు ప్రమాదంలో చికిత్సపొందినవారికుటుంబాలనుటీపీసీసీఉపాధ్యక్షురాలు ఝాన్సి రాజేందర్ రెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. వీరి వెంట వర్ధన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హామ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, మండల నాయకులు ముద్రబోయిన వెంకటేశ్వర్లు, ఎస్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రెంటాల గోవర్ధన్ రెడ్డి, మచ్చ కుమార్ స్వామి, ఉల్లెంగల యాదగిరి, గబ్బెట బాబు, ఇల్లందుల భగవన్, చిర్ర మల్లయ్య, ఆకులసురేందర్ రావు కాంచనపల్లి వంజరాణి,మల్యాల నరసింహమూర్తి మచ్చ నిలయ్య, గారే బిక్షపతి ప్రవీణ్, గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చ రమేష్, తీగల సాయిలు, రవి, రఫీ ,తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల కు దూరంగా ఉండండి

**ఎస్సై శ్రీనివాస్ గౌడ్**



పాపన్నపేట, ,నవంబర్ 18 (వుదయం ప్రతినిధి): హొమాదకాద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని, పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ సూచించారు మంగళవారం పాపన్నపేటప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాలు, బాల్య వివాహాలకు సంబంధించిన విషయాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ, మాదకద్రవ్యాల పైన ప్రతిజ్ఞ చేయించారు. బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలను, కౌమార దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# బిజినెస్



## నైపుణ్యం ఉన్న కార్మికుల కొరతే పెద్ద సమస్య అన్న మహీంద్రా



కృత్రిమ మేధ రాకతో వైట్ కాలర్ ఉద్యోగాలు కనుమరుగవుతాయనే ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది. అయితే, దీనికంటే పెద్ద సంక్షోభం మన ముందు ఉందని, దాన్ని మనం గుర్తించడం లేదని ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా అన్నారు. నైపుణ్యం కలిగిన కార్మికుల కొరతే అసలైన సమస్య అని ఆయన తన ట్వీట్‌లో అభిప్రాయపడ్డారు. అమెరికా ఆటోమొబైల్ దిగ్గజం 'ఫోర్డ్' సీఈవో జిమ్ ఫార్లే ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో చెప్పిన విషయాన్ని ఆయన ఉటంకించారు. ఫోర్డ్‌లో ప్రస్తుతం 5,000 మెకానిక్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, వాటిలో చాలా వాటికి వార్షిక వేతనం రూ. కోటి కి పైగా ఉన్నప్పటికీ భర్తీ కావడం లేదని మహీంద్రా పేర్కొన్నారు. ఇది కేవలం ఫోర్డ్ కంపెనీకే పరిమితం కాదని, అమెరికా వ్యాప్తంగా ప్లంబింగ్, ఎలక్ట్రికల్, ట్రక్కింగ్ వంటి రంగాల్లో పది లక్షలకు పైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. దశాబ్దాలుగా మన సమాజం డిగ్రీలు, డెస్క్ ఉద్యోగాలకే అధిక ప్రాధాన్యత ఇచ్చిందని, నైపుణ్యం ఆధారిత శ్రామిక శక్తిని విస్మరించిందని మహీంద్రా విశ్లేషించారు. నైపుణ్యం, అనుభవం, నేర్పు అవసరమైన ఈ పనులను ఏఐ భర్తీ చేయలేదని స్పష్టం చేశారు. ఈ ధోరణి ఇలాగే కొనసాగితే, భవిష్యత్తులో ప్రపంచాన్ని నిర్మించే, నడిపించే, మరమ్మతులు చేసే నైపుణ్యం ఉన్నవారే 'ఏఐ యుగంలో' అతిపెద్ద విజేతలుగా నిలుస్తారని ఆయన జోస్యం చెప్పారు. నైపుణ్యం, కొరత కారణంగా కార్మికులు ఉన్నత స్థాయికి ఎదుగుతారని, ఇది హింస ద్వారా కాకుండా నైపుణ్యం ద్వారా వచ్చే విప్లవమని కార్ల్ మార్క్స్ కూడా ఊహించి ఉండరంటూ తన పోస్ట్‌ను ముగించారు.

## పెట్టుబడి లేకుండానే వ్యాపారం.. 'డబ్ల్యూకామర్స్' వెల్లడి




సరుకులు నిల్వ చేయాల్సిన అవసరం లేదు.. అంతే కాదు పైసా పెట్టుబడి లేకుండానే వ్యాపారం చేయవచ్చునని డిజిటల్ కామర్స్ సేవల సంస్థ డబ్ల్యూకామర్స్ వెల్లడించింది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, వాట్సాప్ వంటి సామాజిక మాధ్యమాలను ఆసరాగా చేసుకొని చిరు వ్యాపారులు, వ్యక్తులు ఎవరైనా వ్యాపారం ప్రారంభించుకోవచ్చును. విక్రేతల పేరుతో కంపెనీ ఒక ఆన్‌లైన్ స్టోర్‌ను క్రియేట్ చేస్తున్నది. సోషల్ మీడియాలో ఈ ఆన్‌లైన్ స్టోర్‌కు సంబంధించి లింక్/క్యూఆర్ కోడ్‌ను పోస్ట్ చేయడం లేదా బంధువులు, స్నేహితులకు షేర్ చేసిన చాలు. కంపెనీ ఆఫర్ చేసే ఉత్పత్తులను ఎవరు కొనుగోలు చేసినా..విక్రేతకు 20-40 శాతం వరకు లాభం రానున్నది. ఇలా బుకింగ్ చేసుకున్న వస్తువుల డెలివరీ బాధ్యతలను కంపెనీ తీసుకుంటుందని డబ్ల్యూకామర్స్ కో-ఫౌండర్, సీవోవో శ్రీధర్ శ్రీరామనేని తెలిపారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా 22 వేలకు పైగా యాక్టివ్ ఆన్‌లైన్ స్టోర్స్ ఉన్నాయన్నారు. హెల్త్, వెల్‌నెస్, బ్యూటీ, పర్సనల్ కేర్, హోమ్ ఎసెన్షియల్ విభాగాలకు చెందిన 40కి పైగా బ్రాండ్ నుంచి 600కి పైగా ఉత్పత్తులను అందుబాటులోకి తెచ్చినట్టు చెప్పారు.

## మరోసారి ఇన్ఫో నారాయణ నోట.. 72 గంటల పని మాట



ఐటీ సేవల దిగ్గజం ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు ఎన్ ఆర్ నారాయణ మూర్తి మరోసారి 72 గంటల పని విధానంపై మాట్లాడారు. అయితే, ఈసారి చైనాను ఉదాహరణగా పేర్కొనడంపై వివాదం పెరుగుతోంది. జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన.. చైనాలో అనుసరించే '9-9-6 రూల్' ని ప్రస్తావించారు. 'వర్క్-లైఫ్ బ్యాలెన్స్ గురించి ఆందోళన చెందే ముందు, ప్రజలు మొదట తమ జీవితాన్ని ఆస్వాదించడంపై దృష్టి పెట్టాలి. తన అనుభవంలో విజయానికి దోహదపడేది కష్టపడి పనిచేయడమేనని, అలా కాకుండా ఏ వ్యక్తి, సమాజం, ఏ దేశం కూడా ముందుకెళ్లలేదు. గతేడాది తమ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీకి చెందిన సీనియర్ అధికారులు చైనాకు వెళ్లారు. సాధారణ చైనా ప్రజల జీవితాన్ని దగ్గరగా చూసేందుకు వారు చిన్న పట్టణంలోని హోటల్‌లో బస చేశారు. అక్కడొక సామెత ఉంది. 9-9-6 అని చెబుతారు. దీనర్థం.. ఉదయం 9 నుంచి రాత్రి 9 వరకు, వారానికి 6 రోజులు అంటే వారానికి 72 గంటలు పనిచేస్తారట అని నారాయణ మూర్తి వివరించారు. మనదేశ ప్రధాని నరేంద్ర మోడీ వారానికి 100 గంటలు పనిచేస్తారు. ఇతరులకు అవకాశాలు అందించేందుకు, కష్టపడి-తెలివిగా పనిచేసేందుకు ఇదొక ఉదాహరణ అని పేర్కొన్నారు. అయితే, ఆయన వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో మరోసారి తీవ్రమైన చర్చ జరుగుతోంది. నారాయణ మూర్తి వ్యాఖ్యలు విమర్శిస్తూ చాలామంది పోస్టులు పెడుతున్నారు. దేశంలోని చాలామంది తక్కువ మౌలిక సదుపాయాలు, ఎక్కువ ఖర్చులతో జీవితున్నారని ఒకరు స్పందించారు. మరొకరు, చైనా స్థాయిలో జీతాలు, మౌలిక సదుపాయాలు, జీవన వ్యయం ఇచ్చిన తర్వాత పని గంటలపై మాట్లాడాలని అన్నారు.

## ప్లాటినం ఆభరణాల దిగుమతులపై ఆంక్షలు విధించిన ప్రభుత్వం

విలువైన లోహాల దిగుమతులపై కేంద్రం కఠిన నిబంధనలు అమలుచేస్తోంది. ఇటీవలే వెండి ఆభరణాల దిగుమతులపై వచ్చే ఏడాది మార్చి 31 వరకు ఆంక్షలు విధించిన కేంద్రం, తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. కొన్ని రకాల ప్లాటినం ఆభరణాల దిగుమతులను పరిమితం చేస్తూ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్(డీజీఎఫ్‌టీ) సోమవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇది 2026, ఏప్రిల్ 30 వరకు అమల్లో ఉంటుందని ఉత్తర్వుల్లో



పేర్కొంది. ఈ నిర్ణయం తక్షణం అమల్లోకి వస్తుంది. దిగుమతిదారులు ఎలాంటి వస్తువులను దిగుమతి చేసుకోవాలన్నా, ముందుగా డీజీఎఫ్‌టీ నుంచి లైసెన్స్ పొందాల్సి ఉంటుంది. ఈ నిర్ణయం అనవసరమైన దిగుమతులను అరికట్టడానికి, విదేశీ మారక నిల్వలను కాపాడటానికి, ద్వైపాక్షిక, ప్రాంతీయ వాణిజ్య ఒప్పందాల ప్రకారం న్యాయమైన వాణిజ్య పద్ధతులను అనుసరించేందుకు ప్రభుత్వం చేస్తున్న విస్తృత ప్రయత్నంలో భాగమని డీజీఎఫ్‌టీ వెల్లడించింది. ఈ నిర్ణయం ఉన్న సమయంలో స్టడ్ చేయని, సెమీ-ఫినిష్డ్ ఆభరణాలతో సహా అన్ని ప్లాటినం ఆభరణాల దిగుమతులకు ముందస్తు అనుమతి అవసరం.

## అక్టోబర్‌లో 200 శాతం పెరిగిన బంగారం దిగుమతులు



ఈ ఏడాది దీపావళి సహా పండుగ సీజన్ బంగారం గిరాకీ ఎక్కువగా ఉండటం, అధిక ధరల కారణంగా అక్టోబర్ నెలలో పసిడి దిగుమతులు ఏకంగా 200 శాతం పెరిగాయని ప్రభుత్వ గణాం కాలు వెల్లడించాయి. ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ కొనసాగుతుండటంతో ధరలు అధికంగానే ఉన్నాయని, ఫలితంగా డిమాండ్ నెమ్మదించే అవకాశాలు ఉన్నట్టు ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది. వెండి దిగుమతులు గణనీయంగానే పెరిగాయని, ఈ రెండు విలువైన లోహాల దిగుమతుల కారణంగా అక్టోబర్ నెలలో దేశ వాణిజ్య లోటు అత్యధికంగా 41.68 బిలియన్ డాలర్ల(రూ. 3.7 లక్షల కోట్ల)కు చేరింది. ఈ మేరకు సోమవారం కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన గణాంకాల్లో పేర్కొంది. గత నెలలో దేశీయంగా బంగారం దిగుమతులు 14.72 బిలియన్ డాలర్లు(రూ. 1.30 లక్షల కోట్లు)గా నమోదయ్యాయి. 2024, అక్టోబర్‌లో ఇవి కేవలం రూ. 43.6 వేల కోట్ల దిగుమతులు మాత్రమే జరిగాయి. వెండి దిగు మతులు కూడా రూ. 3,810 కోట్ల నుంచి ఈ ఏడాది అక్టోబర్‌లో రూ. 24 వేల కోట్లకు పైగా పెరిగాయి. ఇక, మొత్తం దేశ ఎగుమతులకు సంబంధించి గత నెలలో 11.8 శాతం తగ్గి 34.38 బిలియన్ డాలర్ల(రూ. 3.04 లక్షల కోట్ల)కు చేరుకున్నాయి. అయితే, దిగుమతులు 16.63 శాతం పెరిగి 76.06 బిలియన్ డాలర్ల(రూ. 6.74 లక్షల కోట్ల)కు చేరుకున్నాయి. దీంతో వాణిజ్య లోటు 41.68 బిలియన్ డాలర్ల(రూ. 3.7 లక్షల కోట్ల)కు పెరిగింది. వాణిజ్య లోటు పెరగడానికి బంగారం, వెండి దిగుమతులు అధికంగా జరగడమ్మని అధికారులు పేర్కొన్నారు.

# ఆట

## ఐపీఎల్ కెప్టెన్సీ మానసికంగా శారీరకంగా తీవ్ర అలసట కలిగిస్తుంది

భారత స్టార్ క్రికెటర్ కేఎల్ రాహుల్, ఇండియన్ ప్రీమియర్ లీగ్ కెప్టెన్లు ఎదుర్కొనే ఒత్తిడిపై సంచలన వ్యాఖ్యలు చేశాడు. రెండు నెలల ఐపీఎల్ సీజన్ ముగిసేసరికి, 10 నెలల పాటు అంతర్జాతీయ క్రికెట్ ఆడిన దానికంటే ఎక్కువ మానసికంగా, శారీరకంగా అలసిపోతామని అన్నాడు. ఫ్రాంచైజీ యాజమాన్యాల నుంచి ఎదురయ్యే నిరంతర ప్రశ్నలు, సమీక్షలే ఈ తీవ్ర ఒత్తిడికి కారణమని పరోక్షంగా వెల్లడించాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన రాహుల్, ఐపీఎల్ కెప్టెన్సీ అనేది కేవలం మైదానంలో వ్యూహాలు రచించడం మాత్రమే కాదని, ఫ్రాంచైజీ యాజమాన్యంతో నిరంతర సమీక్షలు, సమావేశాల్లో పాల్గొనాల్సి ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా క్రికెట్ నేపథ్యం లేని ఫ్రాంచైజీ యజమానులకు ఆటలోని సూక్ష్మ నైపుణ్యాలను వివరించడం చాలా కష్టమైన పని అని అభిప్రాయపడ్డాడు. ప్రతి చిన్న




విషయానికి కెప్టెన్లు, కోచ్‌లు వివరణ ఇవ్వాల్సిన పరిస్థితి ఉంటుందని, ఇది మానసికంగా ఎంతో కుంగదీస్తుందని వివరించాడు. ఆటగాళ్ల ఎంపిక, వ్యూహాల్లో మార్పులు వంటి విషయాలపై కెప్టెన్లు, కోచ్‌లను పదేపదే ప్రశ్నిస్తారని రాహుల్ వివరించారు. ఆ మార్పు ఎందుకు చేశారు అతను తుది జట్టులో ఎందుకున్నాడు ప్రత్యర్థి 200 పరుగులు చేస్తే మనం కనీసం 120 ఎందుకు చేయలేకపోయాం వాళ్ల స్పిన్నర్లు అంత బాగా ఎలా బౌలింగ్ చేయగలుగుతున్నారు" వంటి ప్రశ్నలు ఎదురవుతాయని ఉదహరించాడు. ఇలాంటి పరిస్థితి అంతర్జాతీయ క్రికెట్‌లో ఉండదని, అక్కడ కోచ్‌లకు, సహాయక సిబ్బందికి ఆటపై పూర్తి అవగాహన ఉంటుందని స్పష్టం చేశారు. క్రికెట్‌లో అన్ని విభాగాల్లో రాణించినా కొన్నిసార్లు విజయం దక్కదని, ఈ నిజాన్ని క్రికెట్ ఆట గురించి పెద్దగా తెలియని ఫ్రాంచైజీ యాజమాన్యాలకు అర్థమయ్యేలా చెప్పడం ఒక సవాల్ అని అన్నాడు. కేఎల్ రాహుల్ వ్యాఖ్యలకు ఆయన ఐపీఎల్ గతం కూడా బలాన్ని చేకూరుస్తోంది. 2022 నుంచి 2024 వరకు లక్నో సూపర్ జెయింట్స్ రాహుల్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. తొలి రెండు సీజన్లలో జట్టును ప్లే ఆఫ్స్‌కు తీసుకెళ్లినప్పటికీ, 2024సీజన్‌లో జట్టు ప్రదర్శనఆశించిన స్థాయి లో లేదు. ఆ సీజన్‌లో ఓ మ్యాచ్‌లో ఓటమి అనం తరం, ఎల్ఎస్‌జీ యజమాని సంజీవ్ గోయెంకా మైదానంలోనే రాహుల్‌తో తీవ్ర స్వరంతో మాట్లాడిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

## ఐపీఎల్ 2026 సీజన్‌కు సన్‌రైజర్స్ కెప్టెన్‌గా పాట్ కమిన్స్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్‌కు సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ కెప్టెన్‌గా పాట్ కమిన్స్‌నే కొనసాగించనుంది. వరుసగా మూడో ఏడాది కూడా ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ నాయకత్వంలోనే బరిలోకి దిగనున్నట్లు ఫ్రాంచైజీ సోమవారం అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు తమ 'ఎక్స్' ఖాతాలో కమిన్స్ ఫోటోలను పోస్ట్ చేసి



స్పష్టతనిచ్చింది. 2024 ఐపీఎల్ వేలంలో రికార్డు స్థాయిలో రూ. 20.50 కోట్లకు కమిన్స్‌ను కొనుగోలు చేసిన ఎస్ఆర్‌హెచ్, వెంటనే అతడికి కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించింది. అతని నాయకత్వంలో ఆ సీజన్‌లో సన్‌రైజర్స్ అద్భుతంగా రాణించి రన్నరప్‌గా నిలిచింది. అయితే, 2025 సీజన్‌లో మాత్రం జట్టు ప్రదర్శన నిరాశపరిచింది. 14 మ్యాచ్‌లలో ఆరు విజయాలు, ఏడు ఓటములతో ఆరో స్థానంలో నిలిచి ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించలేకపోయింది. అయినప్పటికీ, కమిన్స్ నాయకత్వంపై యాజమాన్యం పూర్తి విశ్వాసం ఉంచింది. ప్రస్తుతం వెన్నుగాయంతో బాధపడుతున్న కమిన్స్, ఇంగ్లండ్‌తో పెర్త్‌లో జరగనున్న తొలి యాషెస్ టెస్టుకు దూరమయ్యాడు. అతని స్థానంలో స్టీవెన్ స్మిత్ ఆస్ట్రేలియాకు నాయకత్వం వహించనున్నాడు. ఐపీఎల్ 2026 కోసం జట్టులో కొన్ని కీలక మార్పులు కూడా జరిగాయి. విధ్వంసకర ఓపెనర్లు అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్‌లను అట్టిపెట్టుకున్న ఫ్రాంచైజీ.. సీనియర్ పేసర్ మహ్మద్ షమీని లక్నో సూపర్ జెయింట్స్‌కు ట్రేడ్ చేసింది. అదే సమయంలో స్టార్ స్పిన్నర్లు ఆడమ్ జంపా, రాహుల్ చాహర్‌లను విడుదల చేసింది. కమిన్స్ సారథ్యంలో బౌలింగ్ విభాగాన్ని పునర్వ్యవస్థీకరించే దిశగా ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది.

## డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్త్ దక్కాలంటే.. భారత్‌కు ఇకపై ప్రతి మ్యాచూ కీలకమే!

కోల్‌కతా టెస్ట్ మ్యాచ్ ఓటమితో టీమ్‌ఇండియా ఉలిక్కిపడింది. విజయానికి చేరువగా వచ్చి చతికిలపడింది. స్వదేశంలో సింహనాదం చేసే భారతజట్టు.. సఫారీల చేతిలో ఓటమిపాలైంది. ప్రస్తుత వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సైకిల్ లో ఫైనల్‌కు అర్హత సాధించాలంటే.. ఇకపై టీమ్‌ఇండియాకు ప్రతి మ్యాచూ కీలకమే. 18 మ్యాచుల్లో ఇప్పటికే టీమ్ ఇండియా 8 టెస్టులు ఆడేసింది. డబ్ల్యూటీసీ 2025-27లో ఇప్పటివరకైతే ఏ జట్టూ ఇన్ని మ్యాచ్‌లు ఆడలేదు. మ్యాచ్‌లపరంగా ఇంగ్లాండ్ (5) భారత జట్టు తర్వాత ఉంది. అయితే గిల్ సేన ఎక్కువ మ్యాచులైతే ఆడింది. కానీ.. వీటిలో కేవలం నాలుగింట్లో మాత్రమే విజేతగా నిలిచింది. మూడింట్లో ఓడి, ఒక మ్యాచ్‌ను డ్రా చేసుకుంది. ఇక చేతిలో మరో 10 మ్యాచ్‌లు మాత్రమే ఉన్నాయి. సంతోషకరమైన విషయం ఏంటంటే.. ఇప్పటికైతే టీమ్‌ఇండియా ఆశలు ఇంకా సజీవంగానే ఉన్నాయి. కానీ ఇకపై ప్రతి మ్యాచూ కీలకమే. కచ్చితంగా చెమటోడ్చాల్సిందే. ప్రస్తుతం భారత జట్టు నాలుగో స్థానంలో ఉంది. మనకంటే ముందు శ్రీలంక, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా ఉన్నాయి. టీమ్‌ఇండియా పాయింట్స్ పర్సంటేజ్ (%ూజు%) ప్రస్తుతం 54.17 గానే ఉంది. డబ్ల్యూటీసీ ఫైనల్‌కు అర్హత సాధించాలంటే కనీసం 64 నుంచి 68 శాతంగానైనా ఉండాలి.

టీమ్‌ఇండియా డబ్ల్యూటీసీ 2025-27లో దక్షిణాఫ్రికాతో 1, శ్రీలంకతో 2, న్యూజిలాండ్‌తో 2, ఆస్ట్రేలియాతో 5 టెస్టులు ఆడాల్సి ఉంది. వీటిలో 6 టెస్టులు (దక్షిణాఫ్రికాతో 1, ఆస్ట్రేలియాతో 5) స్వదేశంలో ఆడాల్సి ఉంది. ఒకప్పుడు సొంత గడ్డపై టెస్టులు అంటే పెద్దగా ఆందోళన పడాల్సిన అవసరం ఉండేది కాదు. కానీ.. న్యూజిలాండ్ చేతిలో వైట్ వాష్, తాజాగా కోల్‌కతా టెస్ట్‌లో దక్షిణాఫ్రికాపై ఓటమి నేపథ్యంలో పరిస్థితులు పూర్తిగా మారాయి. దీంతో గిల్ సేన ముందు కఠిన సవాళ్లున్నాయి.




## గిల్ స్థానంలో ఎవరికి ఛాన్స్.. ఆ ఇద్దరి మధ్యే పోటీ..?

టీమిండియా వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య టెస్ట్ సిరీస్ జరుగుతున్న నేపథ్యంలో కెప్టెన్ గిల్ గాయపడిన సంగతి తెలిసిందే. మొదటి టెస్ట్ మ్యాచ్ లో మెడనొప్పి కారణంగా




అర్ధాంతరంగా తప్పుకున్నాడు గిల్. ప్రస్తుతం ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన గిల్, టీమిండియా ప్లేయర్లతో పాటు హోటల్ గదిలోనే రెస్ట్ తీసుకుంటున్నాడు. అయితే ప్రస్తుత పరిస్థితుల ప్రకారం రెండో టెస్టుకు కూడా గిల్ ఆడే అవకాశాలు లేనట్లే అని ప్రచారం సాగుతోంది. ఇలాంటి నేపథ్యంలో గిల్ స్థానంలో బరిలోకి ఎవరు దిగుతారన్న దానిపైన చర్చ జరుగుతుంది. అయితే అనిల్ కుంబ్లే లాంటి సీనియర్ ప్లేయర్లు మాత్రం గిల్ స్థానంలో సాయి సుదర్శన్ ను తీసుకుంటే బాగుంటుందని సూచనలు చేస్తున్నారు. మరి కొంతమంది దేవదత్ పడిక్కల్ ను తుది జట్టులోకి తీసుకోవాలని సూచనలు చేస్తున్నారు. గతంలో సాయి సుదర్శన్ కు అవకాశాలు ఇచ్చినప్పటికీ అతడు వినియోగించుకోలేదన్న విమర్శలు ఎక్కువగానే ఉన్నాయి. అందుకే దేవదత్ పడిక్కల్ కు అవకాశం ఇవ్వాలని డిమాండ్లు పెరిగిపోతున్నాయి. ఇది ఇలా ఉండగా, నవంబర్ 22వ తేదీన టీమిండియా వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య గౌహతి వేదికగా రెండో టెస్టు జరగనుంది.

# చక్కని ఆరోగ్యం

## నోటి ఆరోగ్యానికి లవంగాలు..

పంటినొప్పి అనగానే చాలామందికి వెంటనే గుర్తొచ్చేది లవంగం. శతాబ్దాలుగా ఇది ఒక నమ్మకమైన ఇంటి చిట్కాగా ప్రాచుర్యం పొందింది. కేవలం సంప్రదాయ వైద్యంలోనే కాకుండా, ఆధునిక శాస్త్రీయ పరిశోధనలు కూడా నోటి ఆరోగ్యానికి లవంగాలు మేలు చేస్తాయని నిర్ధారిస్తున్నాయి. అయితే, ప్రయోజనాలు ఉన్నంత మాత్రాన దీనిని ఎలా పడితే అలా



వాడటం వల్ల సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. లవంగాలలో 'యూజెనాల్' అనే శక్తివంతమైన రసాయన సమ్మేళనం ఉంటుంది. దీనికి యాంటీ-బ్యాక్టీరియల్, యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ అనాల్జెసిక్ లక్షణాలు ఉన్నాయి. నోటిలో హాని చేసే బ్యాక్టీరియాను నాశనం చేయడం, చిగుళ్ల వాపును తగ్గించడం, దంత నరాలను తాత్కాలికంగా మొద్దుబారేలా చేసి నొప్పి నుంచి ఉపశమనం కలిగించడం వంటివి యూజెనాల్ ప్రధాన విధులు. పిప్పి పళ్లకు కారణమయ్యే బ్యాక్టీరియాను కూడా ఇది సమర్థవంతంగా నివారిస్తుందని పలు అధ్యయనాల్లో తేలింది. లవంగాలను ఆహారంలో భాగంగా తీసుకుంటే సురక్షితమే అయినప్పటికీ, దాని నుంచి తీసిన గాఢత కలిగిన నూనె వాడకంలో చాలా అప్రమత్తంగా ఉండాలి. చికాకు, మంట లవంగం నూనెను నేరుగా చిగుళ్లు లేదా పుండ్లపై రాస్తే, అది సున్నితమైన కణజాలాన్ని దెబ్బతీసి తీవ్రమైన మంట, చికాకు లేదా అల్సర్లకు కారణమవుతుంది. విష ప్రభావం ఈ నూనెను పొరపాటున ఎక్కువ మోతాదులో మింగితే జీర్ణ, శ్వాసకోశ సమస్యలు, తీవ్రమైన సందర్భాల్లో కాలేయ వైఫల్యం వంటి ప్రమాదాలు సంభవించవచ్చు. ముఖ్యంగా చిన్నపిల్లల విషయంలో ఇది అత్యంత ప్రమాదకరం. అలర్జీలు కొంతమందికి లవంగం నూనె పడకపోవచ్చు. అలాంటి వారిలో అలర్జీ లక్షణాలు కనిపించవచ్చు. దంత సమస్యలకు లవంగాలను వాడాలనుకుంటే, కొన్ని సురక్షితమైన పద్ధతులు పాటించడం ముఖ్యం. నొప్పి ఉన్న చోట ఒక లవంగాన్ని ఉంచుకోవచ్చు. ఒకవేళ లవంగం నూనె వాడాలనుకుంటే, ఒక చుక్క నూనెను కొబ్బరి లేదా ఆలివ్ నూనెతో కలిపి, దూదిపై వేసి నొప్పి ఉన్నచోట సున్నితంగా అద్దాలి. అయితే, ఇది కేవలం తాత్కాలిక ఉపశమనానికి మాత్రమేనని గుర్తుంచుకోవాలి. దంత సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం ఇంటి నివారణలపై ఆధారపడకుండా, తప్పనిసరిగా దంత వైద్యుడిని సంప్రదించడం ఉత్తమ మార్గం.

## మోరెల్ పుట్టగొడుగులు.. ప్రకృతి ఇచ్చిన ఆరోగ్య నిధి

కేవలం రుచికరమైన ఆహారం మాత్రమే కాదు, అవి ఔషధ గుణాల ఖజానా. ఇవి ప్రొటీన్, ఫైబర్, విటమిన్లు, మినరల్స్‌తో సమృద్ధంగా ఉంటాయి. పొటాషియం, కాపర్, విటమిన్ బి-2 వంటి పోషకాలు శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తాయి. ఈ పుట్టగొడుగులను ఆహారంలో చేర్చుకోవడం వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుందని నిపుణులు సూచిస్తున్నారు. ఈ పుట్టగొడుగులలో యాంటీ ఆక్సిడెంట్స్, యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ గుణాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను తొలగించి, వాపు సమస్యలను తగ్గిస్తాయి. దీని వల్ల గుండె జబ్బులు, మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదం గణనీయంగా తగ్గుతుంది. రోజూ ఆహారంలో భాగంగా తీసుకుంటే శరీరం ఆరోగ్యంగా, చురుకుగా ఉంటుంది. మోరెల్ పుట్టగొడుగులు వ్యాధి నిరోధక శక్తిని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఇవి



క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులతో పోరాడే సామర్థ్యాన్ని పెంచుతాయి. రోగనిరోధక వ్యవస్థ బలంగా ఉంటే సీజనల్ ఇన్ఫెక్షన్లు, జలుబు, ఫ్లూ వంటి సమస్యలు తక్కువగా ఉంటాయి. పోషకాహార నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఈ పుట్టగొడుగులు ఆహారంలో తప్పనిసరి భాగం కావాలి. ఈ పుట్టగొడుగులను వంటల్లో వివిధ రకాలుగా ఉపయోగించవచ్చు, అవి రుచిని పెంచడమే కాకుండా ఆరోగ్యాన్ని కాపాడతాయి. సూప్‌లు, సలాడ్‌లు, కూరలు లేదా గ్రిల్డ్ వంటల్లో వీటిని జోడించవచ్చు. మోరెల్ పుట్టగొడుగులు సహజ సిద్ధమైన ఆహారంగా ఆరోగ్య ఔషధంలా పనిచేస్తాయి. వీటిని ఆహారంలో చేర్చుకోవడం ద్వారా రుచితో పాటు దీర్ఘకాలిక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

## పోషకాల పవర్ హౌస్ గుమ్మడి గింజలు



గుమ్మడికాయ గింజలు పోషకాల స్టోర్ హౌస్ అని చెప్పొచ్చు. ముఖ్యంగా మహిళలకు అవసరమైన పోషకాలు దీనిలో అధికంగా ఉంటాయి. ఈ చిన్ని గుమ్మడి గింజల్లో మెగ్నీషియం, జింక్, ఐరన్, మొక్కల ఆధారిత ప్రోటీన్ మెండుగా ఉంటాయి. మెగ్నీషియం శరీరంలోని 600 కిపైగా జీవరసాయన ప్రతిచర్యలలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇది మానసిక స్థితి, కండరాల పనితీరును మెరుగుపరుస్తుంది. ఎముకల ఆరోగ్యాన్ని రక్షిస్తుంది. అదే సమయంలో, జింక్ రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది. చర్మ ఆరోగ్యానికి, హెూర్మోన్ల సమతుల్యకు మద్దతు ఇస్తుంది. ప్రెగ్నెన్సీ సమయంలో చాలామంది మహిళలు ఐరన్ లోపం కారణంగా ఇబ్బంది పడుతూ ఉంటారు. గుమ్మడి గింజల్లోని ఐరన్‌తో పాటు ఇతర ఖనిజాలు.. వారిలోని పోషక లోపాన్ని తీరుస్తాయి. ఈ పోషకాలు మహిళలలోని హార్మోన్లను సమతుల్యంగా ఉంచుతాయి. ఈ మధ్య కాలంలో మహిళల్లో హార్మోన్ల అసమతుల్యత సమస్య పెరిగిపోయింది. దీని కారణంగా నెలసరి సమస్యలు, సంతానలేమి, మెనోపాజ్ సమయంలో సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు.

గుమ్మడి గింజలు హార్మోన్లను సమతుల్యంగా ఉంచి.. మహిళల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. గుమ్మడి గింజల్లోని ఫైటోఈస్ట్రోజెన్, లిగ్నన్ వంటి సమ్మేళనాలు హార్మోన్ల కార్యకలాపాలను సున్నితంగా మాడ్యులేట్ చేస్తాయి. అంతేకాకుండా, గుమ్మడి గింజల్లోని జింక్ కంటెంట్ ప్రొజెస్టెరాన్, ఈస్ట్రోజెన్ ఉత్పత్తికి కీలక పాత్ర పోషిస్తాయి. గుమ్మడి గింజల్లో పాల, మోనోశాచురేటెడ్ వంటి మంచి కొవ్వులు ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ ప్రొఫైల్‌ను మెరుగుపరచి, గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వీటిలో అధికంగా ఉండే మెగ్నీషియం, ఫైబర్ కంటెంట్ బీపీని కంట్రోల్‌లో ఉంచుతాయి. డైట్‌లో గుమ్మడి గింజలను చేర్చుకుంటే, గ్లూకోజ్ స్పైక్‌లను తగ్గిస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది టైప్ 2 దయాబెటిస్‌ను కంట్రోల్‌లో ఉంచడానికి సహాయపడుతుంది. నెలసరి ఆగిపోయిన తర్వాత, మహిళల్లో ఎముకల సాంద్రత తగ్గుతుంది, ఆస్టియోపోరోసిస్ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. గుమ్మడిగింజల్లోని మెగ్నీషియం, ఫాస్ఫరస్ ఎముకల ఆరోగ్యానికి మేలు చేస్తాయి. మెనోపాజ్ ముగిసిన తర్వాత మహిళలు మెగ్నీషియం అధికంగా తీసుకుంటే ఎముకల సాంద్రత మెరుగుపడుతుందని ఓ అధ్యయనం తెలిపింది.

## భోజనం తర్వాత వేడి నీళ్లు తాగితే ఏం జరుగుతుంది?

భోజనం చేసిన తర్వాత గోరువెచ్చని నీళ్లు తాగడం, కొద్దిసేపు నడక చేయడం వల్ల జీర్ణక్రియ మరింత సజావుగా జరుగుతుంది. ఈ అలవాటు జీర్ణ సమస్యలను తగ్గించడంలో మంచి ప్రయోజనం ఇస్తుంది. వేడి నీళ్లు తాగడం వల్ల డైజెస్టివ్ ట్రాక్ట్ శుభ్రపడుతుంది. శరీరం తేలికగా అనిపిస్తూ మలబద్ధకం, అజీర్తి వంటి సమస్యలకు ఉపశమనం లభిస్తుంది. వేడి నీరు శరీరంలో ఉన్న టాక్సిన్స్‌ను బయటకు పంపించడంలో సహాయపడుతుంది. గోరువెచ్చని నీళ్లలో కొద్దిగా నిమ్మరసం కలిపి తాగితే ఫలితాలు మరింత మెరుగ్గా ఉంటాయి. ఈ అలవాటు రక్తప్రసరణను మెరుగుపరచి మనసుకు రిలాక్స్ ఫీలింగ్ ఇస్తుంది. నొప్పులను కూడా కొంతవరకు తగ్గిస్తుంది. వేడి నీళ్లు కండరాలను రిలాక్స్ చేయడంలో ఉపయోగపడే కారణంగా శరీర నొప్పులను తగ్గించగలవు. బరువు నియంత్రణలో కూడా ఇవి ప్రయోజనకరమే. వేడి నీళ్లు తాగడం వల్ల ఆకలి కోరికలు తగ్గి బరువు తగ్గే శ్రమను సులభం చేస్తుంది. గొంతు సమస్యలు, జలుబు వంటి సమస్యల నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. చర్మ ఆరోగ్యాన్ని కాపాడడంలో గోరువెచ్చని నీరు సహాయపడుతుందిఇది చర్మం ఎలాస్టిసిటీని పెంచి ముడుతలను తగ్గిస్తుంది. ఒత్తిడి, యాంగ్జైటీ తగ్గడానికి కూడా వేడి నీళ్లు ఉపయోగపడతాయి. రాత్రి నిద్రకు ముందు గోరువెచ్చని నీరు తాగితే మంచి నిద్ర వస్తుంది.



రోగనిరోధకశక్తిని పెంపొందించడంలో ఇది మంచి సహకారం అందిస్తుంది. శరీరంలోని ఇన్‌ఫ్లమేషన్ కూడా తగ్గుతుంది. భోజనం తర్వాత వేడి నీళ్లు ఒకేసారి కాదుకొద్దికొద్దిగా తాగడం మంచిది. దీని వల్ల ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యల నుంచి దూరంగా ఉండవచ్చు. చాలా వేడి నీళ్లకు బదులుగా గోరువెచ్చని నీళ్లు తాగడం ఆరోగ్యకరమైంది. వేడి నీళ్లలో తులసి లేదా పుదీనా వేసుకుని తాగినట్లయితే రోగనిరోధక శక్తి మరింత పెరుగుతుంది. అలాగే భోజనం చేసిన వెంటనే నిద్రపోవద్దు ముఖ్యంగా ఎక్కువగా తిన్నప్పుడు వెంటనే పడుకోవడం హానికరం. శరీరం ఆహారాన్ని జీర్ణించుకోవడానికి కొంత సమయం అవసరమౌతుంది. కనీసం ఒక గంట తర్వాత నిద్రపోతే మంచి రాత్రి నిద్ర పొందగలుగుతారు. దీంతో మధ్యాహ్నం పనులు కూడా సజావుగానే సాగుతాయి.

## హై బీపీని అర్థం చేసుకోండి, నియంత్రించండి ఎలా?

ఈమధ్య కాలంలో బీపీ సమస్య చాలా మందిలో సాధారణంగా కనిపిస్తోంది. రోజుకు రెండు సార్లు ట్యాబ్లెట్లు వేసుకుంటే గానీ కంట్రోల్‌లో ఉండని పరిస్థితులు కనిపిస్తున్నాయి. అయితే తాజాగా సైంటిస్టులు ఆసక్తి కరమైన అంశాన్ని బయటపెట్టారు. రోజూ కొద్దిసేపు నడక బీపీని కంట్రోల్ చేయడంలో ఒక విధమైన సహజ 'మెడిసిన్'లా పనిచేస్తుందని వెల్లడించారు. ఆస్ట్రేలియాలోని వెస్టర్న్ యూనివర్సిటీ పరిశోధకులు 50-80 ఏళ్ల వయసు గల 35 మంది మహిళలు, 32 మంది పురుషులతో ఒక అధ్యయనం చేశారు. మొదటి ప్రయోగంలో పాల్గొన్న వారిని ఎనిమిది గంటల పాటు కేవలం కూర్చోబెట్టి తరువాత బీపీని పరీక్షించారు. రెండో ప్రయోగంలో, వారికి 30 నిమిషాలు నడిపించి, తర్వాత ఆరు గంటలు కూర్చోబెట్టారు. మూడో ప్రయోగంలో ఆరు గంటల పాటు కూర్చోబెట్టి, ప్రతి అరగంటకోసారి మూడు నిమిషాల వాకింగ్ ఇచ్చారు. ఈ మూడు దశల్లో తీసుకున్న బీపీ రీడింగ్స్‌లో, మొదటి ప్రయోగంలో పెద్దగా మార్పులు కనిపించలేదు. కానీ మిగతా రెండు సార్లలో మాత్రం బీపీ గణనీయంగా కంట్రోల్‌లోకి వచ్చినట్టు గుర్తించారు. ఆశ్చర్యకరంగా, ఈ ఫలితాలు మందుల ప్రభావంతో వచ్చే కంట్రోల్ స్థాయికే దగ్గరగా ఉన్నట్టు కనిపించింది. ఈ పరిశోధన నివేదికలను అమెరికన్ హార్ట్ అసోసియేషన్ కూడా ఆమోదించింది. ఈ అధ్యయనం ప్రకారం, రోజూ కొద్దిసేపు నడక బీపీని సమర్థ వంతంగా నియంత్రించడానికి సహాయపడు తుందని తేలింది. వారానికి ఐదు రోజులపాటు కనీసం 20 నిమిషాల వాకింగ్ చేయాలని పరిశోధకులు సూచిస్తున్నారు.



## జామపండు, అరటి పండు.. ఉదయం ఏది తింటే మంచిది

మన ఆరోగ్యానికి పండ్లు చాలా ముఖ్యం. ముఖ్యంగా అల్పాహారంలో జామపండు రోగనిరోధక శక్తిని పెంచి, బరువు తగ్గడానికి, జీర్ణక్రియకు సహాయపడుతుంది. అరటిపండు తక్షణ శక్తిని అందించి, కండరాల ఆరోగ్యానికి, మెదడు పనితీరుకు తోడ్పడుతుంది. ఈ రెండింటిలో ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో ఏది తినడం ఆరోగ్యానికి మంచిదో తెలుసా..? మన శారీరక ఆరోగ్యానికి పండ్లు చాలా ముఖ్యం. ముఖ్యంగా ఉదయం అల్పాహారంగా పండ్లు తీసుకుంటే.. రోజంతా కావాల్సిన శక్తి లభిస్తుంది. చాలా మంది స్మూతీలు, షేక్స్ లేదా సలాడ్ల రూపంలో పండ్లను తీసుకుంటారు. అయితే ఉదయం పూట ఏ పండు ఉత్తమం అనే విషయంలో చాలా మందికి గందరగోళం ఉంది. జామపండు మంచిదా..? లేదా అరటిపండు మంచిదా? జామపండును ఒక సూపర్ ఫుడ్. 100 గ్రాముల జామపండులో ఏకంగా 228 మి.గ్రా విటమిన్ సి ఉంటుంది. ఇది మన రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. శరీరంలోని వాపుతో పోరాడుతుంది. కేవలం 68 కేలరీలు మాత్రమే ఉండటం వలన బరువు తగ్గాలనుకునే వారికి ఇది సరైన ఎంపిక. ఇందులో 5.4 గ్రాముల ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. దీనిలోని పొటాషియం రక్తపోటు నియంత్రణకు దోహదపడుతుంది. అరటిపండులో వేగంగా శక్తిని ఇచ్చే లక్షణాలు ఉన్నాయి. 100 గ్రాముల అరటిపండులో 89 కేలరీలు ఉంటాయి. దీనిలోని సహజ చక్కెరలు, కార్బోహైడ్రేట్లు శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. అందుకే ఉదయం జిమ్‌కి వెళ్లే ముందు లేదా వ్యాయామం చేసే ముందు దీన్ని తినడం చాలా మంచిది. ఇందులో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యానికి, కండరాల పనితీరుకు అత్యంత అవసరం. దీనిలోని విటమిన్ బి6 మెదడు ఆరోగ్యానికి మంచిది. మన మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. పరిశోధనల ప్రకారం.. జామపండులో శోథ నిరోధక, రక్తపోటు తగ్గించే, స్థూలకాయ నిరోధక, మధుమేహ నిరోధక లక్షణాలు ఉన్నాయి. అరటిపండు కూడా కార్బోహైడ్రేట్లు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లకు మంచి మూలం. కాబట్టి రెండు పండ్లూ వాటి స్వంత విధంగా ఆరోగ్యానికి అద్భుతమైనవే.



# సినిమా

## ఈ చిత్రం నా కెరీర్‌కి మంచి కిక్ ఇస్తుంది



ప్రశ్విత ఎంటర్టైన్మెంట్, ఎస్ కె గోల్డెన్ ఆర్ట్స్, చందమామ క్రియేషన్స్ అండ్ ఎన్ వి ఎల్ క్రియేషన్స్ పతాకంపై రాబోతున్న లేటెస్ట్ మూవీ 'టార్టాయిస్'. రాజ్ తరుణ్, అమృత చౌదరి హీరో హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో శ్రీనివాస్ అవస రాల, ధన్య బాలకృష్ణ ముఖ్య పాత్రలో పోషిస్తున్నారు. రిత్విక్ కుమార్ దర్శ కత్వంలో శశిధర్ నల్ల, విజయ్ కుమార్, సంతోష్ ఇమ్మడి అండ్ రామిశెట్టి రాంబాబులు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రం తాజాగా పూజా కార్య క్రమాలతో ఘనంగా ప్రారంభం అయింది. అలాగే ఈ చిత్రానికి సంబంధించిన మోషన్ పోస్టర్‌ను విడుదల చేసారు. ఈ చిత్రానికి ఆస్కార్ విజేత చంద్ర బోస్ లిరిక్స్ అందిం చగా అనూప్ రూబెన్స్ సంగీతం అందించా రు. ఈ సందర్భంగా హీరో రాజ్ తరుణ్ మాట్లాడుతూ.. 'టార్టాయిస్ చిత్రం చాలా కొత్తగా ఉం టుంది. చాలా డిఫరెంట్ కథ, దర్శకుడు రిత్విక్ కుమార్ కథ చెప్పిన విధానం చాలా బాగుంది. ఇంత మంచి కథతో వస్తున్నా మా నిర్మా తలు శశిధర్ నల్ల, విజయ్ కుమార్, సంతోష్ ఇమ్మడి అండ్ రామిశెట్టి రాంబాబు లకు కంగ్రాట్స్. ఈ చిత్రం నా కెరీర్‌కి మంచి కిక్ ఇస్తుంది' అని తెలిపారు. దర్శకుడు రిత్విక్ కుమార్ మాట్లాడుతూ.. "టార్టా యిస్" చిత్రం చాలా కొత్తగా ఉంటుంది. రాజ్ తరుణ్‌కి కెరీర్‌లో బెస్ట్ సినిమా అవుతుంది. శ్రీనివాస్ అవసరాల, ధన్య బాలకృష్ణ అండ్ హీరోయిన్ అమృత చౌదరి క్యారెక్టర్స్ చాలా బలంగా ఉంటాయి. కొత్త స్క్రీన్ ప్లే తో డిఫరెంట్ కథతో మంచి థ్రిల్లర్ చిత్రం ఇది. త్వరలో షూటింగ్ ప్రారంభిస్తాం. ఈరోజు మా చిత్రానికి సంబంధించిన మోషన్ పోస్టర్‌ను కూడా విడుదల చేసాం. నన్ను నమ్మి నాకు ఈ అవకాశం ఇచ్చిన నా నిర్మాతలు శశిధర్ నల్ల, విజయ్ కుమార్, సంతోష్ ఇమ్మడి, రామిశెట్టి రాంబాబులకు నా ధన్యవాదాలు' అని తెలిపారు.

## ఫస్ట్ కాపీ చూసి సినిమాపై కాన్ఫిడెన్స్ పెరిగింది



నరేష్ మేడి, రాగ్, రజిత శాండీ, రణధీర్ బీసు, రాఘవ మందలపు, పెద్ది రాజ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా 'ఆపరేషన్ పద్మ'. ఈ చిత్రాన్ని క్రిషవ్ సినిమాస్, కేవీఎం ఆర్ట్స్ ఎల్ఎల్పీ బ్యానర్స్‌పై ఘట్టమనేని అరవింద్ బాబు, రాఘవ మందలపు, రాంబాబు మందలపు నిర్మిస్తున్నారు.కార్తీక్ మందలపు కో ప్రొడ్యూసర్‌గా, కె టి మల్లికార్జున క్రియేటివ్ హెడ్‌గా వ్యవహరిస్తున్నారు. కార్తికేయ.వి. దర్శ కత్వం వహిస్తున్న ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది. ఈ 'ఆపరేషన్ పద్మ' సినిమా ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నటుడు నరేష్ మేడి మాట్లాడుతూ.. పొలిటికల్ డ్రామా నేపథ్యంగా సాగే మంచి సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ ఇది. ఫస్ట్ కాపీ చూసిన తర్వాత సినిమా మీద కాన్ఫిడెన్స్ బాగా పెరిగింది. ఇది థియే ట్రికల్ గానే ప్రేక్షకులకు చేరువ చేయాలి అనిపిం చింది. నాకు ఈ చిత్రంలో నటించే అవకాశం ఇచ్చిన మా డైరెక్టర్ కార్తికేయకు మా ప్రొడ్యూసర్స్ కు థ్యాంక్స్. అన్నారు. హీరోయిన్ రజిత శాండీ మాట్లాడుతూ.. 'ఈ చిత్రంలో పద్మ క్యారెక్టర్‌లో నటిస్తున్నాను. నా క్యారెక్టర్‌కు రెండు షేడ్స్ ఉంటాయి. 20 రోజులు ఈ సినిమా కోసం వర్క్ షాప్ చేశాం. థియేట్రికల్ రిలీజ్‌కు వస్తున్న నా మొదటి చిత్రమిది. ఒక డిఫరెంట్ పొలిటికల్ సస్పెన్స్ థ్రిల్లర్ మూవీగా మీ అందరినీ ఆకట్టుకుం టుందని నమ్ముతున్నాం అన్నారు.

## అలా నేనెప్పుడూ అనుకోలేదు..

బాలయ్య 'వీర సింహారెడ్డి' సినిమాతో హనీ రోజ్ ఫుల్ పాపులారిటీ దక్కించుకుంది. తమిళ, మలయాళ, హిందీ చిత్రాల్లో నటించి మెప్పించింది. తెలుగులో ఒక్క సినిమాతో అమ్మడు రేంజ్ మారిపోయింది. కానీ ఆ తర్వాత ఎలాంటి అవకాశాలు రాకపోవడంతో రెండేళ్ల పాటు ఇండస్ట్రీకి కాస్త గ్యాప్ ఇచ్చింది. ఇప్పుడు మళ్లీ 'రాహెల్' సినిమాతో సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేయనుంది. వినాయన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ పాన్ ఇండియా చిత్రంలో రోషన్ బషీర్, రాధికా రాధాకృష్ణన్ కీలక పాత్రలో కనిపించబోతు న్నారు. ఈ మూవీ డిసెంబర్ 6న థియేటర్స్‌లోకి రాబో తుంది. ఈక్రమంలో.. తాజాగా, ప్రమోషనల్ కంటెంట్ పెంచుకునేందుకు మూవీ మేకర్స్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ ఈవెంట్‌లో పాల్గొన్న హనీ రోజ్ కీలక వ్యాఖ్యలు చేసింది. "మలయాళ ఇండస్ట్రీకి నా అవసరం ఉందా? అని నన్ను అడిగితే లేదనే చెప్తాను. నేనే ఈ ఇండస్ట్రీకి గట్టిగా అతుక్కు పోయాను. నేను సినిమా ఇండస్ట్రీకి అడుగుపెట్టి రెండు దశాబ్దాలవు తోంది. దర్శకుడు వినాయన్ సర్ మొదటి నుంచి నా వెన్నంటే ఉంటు న్నారు. 'రాహెల్' సినిమాతో నా కెరీర్ టర్న్ అవుతుందని అనుకుంటు న్నారు. నాకు బోలేడన్ని అవకాశాలు రావాలి.. వచ్చినవన్నీ చేసు కుంటూ పోవాలని నేనెప్పుడూ అనుకోలేదు. వచ్చినవాటిల్లో ఉత్తమమైన వాటినే ఎంపిక చేసుకోవాలనుకుంటున్నా. వాటికోసమే కష్టపడతాను. సినిమా అంటే నాకు అంత పిచ్చి" అని చెప్పుకొచ్చింది.



## ప్రశాంత్ నీల్ సమర్పణలో సరికొత్త హారర్ మూవీ స్టార్ట్..



బ్లాక్ బస్టర్ దర్శకుడు ప్రశాంత్ నీల్ సమర్పణ లో ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ మరో క్రియేటివ్ ప్రాజెక్ట్‌ను స్టార్ట్ చేశారు. యంగ్ టాలెంట్స్‌తో రాబోతున్న ఈ సరికొత్త హారర్ మూవీ లో సూర్య రాజ్ వీరబత్తిని, హను రెడ్డి, ప్రీతి పగడాల ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా.. కీర్తన్ నాదగౌడ డైరెక్ట్ చేస్తోంది. తాజాగా ఈ మూవీకి సంబంధించిన పూజా కార్యక్రమాలు హైదరాబాద్‌లో అట్టహాసంగా జరిగాయి. చిత్రబృందం మొత్తం ఈ కార్యక్రమంలో పాల్గొని మూవీ ప్రారంభాన్ని సెలబ్రేట్ చేసింది. గ్రామీణ నేపథ్యంలో ఉన్న ఒక మెడికల్ కాలేజ్‌లో జరిగే భయానక సంఘటనల చుట్టూ కథ తిరుగనుందని తెలుస్తుండగా.. సైన్స్, మిస్టరీ, మూఢ నమ్మకాల నేపథ్యంలో కొత్త కాన్సెప్ట్‌ను ప్రేక్షకులకు అందించబోతున్నామని చెబుతున్నారు మేకర్స్. కొత్త తరహా హర్రర్ కథ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్న ప్రేక్షకులకు ఈ సినిమా మంచి సర్‌ప్రైజ్ ఇవ్వనుందని హామి ఇస్తున్న మేకర్స్.. ఈ సినిమా షూటింగ్ త్వరలోనే మొదలుకానుందని ఈ సందర్భంగా తెలిపారు.

## కార్తీ సినిమాకు ఇన్ని కష్టాలేంటబ్బా

స్టార్ హీరో సూర్య తమ్ముడిగా పరిచయమైనా మొదటి సినిమా పరుత్తి వీరన్ తోనే తానేంటో ఋజువు చేసుకున్న కార్తీకి తెలుగులోనూ మార్కెట్ ఉంది. ఈ మధ్య వరస ఫ్లాపుల వల్ల కొంచెం వెనుకబడ్డాడు కానీ సరైన బ్రేక్ దొరికితే మళ్లీ పుంజుకుంటాడు. ఇంత ఇమేజ్ ఉన్న కార్తీకి బిజినెస్ పరంగా ఇబ్బందులు లేవు. నిర్మాతలకు డీల్స్ బాగానే జరుగుతాయి. కానీ ఒక మూవీ విషయంలో మాత్రం రివర్స్ లో అవుతోంది. 2023లో ప్రకటించి షూటింగ్ మొదలుపెట్టిన చిత్రం వా వాతియర్. సూదు కవ్వం లాంటి క్లాసిక్ ఇచ్చిన నలన్ కుమారస్వామి దర్శకుడు. ఉప్పెన ఫేమ్ కృతి శెట్టి హీరోయిన్‌గా నటించింది. సంతోష్ నారాయణన్ సంగీతం.గత ఏడాది టైటిల్ ప్రకటించారు. ఎప్పటికప్పుడు అదిగో ఇదిగో అంటూ రిలీజ్ డేట్లు అనౌన్స్ చేయడం, వాయిదా వేయడం పరిపాటిగా మారింది. మొన్నెప్పుడో డిసెంబర్ 5 అన్నారు. ఇప్పుడా డేట్ కి రావడం అనుమానమే. ఎదురుగా అఖండ 2 పెట్టుకుని రిస్క్ అనుకోలేదు కానీ ఏవో ఆర్థిక కారణాల వల్ల మళ్లీ పోస్ట్ పోన్ తప్పలేదట. ఓటిటి హక్కులకు అనుకున్న మొత్తం రాకపోవడం వల్లే నిర్మాత ధైర్యం చేయలేకపోతున్నాడని ఒక టాక్ ఉంది. ప్రొడ్యూసర్ ఎవరో కాదు. స్వయానా కార్తీ కుటుంబ సభ్యుడు జ్ఞానవేల్ రాజా. కంగువతో అందరికీ ఖంగు తినిపించిన ఈయన్ని ఫ్యాన్స్ అంత సులభంగా మర్చిపోరు. ఇప్పుడా కంగువ తాలూకు ఎఫెక్ట్ వా వాతియర్ మీద పడిందని చెన్నై టాక్. కార్తీ గత సినిమాలు ఆశించిన స్థాయిలో పెర్ఫార్మ్ చేయలేకపోవడం, జపాన్ లాంటివి మరీ దారుణంగా డిజాస్టర్ కావడం డిజిటల్ కంపెనీలను వెనుకడుగు వేసేలా చేస్తున్నాయట. మరి ఎప్పుడు మోక్షం దక్కుతుందో అంతు చిక్కడం లేదు.



## ఐబొమ్మ రవిని మంచి పనికి వాడుకోవాలి

పైరసీ వెబ్ సైట్ ఐబొమ్మ అడ్మిన్ ఇమ్మడి రవి అరెస్ట్ వ్యవహారం చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. దీని గురించి సీనియర్ నటుడు శివాజీ స్పందించాడు. రవిని విమర్శిస్తూనే.. అతడిది అసాధా రణమైన ప్రతిభ అని అర్థమవుతోందని.. అతణ్ని మంచి పని కోసం వాడుకోవాలని శివాజీ అభిప్రాయ పడ్డాడు. రవి చేసంది దుర్మార్గమైన పని అని.. అతనేదో మంచి చేస్తున్నాను అనుకున్నాడని.. కానీ దాని ద్వారా చాలామందికి చెడు చేశాడని శివాజీ అన్నాడు.ఐతే రవి గురించి విన్నపుడు.. అతడికేదో బాధ, డబ్బుల కోసం ఇదంతా చేశాడని అర్థమైందని.. అతనొక బ్రహ్మాండమైన హ్యాకర్ అని స్పష్టమవుతోందని.. ఇలాంటి ప్రతిభ ఉన్న వ్యక్తిలో మార్పు రావాలని.. వచ్చాక అతణ్ని దేశానికి సంబంధించిన సెక్యూరిటీ సిస్టమ్స్‌లో మంచి కోసం ఉపయోగించుకుంటే బాగుంటుందని శివాజీ అన్నాడు. తాను ప్రధాన పాత్ర పోషించిన 'దండోరా' సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్లో శివాజీ ఈ వ్యాఖ్యలు చేశాడు.మరోవైపు సినిమా థియేటర్లలో పాప్ కార్న్ రేట్ల గురించి కూడా శివాజీ స్పందించాడు. సినిమాకు, పాప్ కార్న్‌కు ముడిపెట్టొద్దని ఆయన విన్నవించారు. రెంటికీ ఏం సంబంధం అని ఆయన ప్రశ్నించారు. సినిమా టికెట్ల రేట్ల విషయానికి వస్తే అవి అందుబాటులోనే ఉన్నాయని.. ప్రపంచంలో సినిమాను మించిన చౌక అయిన వినోదం మరొకటి లేదని శివాజీ అభిప్రాయపడ్డాడు. దశాబ్దాల కిందట వచ్చిన మిస్సమ్మ, మాయాబజార్ సినిమాల గురించి ఇప్పటికీ మాట్లాడుతున్నాం, గుర్తుంచుకున్నాం అని.. అదీ సినిమా చూపించే ప్రభావం అని శివాజీ అన్నాడు. థియేటర్లో 100 రూపాయలు పెట్టి చిప్స్ ప్యాకెట్ కొంటే అందులో 20 చిప్స్‌కు మించి ఉండవని.. కానీ 200 రూపాయలు పెట్టి సినిమా చూస్తే అదొక మంచి అనుభూతిని ఇచ్చి మన జీవితాంతం గుర్తుంటుందని శివాజీ అన్నాడు. పాప్ కార్న్ రేట్ల గురించి ఎక్కువ బ్లో అప్ చేయాల్సిన అవసరం లేదని.. దానికి సినిమాకు ఏం సబంధం అని శివాజీ ప్రశ్నించాడు.



## 'నా తెలుగోడు'.. ఓ సైనికుడి కథ

హరి నాథ్ పోలి చర్ల స్వీయ డైరెక్షన్‌లో రాబో తున్న చిత్రం 'నా తెలుగోడు'. డ్రీం టీం ప్రొడక్షన్స్‌పై హరినాథ్ పోలి చర్ల నిర్మిస్తున్న ఈ చిత్రం డిసెంబర్ 12వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా సినిమాపై ఆసక్తికర కామెంట్స్ చేశారు హరినాథ్ పోలిచర్ల. 'నా తెలుగోడు అనే సినిమా షూటింగ్, సెన్సార్ పూర్తిచేసుకుని డిసెంబర్ 12వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నాము. సమాజానికి ఉపయోగపడే ఒక విషయాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకుని వెళ్ళాలి అనే ఉద్దేశంతో చేశాము. ఒక సైనికుడు దేశం కోసం జీవితాన్ని త్యాగం చేస్తారు. వారి జీవితంపై, ఆడపిల్లలను కాపాడటంపై, డ్రగ్స్ నుండి సమాజాన్ని కాపాడే కొన్ని అంశాలను ఈ సినిమాలో చూపించాలి అనే ప్రయత్నం చేశాము. ఈ సినిమాలో యుద్ధ నేపద్యంలో కొన్ని సీన్స్ ఉంటాయి. గోవా, మునార్, హైదరాబాద్ ఇంకా కొన్ని ప్రాంతాలలో ఈ సినిమాను చిత్రీకరించడం జరిగింది. సినిమాకు కట్స్ లేకుండా రావడం మాకు సంతోషకరం. ఇందులో నేను సైనికుడుగా కనిపిస్తాను. రవాణా కోసం ఉపయోగించుకుంటున్నారు. అది అసాంఘిక కార్యక్రమం. వాటిని అరికట్టే ఉద్దేశంతో ఈ సినిమాలో కొన్ని సీన్లు ఉంటాయి. ఇందులో ఉండే మంచి కోణం అందరిని ఆకట్టుకుంటోంది. నన్ను నా సినిమాను అందరూ ప్రోత్సహించాలి అని కోరుకుంటున్నాను' అని తెలిపారు.



# కలెక్టర్ కు జాతీయస్థాయి అవార్డు రావడం హర్షణీయం

## – తహసీల్దార్ దిలీప్ కుమార్



లక్షెట్టిపేట, నవంబర్ 18 (వుదయం ప్రతినిధి): మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు జాతీయస్థాయి అవార్డు రావడం హర్షణీయం అని స్థానిక తహసిల్దార్ దిలీప్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం తహసిల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... మంచిర్యాల జిల్లా పట్ల కలెక్టర్ కు ఉన్న అంకిత భావాన్ని ఈ అవార్డు తెలియ జేస్తుందన్నారు. కలెక్టర్ తన సమయస్ఫూర్తితో అహర్నిశలు కష్టపడి జిల్లాను ఉన్నత స్థాయికి తీసుకువెళ్లారని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ అవార్డు జిల్లా ప్రజలకు గర్వకారణమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రావణి, ఆర్ఐలు శ్రీలత, సునీత, సీనియర్ అసిస్టెంట్ నవనీత్ తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ హాల్ టికెట్ లు డౌన్ లోడ్ చేసుకోండి



నాగర్ కర్నూల్ నవంబర్ 18(వుదయం ప్రతినిధి): ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని వట్టెం , బండమీదిపల్లి జవహర్ నవోదయ విద్యాలయాలలో వచ్చే విద్యాసంవత్సరం 6వ తరగతిలో ప్రవేశానికి గాను ప్రవేశ పరీక్ష కు దరఖాస్తు చేసుకున్న వారు వెబ్ సైట్( https://cbseitms.rcil.gov.in/nvs/AdminCard/AdminCard ) నుండి ఆన్ లైన్ లో హాల్ టికెట్లను డౌన్ లోడ్ చేసుకోవాలని ఇన్ ఛార్జ్ ప్రిన్సిపాల్ జి.జానకిరాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఇదివరకే దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు పుట్టిన తేదీ, రిజిస్ట్రేషన్ నెంబర్ తో హాల్ టికెట్లను డౌన్ లోడ్ చేసుకోవచ్చన్నారు. డిసెంబర్ నెల 13వ తేదీ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 29 కేంద్రాలలో ప్రవేశ పరీక్షను నిర్వహించనున్నట్లు, దీనికి సంబంధించి ఆయా సెంటర్ల సూపరింటెంట్లు , కేంద్ర పరిశీలకుల శిక్షణ వచ్చే నెల 11 వ తేదీ జరుగుతుందని ఆయన చెప్పారు. మొత్తం 120 సీట్లకు గాను 6029 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని,పరీక్షను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.

# కలెక్టర్ కు జాతీయస్థాయి అవార్డు రావడం హర్షణీయం

## – తాండూరు తహశీల్దార్ జ్యోష్ణ



బెల్లంపల్లి, నవంబర్ 18 (వుదయం ప్రతినిధి): మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు జాతీయస్థాయి అవార్డు రావడం హర్షణీయం అని స్థానిక తహసిల్దార్ జ్యోష్ణ ఒక ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మంచిర్యాల జిల్లా పట్ల కలెక్టర్ కు ఉన్న అంకిత భావాన్ని ఈ అవార్డు తెలియ జేస్తుందన్నారు. కలెక్టర్ తన సమయస్ఫూర్తితో అహర్నిశలు కష్టపడి జిల్లాను ఉన్నత స్థాయికి తీసుకువెళ్లారని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ అవార్డు జిల్లా ప్రజలకు గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నయబ్ తహసీల్దార్ కల్పన, ఆర్ఐలు పద్మజ,ఏజాజోద్దీన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్ ఐ ఉమా సాగర్



జగిత్యాల నవంబర్ 17 (వుదయం ప్రతినిధి) జగిత్యాల రూరల్ ఎస్ఐ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఉమా సాగర్ జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు

# ఏలూరులో 15 మంది మావోయిస్టులు అరెస్ట్?

ఏలూరు: ఏలూరులో 15 మంది మావోయిస్టులను పోలీసులు అరెస్టు చేసినట్టు సమాచారం. మావోయిస్టు అగ్రనేత హిడ్మా ఎన్‌కౌంటర్ నేపథ్యంలో కీలక ఆధారాలు సేకరించిన పోలీసులు.. వాటి ఆధారంగా పలు జిల్లాలో గాలింపు చేపట్టారు. జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిశోర్ ఆధ్వర్యంలో ఏలూరు శివారులోని గ్రీన్‌సిటీ గేటెడ్ కమ్యూనిటీలోని ఓ భవనంలో 15మంది మావోయిస్టులను స్పెషల్ పార్టీ పోలీసులు అరెస్టు చేసినట్టు తెలుస్తోంది. అదుపులోకి తీసుకున్న వారిని ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఒడిశాకు చెందిన వీరంతా గత వారం రోజులుగా గ్రీన్‌సిటీలో తలదాచుకున్నట్టు అనుమానిస్తున్నారు. ఏలూరులో ఎంత కాలంగా ఉంటున్నారు? ఈ ప్రాంతాన్నే షెల్టర్ జోన్‌గా ఎందుకు ఎంచుకున్నారు ఏలూరు జిల్లా పరిధిలో ఇంకా ఎంతమంది మావోయిస్టు సానుభూతి పరులు ఉన్నారు? అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు.

# వ్యాసరచన పోటీల్లో కలమడుగు విద్యార్థినికి ప్రథమ బహుమతి



జన్నారం,నవంబర్ 18(వుదయం విలేకరి) సత్యసాయి సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల్లో కలమడుగు జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన విద్యార్థిని అయ్యోరు వైష్ణవి ప్రథమ బహుమతి గెలుచుకున్నారు. ఆ సంస్థ ఆధ్వర్యంలో నేటి సమాజం మానవతా విలువలు అనే అంశంపై జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి బహుమతిని అనుకున్నారు. మంగళవారం రోజున సత్య సాయి సేవ సమితి ఆర్గనైజర్ రమేష్, ఎంఈఓ విజయ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కట్ట రాజవౌళి వైష్ణవికి బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కుటుంబ సంబంధాలు,సమాజ సంబంధాలు, నైతిక విలువలు, దేశభక్తి పెంపొందించే విధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ, ఉపాధ్యాయులు నరసయ్య, బాబురావు,సత్యసాయి సేవా సమితి సభ్యులు నారాయణ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# రెండు గ్రామపంచాయతీల రికార్డుల తనిఖీలు.

**హెూటల్స్ కు, చికెన్ సెంటర్ లకు నోటీసులు జారీ చేయాలి.**
**మండల అభివృద్ధి అధికారి అద్వైత.**





ఖానాపురం, నవంబర్ 18 (వుదయం ప్రతినిధి): మండలంలోని బుధరావుపేట, ధర్మరావుపేట, బాలుతండ గ్రామపంచాయతీలను ఎంపీడీవో వనపర్తి అద్వైత సందర్శించి రికార్డును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గ్రామపంచాయతీల పరిధిలోని నర్సరీలను డంపింగ్ యార్డ్ లను పల్లె ప్రకృతి వనాలను సందర్శించి కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. అలాగే బుధరావుపేట గ్రామానికి చెందిన హెూటల్స్ వారు, చికెన్ సెంటర్ వారు ధర్మారావుపేటకు వెళ్లే రహదారి వెంట చెత్తా చెదారం ప్లాస్టిక్ టీ కప్పులు, టిఫిన్ ప్లేట్లు వేస్తున్నారని అట్టి వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, తక్షణమే గ్రామంలోని హెూటల్స్ వారికి, చికెన్ సెంటర్ లవరికి నోటీసులు జారీ చేయాలని కార్యదర్శిని ఎంపీడీవో ఆదేశించారు. అలాగే రహదారి వెంట ఉన్న హెూటల్ వారు రోడ్లపై చెత్త దారం వేస్తే అట్టి హెూటల్ యజమానులకు నోటీసులు జారీ చేయాలని సంబంధిత కార్యదర్శులను ఎంపీడీవో ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఏపీఓ సునీత, పంచాయతీ కార్యదర్శి అనితారెడ్డి, ఈసీ వరుణ్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచిన కల్వకుంట్ల కుటుంబానికి మాట్లాడే హక్కు లేదు...

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**



కోరుట్ల నవంబర్ 18 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గాన్ని అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచిన కల్వకుంట్ల కుటుంబానికి మాట్లాడే హక్కు లేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గం ఏర్పాటైన నాటి నుండి కల్వకుంట్ల కుటుంబం లోని తండ్రి కొడుకులు ఎమ్మెల్యేలు గా ఎన్నికైన నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న పది సంవత్సరాల కాలంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమలు పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఉన్న కల్వకుంట్ల తారక రామారావు కోరుట్ల ఎమ్మెల్యేగా ఉన్న కల్వకుంట్ల సంజయ్ లు సన్నిహితులమని చెప్తూ ముత్యంపేటలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ నిర్మించిన చక్కెర కర్మాగారాన్ని మూసి వేయించిన ఘనత కల్వకుంట్ల కుటుంబాన్ని కాదా అని అన్నారు కొండ్రికర్ల వంతెన నిర్మించారా? మెట్పల్లి డిగ్రీ కాలేజీని నడవకుండా చేశారు కదా స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు మంత్రిగా ఉన్న సమయంలో కోరుట్ల నియోజకవర్గానికి రాష్ట్రంలోనే ఉమ్మడి రాష్ట్రంలోనే రెండోదిగా పశు వైద్య కళాశాలను మంజూరు చేయించారని కానీ కల్వకుంట్ల కుటుంబం తమ స్వార్థంతో నియోజకవర్గంలో నడుస్తున్న తిరుమల ఇంజనీరింగ్ కళాశాలను ఇక్కడి నుంచి హైదరాబాద్ తరలించి కల్వకుంట్ల కుటుంబ వ్యాపారం చేసుకుంటున్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నయీం బీసీ సెల్ మండల అధ్యక్షులు ముక్కెర లింబాద్రి కిషన్ సెల్ జిల్లా కార్యదర్శి పోతుగంటి శంకర్ కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కట్కం చంద్ర శేఖర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వసీద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముజ్జు సరుగు సురేష్ సులేమాన్ అరవింద్ ఏఆర్ అక్బర్ రవీందర్ సత్యం తదితరులు పాల్గొన్నారు

# ప్రజల్లో చైతన్యం కోసం పోలీసుల కళా ప్రదర్శనలు...

**జిల్లా సుపరెంటెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**
**గ్రామీణ ప్రాంతాలలో విస్తృత కార్యక్రమాలతో సామాజిక అంశాల పై అవగాహన...**
**సత్ఫలితాలిస్తున్న అవగాహన కార్యక్రమాలు...**
**మూఢ విశ్వాసాల పై ప్రజలలో కనిపిస్తున్న మార్పు...**

జగిత్యాల నవంబర్ 18 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా ప్రజల్లో సామాజిక అంశాల పై చైతన్యం పెంపొందించేందుకు పోలీసులు నిరంతరం వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నారని జిల్లా సుపరెంటెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ తెలిపారు 2016 ను%శీ%డి జగిత్యాల పోలీస్ కళా బృందం జిల్లా వ్యాప్తంగా ప్రజలకు చేరువ అవుతూ మానవ విలువలు అభివృద్ధి మూఢ విశ్వాసాల మత్తు వ్యసన నిర్మూలన చట్టాలపై అవగాహన సైబర్ భద్రత మహిళా భద్రత ట్రాఫిక్ నియమాలు వంటి అంశాలపై పాటలు నృత్యాల రూపంలో ప్రభావవంతమైన సందేశాలను అందించడం జరుగుతుంది పోలీస్ కళా బృందం ద్వారా గడిచిన 10 నెలల కాలంలో 150 అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది గ్రామీణ ప్రాంతాల్లో పాటల ద్వారా ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించే కార్యక్రమాల్లో పోలీసు కళా బృందం ముందుంటోందన్నారు గ్రామాలు మండలాలు జిల్లా కేంద్రాల్లో ప్రతి రోజూ నిర్వహించే అవగాహన కార్యక్రమాల్లో పోలీస్ కళా బృందంతమ ప్రదర్శనల ద్వారా ప్రజల్లో మంచి సందేశాలు చేరవేస్తూ మంచి స్పందనను పొందుతున్నారు ఈ విస్తృత అవగాహన కార్యక్రమాల ఫలితంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆలోచనా విధానంలో సామాజిక వ్యవహారాల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తోందని మూఢ విశ్వాసాలు తగ్గుముఖం పడుతున్నాయని ఎస్పి అశోక్ కుమార్ తెలిపారు

# బాధిత కుటుంబలకు అండగా! ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి నవంబర్ 18 ( వుదయం ప్రతినిధి): మండలం గన్నరం గ్రామంలోబీఆర్ఎస్ పార్టీ నాయకులు అయిన మాజీ ఉప సర్పంచ్ పొన్నబోయిన యాదమ్మ,అబ్బరబోయిన ఉప్పలమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపాటి శ్రీనివాస్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధి ఎండీ యూసఫ్ మండల పార్టీ నాయకులు సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, స్థానిక నాయకులు అయిన ప్యాక్స్ వైస్ చైర్మన్ చేల్లోజ్ రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఊళ్లేంగల సుధాకర్, మాజీ సర్పంచ్ లు కుక్కల భాస్కర్, బెల్లి పెద్దాపురం, పార్టీ నాయకులు గజేందర్ రెడ్డి, పాపయ్య, గడ్డం సునీల్, తదితరులు పాల్గొన్నారు..

# ధాన్యం కొనుగోలు కేంద్రాలని సద్వినియోగం చేసుకోవాలి..




వర్ధన్నపేట నవంబర్ 18 ( వుదయం ప్రతినిధి): మండలంలోని ,ఉప్పరపెల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ,ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు, కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతును రాజుగా చూడడం- వ్యవసాయాన్ని పండుగ చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.సీఎం రేవంత్ రెడ్డి రైతుబిడ్డగా రైతుల పక్షపాతి, రైతులెవ్వరు అధైర్య పడవద్దు రైతు పండించిన ఆఖరి గింజ వరకు రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది. రైతులెవ్వరు దళారుల చేతిలో మోసపోవద్దు- కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు అభిడి రాజ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పోషాల వెంకన్నగౌడ్.డైరెక్టర్ మహేందర్ రావు, ఓ బి సి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నాంపెల్లి యాదగిరి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు దామెర ప్రశాంత్, పోతాం మధుకర్,రాచమల్ల రాంమూర్తి,సినపెల్లి ఎల్లయ్య,షాగంటి యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల వద్ద మౌలిక సౌకర్యాలు కల్పించాలి



జన్నారం, నవంబర్ 18(వుదయం విలేకరి) వరి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని రకాల మౌలిక సౌకర్యాలు కల్పించాలని జన్నారం తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి, వ్యవసాయ అధికారి అంజిత్ కుమార్ సూచించారు.

మంగళవారం రోజున పోనకల్ రైతు వేదికలో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణంలో ఉన్న వడ్లను మాత్రమే కొనుగోలు చేయాలని, రైతులు కూడా తేమ శాతం తక్కువగా ఉన్న వడ్లను మాత్రమే తీసుకువచ్చేలా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ భానుచందర్, ఏఈవోలు త్రిసంధ్య, అక్రమ్, లవన్, సాయి, దివ్య, కొనుగోలు సెంటర్ల నిర్వాహకులు పాల్గొన్నారు.


# ప్రజల్లో చైతన్యం కోసం పోలీసుల కళా ప్రదర్శనలు...

**జిల్లా సుపరెంటెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**
**గ్రామీణ ప్రాంతాలలో విస్తృత కార్యక్రమాలతో సామాజిక అంశాల పై అవగాహన...**
**సత్ఫలితాలిస్తున్న అవగాహన కార్యక్రమాలు...**
**మూఢ విశ్వాసాల పై ప్రజలలో కనిపిస్తున్న మార్పు...**

జగిత్యాల నవంబర్ 18 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా ప్రజల్లో సామాజిక అంశాల పై చైతన్యం పెంపొందించేందుకు పోలీసులు నిరంతరం వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నారని జిల్లా సుపరెంటెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ తెలిపారు 2016 ను%శీ%డి జగిత్యాల పోలీస్ కళా బృందం జిల్లా వ్యాప్తంగా ప్రజలకు చేరువ అవుతూ మానవ విలువలు అభివృద్ధి మూఢ విశ్వాసాల మత్తు వ్యసన నిర్మూలన చట్టాలపై అవగాహన సైబర్ భద్రత మహిళా భద్రత ట్రాఫిక్ నియమాలు వంటి అంశాలపై పాటలు నృత్యాల రూపంలో ప్రభావవంతమైన సందేశాలను అందించడం జరుగుతుంది పోలీస్ కళా బృందం ద్వారా గడిచిన 10 నెలల కాలంలో 150 అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది







గ్రామీణ ప్రాంతాల్లో పాటల ద్వారా ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించే కార్యక్రమాల్లో పోలీసు కళా బృందం ముందుంటోందన్నారు గ్రామాలు మండలాలు జిల్లా కేంద్రాల్లో ప్రతి రోజూ నిర్వహించే అవగాహన కార్యక్రమాల్లో పోలీస్ కళా బృందంతమ ప్రదర్శనల ద్వారా ప్రజల్లో మంచి సందేశాలు చేరవేస్తూ మంచి స్పందనను పొందుతున్నారు

ఈ విస్తృత అవగాహన కార్యక్రమాల ఫలితంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆలోచనా విధానంలో సామాజిక వ్యవహారాల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తోందని మూఢ విశ్వాసాలు తగ్గుముఖం పడుతున్నాయని ఎస్పి అశోక్ కుమార్ తెలిపారు

## మత్తు రహిత తెలంగాణ కోసం

# సీఎం రేవంత్‌రెడ్డి కృషి



మొదటి పేజీ తరువాత..

వివరించారు. నగరాల్లో, విద్యాసంస్థల పరిసరాల్లో, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల్లో, డార్క్‌నెట్ ద్వారా జరిగే లావాదేవీలపై ఈగల్ టీమ్ నిరంతరం నిఘా పెట్టిందని చెప్పారు. రియల్ టైమ్ ఇంటెలిజెన్స్, డేటా విశ్లేషణ, వేగవంతమైన ఆపరేషన్లతో ఈ వ్యవస్థ రాష్ట్ర పోలీసింగ్ విధానాన్ని కొత్త దిశగా నడిపించిందని అన్నారు.

డ్రగ్ మాఫియాను ఒక్కో దశలో ఛేదిస్తూ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందని, నేర ప్రపంచాన్ని కట్టడి చేయాలని సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని మంత్రి వివరించారు. మత్తు వ్యసనం వ్యక్తిగత అలవాటు కాదు..ఇది కుటుంబాలను కూల్చివేసే ఒక అగ్నికీల" అని మంత్రి పేర్కొన్నారు. యువత రక్షణ తెలంగాణ భవిష్యత్తు రక్షణేనని ముఖ్యమంత్రి అభిప్రాయమని అన్నారు.యువత కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, కళాశాలల్లో కౌన్సెలింగ్ సేవలు, స్పోర్ట్స్–కల్చరల్ ఈవెంట్లు, డ్రగ్ ఫ్రీ క్యాంపెయిన్‌లు, మారథాన్‌లు నిర్వహిస్తూ సానుకూల వాతావరణం ఏర్పడుతోందని తెలిపారు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజంలోని ప్రతి వర్గం భాగస్వామ్యం అవసరమని అన్నారు. డ్రగ్స్‌కు దూరంగా.. కెరీర్‌కు దగ్గరగా, విజయాలకు దగ్గరగా, భవిష్యత్తుకు దగ్గరగా" అనే నినాదాన్ని విద్యార్థి జీవన సూత్రంగా తీసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు.మాదకద్రవ్యాల నిర్మూలనలో సేవలందిస్తున్న వాలంటీర్లను మంత్రి సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాకారులు ప్రదర్శించిన నాటక ప్రదర్శన, ఆటలు,పాటలు యువతలో మత్తు వ్యసనంపై అవగాహన కార్యక్రమాలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

డ్రగ్స్ కొద్ది రోజుల 'కిక్'తో మొదలై, భవిష్యత్తును చీకటిలోకి నెట్టేస్తుంది. మనం చూస్తున్న కేసుల్లో అనేక మంది విద్యార్థులు అలవాటు బారిన పడి చదువు, అవకాశాలు, కుటుంబాలను కోల్పోతున్నారనీ ఆందోళన వ్యక్తం చేశారు. ఇది తెలంగాణ భవిష్యత్తు పై ఒక పెద్దముప్పుగా పరిణమించిందని " అని అన్నారు. ప్రవర్తనలో మార్పులు, అర్ధరాత్రి తిరగడం, కొత్త అలవాట్లు.. ఇవన్నీ మత్తు వ్యసన సూచనలుగా కనిపిస్తాయని, వెంటనే కౌన్సెలింగ్‌కు తీసుకెళ్లాలని సూచించారు. విద్యాసంస్థల్లో ప్రత్యేక క్లబ్‌లు ఏర్పాటు చేసి విద్యార్థులపై నిఘా కొనసాగించాలని సూచించారు. మత్తు నిరోధక చర్యల్లో భాగంగా, రాష్ట్రవ్యాప్తంగా ఎన్‌బీఎంఏ కమిటీలు ఏర్పాటు చేసి, పాఠశాలలు–కళాశాలల్లో క్లబ్‌లు స్థాపించామని మంత్రి వివరించారు. ఇప్పటివరకు 15,891 విద్యాసంస్థల్లో 7,018 కార్యక్రమాల ద్వారా 1.45 కోట్ల మందికి అవగాహన కల్పించామని చెప్పారు. ఇది దేశంలోనే అతిపెద్ద డ్రగ్స్ అవగాహన కార్యక్రమమని మంత్రి అడ్లూరి స్పష్టం చేశారు. యువత పునరావాసానికి ప్రత్యేక చర్యల భాగంగా సైదాబాద్ అబ్జర్వేషన్ హోమ్‌లో పిల్లల కోసం డీ–అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసినట్టు, చెర్లపల్లి, నిజామాబాద్, చంచల్గూడ, సంగారెడ్డిలో జైళ్లలో ప్రత్యేక చికిత్సా సేవలు ప్రారంభించామని చెప్పారు. అలాగే పది జిల్లాల్లో ఎన్జీవోలతో కలిసి పునరావాస కేంద్రాలు, త్వరలో పన్నెండు జిల్లా ఆసుపత్రుల్లో కొత్త చికిత్సా కేంద్రాలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. డ్రగ్స్ ఒకరి జీవితాన్ని నాశనం చేస్తే ప్రభావం మొత్తం కుటుంబంపై పడుతుంది. కానీ మత్తును వదిలేస్తే కొత్త జీవితం మొదలవుతుందనీ మంత్రి అడ్లూరి చెప్పారు. మాదకద్రవ్య రహిత తెలంగాణ కోసం ప్రభుత్వం–సమాజం–యువత కలిసి ముందుకు సాగాలి" అని ఆయన పిలుపునిచ్చారు.

గాంధీ మెడికల్ కాలేజీలో నిర్వహించిన డీ–అడిక్షన్ మాస్ ప్లెడ్జ్ పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాదకద్రవ్యాల నిరోధక 2025 ప్రతిజ్ఞను వైద్య విద్యార్థులచేత చేయించారు. కార్యక్రమంలో ఉమెన్ & చైల్డ్ డిపార్ట్‌మెంట్ కార్యదర్శి అనితా రామచంద్రన్, టీజీ ఈగల్ ఫోర్స్ డైరెక్టర్ సందీప్ శాండిల్య, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన దాసరి, సీనియర్ సిటిజన్ & ట్రాన్స్‌జెండర్ విభాగం డైరెక్టర్ శైలజ, హైదరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ జాయింట్ సెక్రటరీ శ్రీకాంత్, గాంధీ హాస్పిటల్ సూపరిండెంటెంట్ డాక్టర్ వాణి, గాంధీ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఇందిరా, యాంటీ నార్కోటిక్ బ్యూరో ఎస్పీ సీతారాం, వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మూడు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం

మొదటి పేజీ తరువాత..



తర్వాతి మౌలిక సదుపాయాలు, ప్రాసెసింగ్ యూనిట్లు, సూక్ష్మ పంట నీరు, అనుబంధ రంగాల్లో బ్యాంకు రుణాలను మరింతగా పెంచాలి అని బ్యాంకర్లకు సూచించారు. పంట రుణాలు సమర్థవంతంగా అందుతున్నప్పటికీ, వ్యవసాయ టర్మ్ లెండింగ్ అవసరానికి తగ్గట్లు లేదు, ఇది రైతులు ఆధునీకరించుకోవడం, వైవిధ్యం చేర్చుకోవడం, ఆత్మనిర్భర స్థాయి నుంచి సంపన్న స్థాయికి చేరడం సహాయపడదని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు. ఈ లోటును బ్యాంకులు అత్యవసరంగా భర్తీ చేయాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటికే పలు కీలక చర్యలు తీసుకుంది. రూ. 2 లక్షల వరకు పంట రుణ మాఫీ, రైతు భరోసా, సాగునీటి ప్రాజెక్టులు, 24×7 ఉచిత విద్యుత్ వీటికి మీ భాగస్వామ్యం కలిస్తే, మరింత ప్రతిఘటనశీలమైన, వాతావరణ మార్పులకు సిద్ధమైన వ్యవసాయ రంగాన్ని నిర్మించగలం అరే డిప్యూటీ సీఎం విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.తెలంగాణలో వరి ఉత్పత్తి అద్భుతం, కానీ ఇప్పుడు పరిమాణం నుంచి విలువ వైపు అడుగులు వేయాలి. భవిష్యత్ ఆదాయాలను భద్రపర్చే ఫామ్ ఆయిల్‌తో పాటు ఇతర విభిన్న పంటలకు బ్యాంకులు ఎక్కువ మద్దతు ఇవ్వాలని కోరారు.

**ఇందిరా మహిళా శక్తి పథకం ఒక శక్తివంతమైన వేదిక..**

మన మహిళా సంఘాల సభ్యులు కేవలం లబ్ధిదారులు మాత్రమే కాదు వారు ఇప్పుడు వ్యాపారవేత్తలుగా, సంస్థల నాయకులుగా ఎదుగుతున్నారన్నారు. అయితే కొన్ని జిల్లాల్లో ఇంకా ఎస్.హెచ్.జీ. రుణాలు తమ పూర్తి సామర్థ్యాన్ని చేరుకోవడం లేదు, మహిళలు తమ ఆర్థిక కార్యకలాపాలను విస్తరించేందుకు ఎక్కువ పరిమితులు, వేగవంతమైన రీపీట్ ఫైనాన్స్ అందించాలన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం ఒక శక్తివంతమైన వేదిక. దీనిని పూర్తిస్థాయిలో వినియోగించి మహిళా ఆధారిత ఆర్థిక మార్పును వేగవంతం చేయాలని బ్యాంకులను కోరుతున్నాను అన్నారు. ఎంఎస్ఎంఈలు తెలంగాణలో ఉపాధి మరియు ఆవిష్కరణలకు వెన్నెముకగా నిలుస్తున్నాయి. ఇప్పటివరకు ఎంఎస్ఎంఈల కోసం ఏసీపీ లక్ష్యాలలో 50.23% సాధించినప్పటికీ, వర్కింగ్ క్యాపిటల్ కొరతలు, రుణాల ప్రక్రియలో ఆలస్యం అనేక సంస్థలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి అని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు.

సీజిటిఎంఎస్ఈ, డిజిటల్ అసెస్‌మెంట్ పద్ధతులను మరింతగా వినియోగించి, క్లస్టర్ ఆధారిత రుణ వ్యూహాలను అనుసరించాలని కోరుతున్నాను అన్నారు. భరోసాతో కూడిన, బలమైన ఎంఎస్ఎంఈ వ్యవస్థ వచ్చే దశాబ్దం తెలంగాణ రైజింగ్‌కు పునాది అని బ్యాంకర్లకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వివరించారు. 13,000 కిలోమీటర్ల అంతర్గత రహదారుల నిర్మాణం, ఒక రూపాంతరక కార్యక్రమం ప్రస్తుతం జరుగుతోంది. ఇది రాష్ట్ర ఆర్థిక పటాన్ని సమూలంగా మారుస్తుంది అన్నారు. దీనిని బ్యాంకులు ప్రాధాన్య రంగ రుణ అవకాశంగా చూడాలని కోరుతున్నానీ డిప్యూటీ సీఎం వివరించారు. ప్రస్తుతం మౌలిక వసతుల ఫైనాన్సింగ్‌లో పాల్గొనడం రాష్ట్ర అవసరాలకు సరిపడడం లేదు. తెలంగాణ అభివృద్ధిలో తన నేతృత్వాన్ని కొనసాగించాలంటే బ్యాంకులు ఇక్కడ మరింత బలమైన పాత్ర వహించాలి అని సూచించారు. ఇప్పటివరకు ఆర్థిక చేర్పు విస్తరణలో చేసిన కృషిని అభినందిస్తున్నాను. అయినప్పటికీ కొన్ని లోటు పాట్లు ఉన్నాయి, ప్రధానంగా పీఎంజెడీవై శాతం, బీమా కవరేజ్, ఇంకా కొందరు గ్రామ పంచాయతీల్లో బీసీల లభ్యత వంటి అంశాలను వివరించారు.ఈ లోటులను వేగంగా భర్తీ చేయాలనీ డిప్యూటీ సీఎం బ్యాంకర్లను కోరారు. డిజిటల్‌గా శక్తివంతమైన, ఆర్థికంగా భద్రత కలిగిన పౌర సమాజం సమగ్రంగా, భవిష్యత్‌కు సిద్ధమైన తెలంగాణ కోసం కీలకం అని వ్యాఖ్యానించారు. డిజిటల్ పేమెంట్ వ్యవస్థల్లో ఆన్‌బోర్డింగ్‌ను వేగవంతం చేసి, చివరి మైలు డెలివరీని బలోపేతం చేయాలని కోరుతున్నాను అన్నారు.

**రాబోయే దశాబ్దానికిగాను రోడ్‌మ్యాప్..**

తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌కు రాష్ట్రం సిద్ధమవుతోందిని.. మన దృష్టి, రాబోయే దశాబ్దానికిగాను రోడ్‌మ్యాప్‌ను ప్రపంచానికి పరిచయం చేయబోతున్నామన్నారు. గ్రామీణ పరివర్తనం, బలమైన ఎంఎస్ఎంఈ క్లస్టర్లు, అధిక విలువ కలిగిన తయారీ, డిజిటల్ పరిపాలన, గ్రీన్ గ్రోత్ ఇవి తదుపరి దశకు దారితీసే రంగాలు అని డిప్యూటీ సీఎం వివరించారు. దీనికోసం బ్యాంకులు లావాదేవీ విధానం నుంచి రూపాంతరక భాగస్వామ్యం వైపు మారాలి. తెలంగాణ స్థిరత్వం, ఆశయం, అవకాశాలను అందిస్తోంది అని వివరించారు. ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే ఈ ఆశయానికి తగినంత ధైర్యవంతమైన క్రెడిట్ విస్తరణ, నవీన ఆర్థిక పరిష్కారాలతో మనం సిద్ధంగా ఉన్నామా అనేది ప్రధానం అన్నారు. ఆత్మవిశ్వాసం, సమిష్టి కర్తవ్యంతో ఒక ఆధునిక, సమగ్ర, భవిష్యత్ సిద్ధ తెలంగాణను నిర్మిద్దాం అని డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు. తదుపరి దశాబ్దాన్ని తెలంగాణ చరిత్రలో అత్యంత రూపాంతరక కాలంగా మలుద్దాం అన్నారు.



## తెలంగాణకు

# జాతీయ జల అవార్డుల పంట

మొదటి పేజీ తరవాత..

సాధించాయి. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఏరియాలో జల సంరక్షణ చర్యలు చేపట్టినందుకు.. హైదరాబాద్ మెట్రో కార్పొరేషన్ నీటి సరఫరా, మురుగునీటి బోర్డు మున్సిపల్ కార్పొరేషన్ల విభాగంలో రెండో ర్యాంకు సాధించింది. రూ.2 కోట్ల నగదు బహుమతిని సొంతం చేసుకొంది. ఈ విభాగంలో కేటగిరీ–2లో వరంగల్, నిర్మల్, జనగామ, జిల్లాలు దక్షిణ జోన్‌లో తొలి మూడు స్థానాల్లో నిలిచి రూ.కోటి చొప్పున బహుమతి గెలుచుకున్నాయి. కేటగిరీ–3లో భద్రాద్రి కొత్తగూడెం, మహబూబ్‌నగర్ 1, 3 ర్యాంకుల్లో నిలిచి.. రూ.25 లక్షల చొప్పున నగదు బహుమతి సొంతం చేసుకున్నాయి. ఆదిలాబాద్, జగిత్యాల, కామారెడ్డి, కుమురం భీం ఆసిఫాబాద్, మెదక్, నిర్మల్, నిజామాబాద్, సంగారెడ్డి జిల్లాలకు నోడల్ అధికారిగా వ్యవహరించిన కేంద్ర జల సంఘానికి చెందిన ఎ.సతీష్‌కు కూడా అవార్డు దక్కింది.



# రీజినల్ రింగ్ రోడ్డు పనులు ప్రారంభిస్తాం

**జన్వాడలో ప్రైవేటు కార్యక్రమానికి హాజరు**

- **రూ. 36 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాం**
- **మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**

**వుదయం, శంకర్‌పల్లి :**

రానున్న రోజుల్లో రీజినల్ రింగ్ రోడ్డు పనులు ప్రారంభిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఇప్పటికే తాను మంత్రిగా బాధ్యతలు స్వీకరించాక రూ. 36 వేల కోట్లతో నగరం చుట్టుపక్కల రోడ్ల అభివృద్ధి పనులను చేపట్టామన్నారు. హైదరాబాద్ నగర శివారు ప్రాంతంలోని జన్వాడ ప్రాంతంలో ఓ ప్రైవేటు కార్యక్రమానికి మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. విద్యార్థులను పాఠ్యాంశాలతో పాటు చుట్టుపక్కల ఉన్న వాతావరణం కూడా ప్రేరేపిస్తుందన్నారు. వారి ధైర్యం, దృఢత్వం, అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.

# రైతుల భద్రత బలోపేతానికి పీఎంఎఫ్‌బీవై

- **రైతు సోదరులకు ఒక గొప్ప కానుక**
- **తీరప్రాంత, హిమాలయ ఈశాన్య రాష్ట్రాల రైతులకు లబ్ధి**
- **పీఎంఎఫ్‌బీవై బలోపేతం దిశగా ముఖ్యమైన అడుగు**
- **ఖరీఫ్ 2026 నుంచి అమలులోకి కొత్త ప్రక్రియలు**



**న్యూ ఢిల్లీ :** వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై) కింద రైతులకు ఒక గొప్ప కానుకను అందించింది. ఇకపై వన్యప్రాణుల వలన కలిగే పంట నష్టం, వరి ధాన్యం చేరిక (ధాన్యం నింపక పోవడం) వలన కలిగే నష్టాన్ని కవర్ చేయడానికి కొత్త ప్రక్రియలను అధికారికంగా నోటిఫై చేసింది. సవరించిన నిబంధనల ప్రకారం, వన్యప్రాణుల ద్వారా పంట నష్టాన్ని స్థానిక నష్టం కిందకు వచ్చే ఐదవ యాడ్–ఆన్ కవర్‌గా గుర్తించారు. చారిత్రక డేటా ఆధారంగా ప్రభావితమైన జిల్లాలు/గ్రామ సమూహాలను గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వాలు వన్యప్రాణుల జాబితాను నోటిఫై చేస్తాయి. పంట నష్టానికి సంబంధించిన సమాచారాన్ని 72 గంటల్లోపు రైతులు ఫసల్ బీమా యాప్‌లో లేదా జియో–ట్యాగ్ చేసిన ఫోటోలతో పాటు నమోదు చేయాలి.

ఈ కొత్త నిబంధనలు వివిధ రాష్ట్రాల నుండి చాలా కాలంగా ఉన్న డిమాండ్లకు అనుగుణంగా ఉన్నాయి మరియు రైతులకు, వ్యవసాయానికి మరియు మారుమూల ప్రాంతాలకు భద్రత కల్పించే దిశగా ఒక ముఖ్యమైన అడుగు. ఈ ప్రక్రియలు పీఎంఎఫ్‌బీవై నిర్వహణ మార్గదర్శకాలకు అనుగుణంగా శాస్త్రీయంగా, పారదర్శకంగా, ఆచరణాత్మకంగా రూపొందించబడ్డాయి మరియు ఖరీఫ్ 2026 నుంచి దేశంలో అమలులోకి వస్తాయి. దేశంలో చాలా కాలంగా, వన్యప్రాణులైన అడవి పందులు, నీల్గాయ్ మరియు కోతుల దాడుల కారణంగా రైతులు అధిక పంట నష్టాన్ని ఎదుర్కొంటున్నారు. ఈ సమస్య ఎక్కువగా దట్టమైన అడవులు, కొండ ప్రాంతాలు మరియు పచ్చిక బయళ్ల దగ్గర ఉన్న గ్రామాలలో ఉంది. ఇప్పటివరకు, అటువంటి నష్టం ఫసల్ బీమా యోజన పరిధిలోకి రాలేదు, దీని కారణంగా రైతులు భారీ ఆర్థిక నష్టాలను భరించాల్సి వచ్చింది.



**వుదయం, హైదరాబాద్**

# మహిళలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యం

తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజా సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ కొలువు తీరిన రెండు రోజుల్లోనే రెండు గ్యారెంటీలకు శ్రీకారం చుట్టింది. అందులో రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సహాయం పరిమితి పెంపు ఒకటి కాగా రెండవది మహిళలకు మేలు చేసే మహాలక్ష్మి పథకం. మహాలక్ష్మి పథకం ద్వారా ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించి మహిళా సాధికారత దిశగా తొలి అడుగు వేసింది. తెలంగాణ ఆర్థిక వ్యవస్థలో మహిళల భాగస్వామ్యం పెంచడానికి అనేక కార్యక్రమాలను ప్రారంభించింది. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించి, ఆర్థికంగా నిలదొక్కుకునేలా పలు పథకాలను అమలు చేస్తున్నది. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే సంకల్పంతో స్వయం సహాయక సంఘాలకు విరివిగా రుణాలను అందిస్తోంది. క్రమశిక్షణకు, నమ్మకానికి ప్రతీకలుగా నిలిచిన మహిళా సంఘాలకు ఒకపక్క రుణాలను అందిస్తూ వారి ఆర్థిక స్వావలంబన కోసం పెట్రోల్ బంకులు, సోలార్ పవర్ యూనిట్ల ఏర్పాటుతోపాటు మండల మహిళా సమాఖ్యల ఆదాయం పెంపు కోసం ఎస్.ఈ. ఆర్. పీ.ద్వారా దేశంలోనే మొదటి సారిగా 600 బస్సులు కొనుగోలు చేసి టీ.జీ. ఎస్. ఆర్టీసీ.కి అద్దెకి ఇచ్చేలా పథకాన్ని రూపొందించింది. మహిళా సంఘాలు తీసుకునే రుణాలకు ప్రభుత్వం గ్యారెంటీని అందిస్తుంది.

ఈ పథకం అమలుకు ఆర్టీసీ, సెర్ప్‌ల మధ్య ఒప్పందం కుదుర్చుకున్నాయి.దేశంలో ఎక్కడాలేని విధంగా ప్రజా రవాణాలోస్వయం సహాయక సంఘాలు కీలకపాత్ర పోషించడంలో ముందడుగు పడింది. మొదటి దశలో సెర్ప్ ఐడెంటిఫై చేసిన 17 జిల్లాలలోని 151 మండల మహిళా సమాఖ్యలను ఒక్కొక్కటి చొప్పున 151 బస్సులు కొనుగోలుకు ఆర్థిక సహాయం అందించింది. రెండవ దశలో 449 బస్సులను కొనుగోలు చేస్తారు. ఒక్కొక్క బస్సుకు 36 లక్షల వ్యయం కాగా అందులో 6లక్షలను మండల మహిళా సమాఖ్య తన సొంత నిధులను ఖర్చు చేస్తుంది. మిగతా 30 లక్షలను కమ్యూనిటీ ఇన్వెస్ట్మెంట్ ఫండ్ గా అందించారు. ఆర్టీసీ ప్రతి బస్సుకు నెలకు రూ.69,648 అద్దెని చెల్లిస్తుంది. ఇందులో రూ.19,648 ఆపరేషన్ ఎక్స్పెండీచర్‌గా ఖర్చు చేసుకొంటున్నారు.మిగతా 50 వేలను రుణ వాయిదాగా చెల్లిస్తుంది.ఇప్పటివరకు ఆర్టీసీ అయిదు వాయిదాలు విడుదల చేసింది. మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదగా ప్రారంభమైన ఈ పథకంతో మహిళా సంఘాలు లాభాలు గడిస్తున్నాయి. ఆర్టీసీ ఇప్పటివరకు 151 మహిళా సమాఖ్యలకు అయిదు కోట్లకు పైగా నిధులను విడుదల చేసింది. మహాలక్ష్మి పథకం ద్వారా బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికుల సంఖ్య పెరిగింది.

ఆర్టీసీకి మహిళా సంఘాలు బస్సులను అద్దెకిచ్చే పథకంతో గ్రామీణ ప్రాంతాలకు మరిన్ని బస్సులు అందుబాటులోకి వచ్చాయి. గతంలో ప్రైవేటు వ్యక్తుల బస్సులను ఆర్టీసీ అద్దెకు తీసుకొని నిర్వహించేది. నేడు మహిళా సంఘాలు, ఆర్టీసికి అద్దె బస్సులను అందజేస్తున్నాయి. ఈ పథకం మహిళా సాధికారతకు, సామాజిక భద్రతకు అండగా నిలుస్తుంది. వారికి స్థిరమైన ఆదాయాన్ని అందిస్తుంది. ప్రజా ప్రభుత్వ అమలు చేస్తున్న వినూత్న పథకాలతో రాష్ట్రంలో మహిళలు ఆర్థికంగా మరింత బలోపేతం అవుతున్నారు. వివిధ రంగాలలో రాణించి తమ ప్రతిభను చాటుకుంటున్నారు. ప్రభుత్వంఅందించిన సహకారంతో ముందడుగు వేస్తున్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యమే కాక ఆ బస్సులకు ఓనర్లను చేయడం చాలా సంతోషకరమైన విషయం బస్సుల పైన ఇందిరా మహిళా శక్తి మండల సమైక్య పేరు చూసినప్పుడల్లా అది మా బస్సు అనే భావం ఆ బస్సుకు మేము ఓనర్లము అనే భావం మాకు చాలా గౌరవంగా అనిపిస్తుంది.

**మహిళలందరి తరపున ధన్యవాదాలు..**

మా మండల సమైక్య ద్వారా ఆర్టీసీకి బస్సు అద్దెకు ఇవ్వడం వలన నెలకి 69 వేల రూపాయలు ప్రతి నెల అద్దె ఛార్జీలు రావడం జరుగుతుంది. ఈ విధంగా ఏడు సంవత్సరాలు మా మండల సమైక్యకి ఆదాయం రావడం జరుగుతుంది. ఇలా మా మండల సమైక్యకి ప్రతి నెల ఆదాయం వచ్చే విధంగా కార్యక్రమాన్ని రూపకల్పన చేసి మాకు సహకరించిన అధికారులకు కృతజ్ఞత తెలియజేస్తూ మమ్మల్ని ఆఫీసర్ బస్సు ఓనర్ లను చేసిన మా గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్కకు, ముఖ్యమంత్రికి మహిళలందరి తరపున ధన్యవాదాలు తెలియజేసు కుంటున్నాను.

**- పి. పద్మ,**
**మండల సమాఖ్య అధ్యక్షురాలు,**
**ఏటూరునాగారం మండలం,**
**ములుగు జిల్లా**

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.